RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

**17 వ వసంతంలోకి దిగ్విజయంగా**

**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 333 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, మార్చి , 9 , 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

మహిళలకు రక్షణ

## కరువైంది..

- మహిళలపై నేరాల అణిచివేతకు ఒక హత్యకు శిక్ష పడకుండా రక్షణ కల్పించండి: ఎన్సీపీ మహిళా నాయకురాలు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాసిన శరద్ పవార్ పార్టీ నాయకురాలు రోహిణి
- మహిళలకు రక్షణ కరువైంది
- మహిళలపై నేరాలు పెరుగుతున్నాయన్న ఎన్సీపీ మహిళా నాయకురాలు
- దేశ రక్షణ కోసం తారా రాణి, అహల్యాదేవి హెూల్కర్ కత్తి పట్టారని వ్యాఖ్య...



**న్యూఢిల్లీ, మార్చి ,08 :** మహిళలపై పెరుగుతున్న నేరాల అణచివేతకు, ఒకవేళ నేరం జరుగుతున్నప్పుడు మహిళలు చేసే హత్యకు ఎలాంటి శిక్ష పడకుండా రక్షణ కల్పించాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్)మహిళా విభాగం అధ్యక్షురాలు రోహిణి ఏక్‌నాథ్‌రావు ఖడ్సే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. ఈ మేరకు శనివారం ఆమె లేఖ రాశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రోహిణి, మహాత్మా గాంధీ, బుద్ధుడు నడయాడిన నేలలో, శాంతికి, అహింసకు నిలయమైన నేలలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.

పదేళ్లలో మహిళల భద్రతకు

## ప్రాధాన్యతనిచ్చాం

- క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించాం: మోదీ
- మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోంది: ప్రధాన మంత్రి
- మహిళలు గ్రామీణ ప్రాంతాల ఆత్మగా అభివర్ణించిన నరేంద్ర మోదీ







**నవసారి,మార్చి,08 : తమ ప్రభుత్వం మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చిందని, అందుకే అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ..** మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు. అమ్మాయిలు ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తుంటారని, కానీ అబ్బాయిల విషయంలోనూ అలాగే ప్రశ్నించాలని వ్యాఖ్యానించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చి, నిబంధనలు, చట్టాలను మార్చామని నరేంద్ర మోదీ అన్నా రు. గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికా రత కల్పించా ల్సిన అవ సరం ఉందని అన్నారు. దేశ ఆత్మ గ్రామీ ణ ప్రాంతాల్లో ఉందని గాంధీ చెప్పారని, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మగా భావిస్తున్నానని అన్నారు. ముస్లిం మహిళల జీవితాలను నిలబెట్టేందుకు ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చామని గుర్తు చేశారు. మహి ళల సారథ్యంలో ఎన్నో సంస్థలు విజయ వంతంగా నడుస్తున్నాయని ఆయన అన్నారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాదం కలిగిన తాను ప్రపంచంలోనే అత్యంత ధనికుడినని వ్యాఖ్యానిం చారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, ఆడకూ తుళ్ల ఆశీస్సులు తన లైఫ్ అకౌంట్‌లోకి వచ్చిచేరాయని, నిరంతరం వారి ఆశీస్సులు పెరుగూతునే ఉన్నాయని, ప్రపంచం లో తనకంటే ధనవంతుడు మరొకరు లేరనిమోదీ అన్నారు. "ఈరోజు నారీలోకానికి అంకితమైన రోజు. మహిళల నుంచి స్ఫూర్తిపొందాల్సిన రోజు. వారి నుంచి ఎంతోకొంత నేర్చుకోవాల్సిన రోజు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడనని గర్వంగా చెప్పుకుంటున్నానని అన్నారు.

ఆడబిడ్డలు వంటింటి

## కుందేళ్లు కాదు..

- దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం
- చాకలి ఐలమ్మ మహిళా యూనివర్శిటీ శంఖుస్థాపన కార్యక్రమంలో సీయం రేవంత్



హైదరాబాద్, మార్చి ,08, తెలంగాణ పత్రిక: దేశాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం అవసర మని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ హైదరాబాద్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. మహిళా విశ్వవిద్యాలయానికి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకోవడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి గొప్ప కీర్తి లభిస్తోందని ఆకాంక్షించారు. అంతర్జాతీయ స్థాయి యూనివర్సిటీలతో చాకలి ఐలమ్మ యూనివర్సిటీ పోటీ పడాలని విద్యార్థులు, ప్రొఫెసర్లకు ఆయన పిలపునిచ్చారు.

అన్ని రంగాల్లో మహిళా యూనివర్సిటీ విద్యార్థులు రాణించి దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కన్న కలలను నిజం చేయాలని అన్నారు. ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేష్లను కల్పించే సందర్భం వస్తుందని.. అందులోనూ విద్యార్థుల ప్రతినిధ్యం ఉండాలని తాను బలంగా కోరుకుంటున్నట్లుగా పేర్కొన్నారు. ఏ రంగంలోనైనా మహిళలకు అవకాశం ఇస్తే.. తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని దేశానికే అదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. చాకలి ఐలమ్మ యూనివర్సిటీలో చదువుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టమని అన్నారు.

తెలంగాణ హక్కుల సాధనకు

## ఐక్యంగా పోరాడుదాం



**ఎంపిలకు డిప్యూటీ సిఎం భట్టి పిలుపు**

- కేంద్రం నుండి రావాల్సిన నిధులపై చర్చ-హాజరైన
- అసదుద్దీన్ ఒవైసీ-బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరు

హైదరాబాద్,మార్చి,08,తెలంగాణ పత్రిక: తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి మన సమస్యలను వివరించాలని ఆయన అన్నారు. ఉన్నత భావాలతో ఎంపీలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కేంద్రం నుండి రావాల్సిన నిధుల కోసం పోరాడాల్సి ఉందని ఆయన అన్నారు. ప్రజాభవన్‌లో భట్టి అధ్యక్షతన నేడు తెలంగాణ ఎంపీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా హాజరయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరయ్యారు. కేంద్రం వద్ద పెండింగులో ఉన్న బిల్లులపై ఈ సమావేశంలో చర్చించారు. మొత్తం దాదాపు 28 అంశాలపై సమావేశంలో చర్చించినట్లు భట్టి తెలిపారు. విభజన సమస్యలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ ఏకం కావాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌తో పాటు బిజెపి ఎంపిలందర్నీ భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆయా నియోజకవర్గాల్లో ఇప్పటికే ఖరారైన కార్యక్రమాలు ఉండటంతో తాము రాలేమని కిషన్ రెడ్డి లేఖ ద్వారా సమాచారం ఇచ్చారు.ఆకస్మికంగా సమావేశంపెట్టడంతో హాజరుకాలేకపో తున్నామని,ముందుగానే సమాచారం ఇవ్వాలని భట్టిని ఆ పార్టీ కోరింది....

## కొట్టిండు. సెలవు లో పరారయిండు..!



- కొట్టి కరెంటు పెట్టడంతో కుంగిపోయిన యువకుడు
- చిత్రహింసలు గురి చేయడంతో నడవలేని స్థితిలో బాధితుడు
- పాత కక్షలు పేరుతో వేధించిన ఎస్సై రామ్మూర్తి
- కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలంటూ నాయకులు
- శనివారం నడవలేని స్థితిలో పోలీస్ స్టేషన్ కి తరలించిన కుటుంబ సభ్యులు
- నా పరిగణలో లేదు ఎస్పీ ఆధ్వర్యంలో విచారణ అంటూ తేల్చిన సీఐ కరుణాకర్

12లో..



తెలంగాణ భవన్‌లో అంతర్జాతీయ

## మహిళా దినోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత**




హైదరాబాద్,మార్చి,08,తెలంగాణ పత్రిక: తెలంగాణ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకపోవడంతో రాజకీయంగా మహిళలు నష్టపోతున్నారని అన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టిన కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లు అమలుకానందు వల్ల మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యాణా వంటి ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో మహిళలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. జనగణనకు బడ్జెట్‌లో ఎందుకు నిధులు పెట్టలేదు..? అని ప్రశ్నించారు. త్వరగా జనగణన చేస్తే.. రాబోయే బిహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మరింత మంది మహిళలు ఎమ్మెల్యేలవుతారని కవిత పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు చేశారు. ప్రతీ మహిళకు రూ.2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని తెలిపారు. మరోవైపు.. మహిళా సంఘాల ద్వారా అద్దెకు తీసుకుంటున్న బస్సులకు ఆర్టీసీ సకాలంలో కిరాయి చెల్లిస్తుందా లేదా స్పష్టత ఇవ్వాలని అన్నారు.

కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం

## పనిచేస్తున్నారు..

**సొంత పార్టీ నేతలపై రాహుల్ సంచలన ఆరోపణలు**



న్యూఢిల్లీ,మార్చి 08:సొంత పార్టీ నేతలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధానప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గుజరాత్ కాంగ్రెస్ లోని కొందరు నేతలు బీజేపీకి బీటీమ్‌గా పనిచేస్తున్నారని ఆరోపించారు. బీజేపీతో కలిసి పనిచేసే వారిని పార్టీ నుంచి బహిష్కరిస్తా మని హెచ్చరించారు.గుజరాత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించిరాహుల్ ప్రసంగించారు. రాష్ట్రంలో మన బాధ్యత లను నెరవేర్చనం త వరకూ అధికారం ఇవ్వాలని గుజరాత్ ప్రజలను అడగకూ డదని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ రాణించాల ంటే కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బీజేపీకి మద్దతిస్తున్న వారిని తొలగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

## మహిళలు శక్తి స్వరూపాలు

**స్త్రీల అభ్యున్నతికి పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ: బండి**



హైదరాబాద్,మార్చి,08,తెలంగాణ పత్రిక: మహిళలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల హామీల అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని విమర్శలు చేశారు. మహిళా సాధికారతను చేతల్లో చూపుతున్న మహనీయుడు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అని బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 హామీ ఏమైంది? అని, తులం బంగారం,బెల్టు షాపుల నిర్మూలన హామీలు ఎటు పోయాయని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ మహిళలు రాణిరుద్రమదేవి వారసులని కొనియాడారు. మద్య పెట్టే పాలకులకు కాల్చి వాత పెట్టడం తథ్యమని బండి సంజయ్ హెచ్చరించారు.

అమ్మవారి శక్తి స్వరూపాలు-సృష్టికి మూలకారకులు కుటుంబాన్ని, సమాజాన్ని కంటికి పాపలా కాపాడుతున్న స్త్రీమూర్తులందరికీ కేంద్రమంత్రి బండి సంజయ్ అంతర్జాతీయ మహిళా దినో త్సవ శుభాకాంక్షలు తెలిపారు. తోడు నీడగా నిలిచేది స్త్రీ మూర్తులే.. ఒక్క మాటలో చెప్పాలంటే స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని బండి సంజయ్ పేర్కొన్నారు.

**బలవంతపు మత మార్పిడికి మరణశిక్ష : మధ్యప్రదేశ్ సీఎం**



భోపాల్: బలవంతపు మత మార్పిడిని సహించబోమని మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ అన్నారు. నిందితులకు మరణశిక్ష పడేలా చేస్తామని హెచ్చరించారు. దీని కోసం తమ ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకువస్తుందని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో సీఎం మోహన్ యాదవ్ మాట్లాడారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 8:మహిళాశక్తి ద్వారా అశ్వారావుపేట నియోజకవర్గ మహిళల అభివృద్ధి కోసం వారు ఆర్థికంగా స్థిరపడాలనే సంకల్పంతో ప్రత్యేక పథకాలు ప్రవేశపెడుతున్నాం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దమ్మపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల అశ్వారావుపేట ప్రభుత్వ క్యాంపుకార్యాలయంలో నిర్వహించిన సమావేశాలలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ వేడుకలను ఉద్దేశించి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు వేడుకలకు మాత్రమే పరిమితం కాదని మహిళల హక్కులను గుర్తిస్తూ వారు సాధించిన విజయాలను తెలియచేశారు మహిళలు ఎంతో మార్పు చెందిన ఈ ఆధునిక ప్రపంచంలో కుటుంబానికి మాత్రమే పరిమితం కాకుండా దేశ అభివృద్ధికి తమ పాత్ర పోషిస్తూ కేంద్రబిందువులుగా నిలుస్తున్నారన్నారు చరిత్రను పరిశీలిస్తే రాణి రుద్రమదేవి సావిత్రీబాయి పూలే ఇందిరాగాంధీ లాంటి అనేకమంది తమ ప్రతిభతో ధైర్యసాహసాలతో అంకితభావంతో ప్రపంచానికి మార్గదర్శకులుగా నిలిచారని పేర్కొన్నారు నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధి కోసం వారు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం అవ్వడం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు రాబోయే రోజులలో మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరింత కృషి చేస్తుందని తెలిపారు మహిళలకు సమాన అవకాశాలు అందిస్తూ ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు మహిళల భద్రతను పరిరక్షిస్తూ మహిళలు భయపడకుండా స్వేచ్ఛగా జీవించే సమాజాన్ని నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉ ందని ఈసందర్భంగా తెలిపారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల మహిళా కమిటీ సభ్యులను గ్రామ మహిళా కమిటీ సభ్యులను మహిళాఉద్యోగులు ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు

## సునీల్ రావును చూసి

# ఊసరవెల్లి సిగ్గుపడుతుంది

## బండిని ప్రసన్నం చేసుకోవడానికే మంత్రి పొన్నంపై విమర్శలు

**- పులి ఆంజనేయులు గౌడ్**

**జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 8: జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసి పత్రిక సమావేశం లో పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రంగులు మార్చే ఊసరవెల్లి కంటే అద్వానంగా పార్టీలు మారిన మాజీ మేయర్ సునీల్ రావుకి మంత్రి పొన్నం ప్రభాకర్ ని కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి లేదని మండిపడ్డారు. మాజీ మేయర్ సునీల్ రావు బండి సంజయ్ భజన చేస్తూ ప్రసన్నం చేసుకోవడానికి మంత్రి పొన్నం మీద కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలు చేస్తున్నాడే తప్ప అంతకుమించి ఏమీ లేదని ఏద్దేవా చేశారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 19వేల పై చీలుకు ఓట్లు చెడిపోవడం వలన ఈరోజు బిజెపి అభ్యర్థి గెలిచాడే తప్ప అంతకుమించి ఏమీ లేదని ఎద్దేవా చేశారు.. గత అసెంబ్లీ ఎలక్షన్స్ లో 119 నియోజకవర్గాలకు గాను కేవలం ఎనిమిది చోట్ల మాత్రమే బిజెపి అభ్యర్థులు గెలిచారు అది మర్చి పోయిన మాజీ మేయర్ సునీల్ రావు సంజయ్ ని ప్రసన్నం చేసుకోవడానికి ప్రగల్బాలు పలుకుతున్నాడే తప్ప అంతకుమించి ఏమీ లేదు మేయర్ గా పనిచేసిన కాలంలో కరీంనగర్ స్మార్ట్ సిటీలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసుల నుండి బయటపడడానికి బండి సంజయ్ కాళ్లు పట్టుకొని బిజెపిలోకి పోయిన మాజీ మేయర్ సునీల్ రావు ఈరోజు కాంగ్రెస్ పార్టీ మీద విమర్శనాస్త్రాలు చేస్తున్నాడు.. సొంత బిజెపి పార్టీలో ఉన్న కార్పొరేటర్లు మేయర్ సునీల్ రావును వ్యతిరేకిస్తున్న మాట నిజం కాదా చెప్పాలి.. కరీంనగర్ అభివృద్ధి ప్రదాత కేవలం పొన్నం ప్రభాకర్ ని 2009 నుంచి 2014 వరకు పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్నప్పుడే వరంగల్ నుండి జగిత్యాల వరకు ఫోర్ లైన్ల రహదారి నిర్మాణం చేపట్టిన మాట నిజం కాదా? బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా కేంద్రమంత్రిగా ఏం చేశాడు ప్రజలకు తెలియజేయాలని పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు సునీల్ రావు మాటలను చూసి కరీంనగర్ ప్రజానీకం నవ్వుతున్నారే తప్ప అంతకుమించి ఏమీ లేదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, కరీంనగర్ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ లింగంపల్లి బాబు, మాజీ కార్పొరేటర్ టేల భూమన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, కొలగాని అనిల్, బండి పెల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ

# మహిళా దినోత్సవ వేడుకలు







యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 08:నెహ్రూ యువ కేంద్ర యాదాద్రి భువనగిరి వారి సౌజన్యంతో స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు స్థానిక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల ఆలేరు నందు ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వెంకటమ్మ సభ అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగాఅలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..సమాజంలో మహిళలని గౌరవించినప్పుడే అట్టి సమాజం ఉజ్వలంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పూల నాగయ్య ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య మాట్లాడుతూ..క్లబ్ యొక్క, క్రీడా సాంస్కృతిక సామాజిక కార్యక్రమాల నిర్వహణ వివరాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జనగామ ఉపేందర్ రెడ్డి,తెలంగాణ భాష అభివృద్ధి బాద్యులు చింత కింది కృష్ణ,రిటేడ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు కాంగ్రెస్ నాయకులు ఎజాజ్ ఉపాధ్యాయులు గంగాధరి శ్రావణ్ ఫ్రెండ్స్ క్లబ్ సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్ సభ్యులు యాట సందీప్ కళాశాల మహిళా ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులు చైతన్య గీతాలు పాడుతూ నృత్య ప్రదర్శనలు చేశారు అనంతరం విద్యార్థులకు ట్రై,బ్యాచులు అందజేశారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా

# ఆర్యవైశ్య ఆణిముత్యం కొండ్లె కృష్ణయ్య

### కొండ్లె కృష్ణయ్య నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 08(తెలంగాణ పత్రిక ): కేంద్రానికి చెందిన పత్రికా విలేఖరి, ఆర్యవైశ్య ఆణిముత్యం కొండ్ల కృష్ణయ్య ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకం అయ్యారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరినీ కలుపుకుపోతూ నిరాడంబ రంగా నిజాయితీగా బాధ్యతగా పనిచేసే వారికే పదవులు ఇవ్వడం జరిగిందని అందులో కృష్ణయ్య ఒకరు అని అభివర్ణించారు.కొండ్ల కృష్ణయ్య సేవలు ఆర్యవైశ్య మహాసభకు ఎంతో అవసరమని ఆయన బాధ్యతగా పనిచేసి ఆర్యవైశ్య మహాసభ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకం అయిన కృష్ణయ్య మాట్లాడుతూ తన శక్తి మేరకు పనిచేసే ఆర్యవైశ్య మహాసభ బలోపేతానికి విశేష కృషి చేస్తానన్నారు.తనను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన ఆర్యవైశ్య ప్రముఖుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు.కొండ్లె కృష్ణయ్య నియమకం పట్ల పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు వ్యాపార వర్గాలు రాజకీయ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# మహిళా సాధికారికతోనే సమాజ అబివృది

- జిల్లా పోలీసు శాఖలో మహిళా అధికారులు,సిబ్బంది అందిస్తున్న సేవలు అభిందనీయం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ
- జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు







కొత్తగూడెం టౌన్ మార్చి 8( తెలంగాణ పత్రిక) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులకు శుభాకాంక్షలు తెలిపారు.పోలీస్ శాఖలో పురుషులతోపాటు సమానంగా విధులు నిర్వర్తిస్తూ మహిళా అధికారులు,సిబ్బంది సమర్థవంతంగా తమ వంతు పాత్రను పోషిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.కుటుంబ బాధ్యతలతో పాటు విధి నిర్వహణలో కూడా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న మహిళా మణులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సూచనలతో సబ్ డివిజన్ల వారీగా పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులు మరియు సిబ్బందిని అధికారులు ఘనంగా సన్మానించారు.భద్రాచలం సబ్ డివిజన్లో పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళ పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్లో డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని మహిళా పోలీస్ అధికారులు,సిబ్బందిని ఘనంగా సత్కరించారు.పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లో విధులు నిర్వర్తించే మహిళా అధికారులను డిఎస్పీ కార్యాలయంలో ఘనంగ సన్మానించారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు మరియు పోలీస్ కార్యాలయాల్లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టులో

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక

### మహిళా న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వీ శివ నాయక్



భద్రాచలం మార్చి 8 (తెలంగాణ పత్రిక) భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.

ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వీ శివ నాయక్ భద్రాచలం బార్ అసోసియేషన్ మహిళా న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరిం చారు. అనంతరం మహిళా న్యాయవాదులను, కోర్ట్ లో పని చేస్తున్న మహిళా సిబ్బందికి ఘనంగా సన్మానించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసాచారి, వైస్ ప్రెసిడెంట్ ఎం వి రమ, సీనియర్ న్యాయవాదులు ఎం వి ప్రసాద్, కొడాలి శ్రీనివాసన్, పామరాజు తిరుమలరావు, పేరాల వెంకటేశ్వర్లు, నవీన్, బండారు రమేష్, సతీష్, సంతోష్, ఇసంపల్లి శ్రీనివాస్, మహిళా న్యాయవాదులు అరుణ శ్రీ, లలిత, విద్యాధరి, నర్మద, తరుణి, మాదవి, కవిత,సౌజన్య, రమాదేవి , సంధ్య, కోర్ట్ సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.


# పెంబట్లలో ఘనంగా జాతీయ మహిళల దినోత్సవం

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) మార్చి 8: జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేడుకలు. మహిళామూర్తులందరికీ గ్రామ ప్రత్యేక అధికారి చౌడారపు గంగాధర్ (ఎం.పి.డి.ఓ) ఆధ్వర్యంలో మహిళామూర్తులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పెంబట్ల పంచాయతీ సెక్రెటరీ గానవేణి తిరుపతి మాట్లాడుతూ మహిళలు అన్నిట్లో రాణించుకుంటూ మహిళ మాతృమూర్తిగా బిడ్డగా భార్యగా అక్కగా , చెల్లిగా అన్ని బాధ్యతలు నెరవేరుస్తు సమాజంలో తన వంతు పూర్తి బాధ్యతగా వండుకుంటూ ఉంటున్న మహిళలకు భారత దేశంలో గొప్ప గౌరవం మన బిడ్డ , మన ఆడబిడ్డ అందరికీ చిన్న వయసు అయిన పాదాభివందనంతో మనం గౌరవించడం జరుగుతుంది అని అన్నారు. భారతదేశ గొప్పతనం మహిళల పేరుతో గంగానది యమునా నది మన దేశమే భరతమాతగా పిలిచే గొప్ప సంస్కృతి మహిళల పట్ల గౌరవం మన భారత దేశ ఔన్నత్యానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నరసమ్మ, లక్ష్మి, తోట హారిక, చెట్పల్లి శారద , గాజంగి అనసూర్య, బొడ్డుపల్లి స్వాతి, తేలు రాజవ్వ, మహిళలు, శ్రీకాంత్, మనోహర్, రాజకీయ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## జవహర్ నవోదయ పాఠశాలను

# రూరల్ నియోజకవర్గంలోనే నిర్మిస్తాం



### కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి చెలిమెల నరసయ్య.

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-8 నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం కు మంజూరైన జవహర్ నవోదయ పాఠశాల రూరల్ నియోజకవర్గంలోనే నిర్మిస్తామని మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి చెలిమెల నరసయ్య ప్రెస్ మీట్ లో తెలిపారు. బిజెపి టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాన్ని మానుకోండని హెచ్చరించారు. రూరల్ కు మంజూరైన దానిని మా నియోజకవర్ వర్గంలో నిర్మిస్తాం మా నియోజకవర్గంలో నిర్మిస్తాం అని టిఆర్ఎస్ బిజెపి నాయకులు అనడం శోచనీయం రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి స్థలం పరిశీలించి కలెక్టర్ కు నివేదిక అందించారని అలాగే నేడు హైదరాబాదులోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలిసి విన్నవించారని తెలిపారు. బోధనలో నిర్మిస్తాం ఆర్మూర్లో నిర్మిస్తాం అని ప్రగల్బాలు పలకడం మానుకోవాలన్నారు. ఆరు నూరైనా రూరల్ నియోజకవర్గం లోనే నిర్మాణం చేపడతామని మా రూరల్ ఎమ్మెల్యే కృతనిచ్చేయంతో ముందుకు వెళుతున్నారని తెలిపారు. ప్రజలను నాయకులను టిఆర్ఎస్ బిజెపి నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 40 వేల ఓట్లకు పైగా చెల్లకుండా పోయాయని దానికి బిజెపి మేమే గెలిచాం కాంగ్రెస్ పని అయిపోయింది అని చంకలు గుద్దుకోవడం మానుకోవాలన్నారు. మాధవ నగర్ లోని రైల్వే ఓవర్ బ్రిడ్జి గత ఏండ్లుగా కొనసాగుతున్న నీటికి కంప్లీట్ చేయకపోవడం బిజెపి నాయకుల పనితీరును అద్దం పడుతుందన్నారు. బిజెపి బీఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెలిమెల నరసయ్యతో బాటు పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు చెలిమెల చిన్నారెడ్డి బొల్లపల్లి సురేందర్ గౌడ్ సుభాష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పెట్టుబడి రహిత పంటల సాగు సాధ్యమేనా?

ప్రస్తుతం దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వ్యవసాయం లేక శూన్య పెట్టుబడి (కృత్రిమ రసాయన రహిత లేక పర్యావరణ హిత) వ్యవసాయాల ప్రచారం నడుస్తున్నది. ఈ తరహా వ్యవసాయం రైతుల్ని వ్యవసాయ సంక్షోభం నుండి బయట పడెయ్యటమేకాక రైతు సాధికారతకు, రైతు రక్షణకు దోహద పడుతుందని చెప్పబడుతున్నది. ఇది ఎంత వరకు సాధ్యం? శాస్త్ర విజ్ఞానం ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసి, ప్రగతికి దోహద పడాలని ఆశించే 'జన విజ్ఞాన వేదిక' ఆ అంశం మీద చర్చ నడవాలని ఆశిస్తున్నది. శ్రమకు తగ్గ ఫలితం, పొం దుతున్న ప్రతిఫలానికి తగిన శ్రమ సమాజానికి ఇరుసుగా ఉం డాలి! అందరికీ పోషకాహారం, సౌకర్యవంతమైన నిలువ నీడ, విద్య, వైద్య సౌకర్యాలు ఇవ్వగల సమాజం కావాలి! అయితే దానికి సోషలిజమే పరిష్కారమన్న 'మార్క్సిజం'ను అందుకొన్న లెనిన్, స్టాలిన్, మావో, హోచిమిన్, కాస్ట్రోల వరవడిని ఆపేదెలా? ప్రపంచంలో "సోషలిస్టు జాడ్యం తగ్గేదెలా"? వంటి అంశాలతో అమెరికా రూజ్‌వెల్ట్ ప్రవేశ పెట్టిన 'న్యూ డీల్' (అమెరికా మార్క్ సోషలిజం) థియరీ ఫలితమివ్వలేదు. ఆ కూడలిలో ఉద్భవించిన మేధావుల (మాయగాళ్ల) ప్రతిరూపమే "రీగన్–థాచర్–కిసింజర్" స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతం. దాని ప్రభావితులైన గోర్బచేవ్–డెంగ్ సియావులు (తాత్వికత) ప్రపంచ వరవడిని మరో వైపుకు తిప్పారు. ఫలితంగా గాంధీలు, నరసింహారావులు, చిదంబరంలు, ముఖర్జీలు, మన్మోహన్లు భారతదేశంలో ఉద్భవించారు. వారి వారసులు మన రాష్ట్ర పాలకులలోనూ వున్నారు. వీరి వల్ల వర్ధమాన దేశాలకు కీలకమైన సంక్షేమ పథకాలు, సామాజక సంస్కరణలు అటకెక్కించబడ్డాయి. 'అభివృద్ధి'కి అర్థం మారిపోయింది. వాణిజ్య వ్యవస్థల దిశ మారింది. ప్రపంచీకరణ రూపాంతరం చెందింది. 'స్వేచ్ఛా వాణిజ్యం' రెక్కలు విప్పిన ఫలితంగా అభివృద్ధి చెందే దేశాల కీలక రంగం – వ్యవసాయం – బలి చేయబడ్డది. దానికి తార్కాణమే భారత వ్యవసాయ ముఖ్య పాత్రధారులైన రైతులు, రైతుకూలీలు ఆత్మహత్యలకు పాల్పడే, నిత్యం వలసలు వెళ్లే స్థితి వచ్చింది. ఆహార భద్రతకు తిలోదకాలిచ్చే మార్పులు వచ్చాయి. ఆయుధాలతో పాటు ఆహారం కూడా దిగుమతి చేసుకోవచ్చనే ధోరణి ప్రబలింది. సమాంతరంగా కుటుంబ వ్యవసాయ పతనం బడుగు దేశాలకు నష్టమనే విశ్లేషణను "ప్రపంచ వ్యవసాయ ఆహార సంస్థ" ముందుకు తెచ్చింది. ధరిత్రీ సదస్సుల ద్వారా పర్యావరణ పతనం, ప్రజారోగ్య నిర్లక్ష్యం, బీదరికం తీవ్రతలు చర్చకొచ్చాయి. ధరిత్రీ సదస్సులు, సహస్రాబ్ది లక్ష్యాలను బడుగు దేశాలు ముందుంచాయి. వ్యవసాయాన్ని (ఆహార రంగాన్ని) మార్చాల్సిన అవసరాన్ని హేతుబద్ధంగా ముందుకు తెచ్చాయి. నిరంతర భద్రతల్ని పెంచే లక్ష్యంతో ప్రతి ఏటా 'కాప్' (కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్) సదస్సులు జరిపి, అభివృద్ధి చెందిన దేశాల బాధ్యతల్ని గుర్తు చేస్తూ వచ్చింది (తాజాగా కాప్ 29 సదస్సు బాకూ నగరం, అజర్‌బైజాన్‌లో జరిగింది). పర్యావరణ సంక్షోభాలు, పరిష్కారాలపై చర్చ జరుగుతూనే ఉంది. నూతన శతాబ్ది ప్రారంభంలో మళ్లీ సంక్షేమ పథకాల ద్వారా వ్యవసాయాన్ని ఉద్ధరిస్తామనే పాలకులు (పాత వాళ్లే) రూపాంతరం చెందారు. మానవీయ కోణాన్ని ముందుకు తెచ్చి అభివృద్ధి దిశ మార్చబోతున్నట్లు నమ్మబలికారు. ఆ దశలో ముందుకు తెచ్చినదే భారతదేశ కృత్రిమ రసాయన రహిత వ్యవసాయం లేక ప్రకృతి సేద్యం. దానికి జపాన్ దేశ 'మసానొబు ఫుకువొకా' వంటి వారు దారి చూపారు. రైతు సాధికారత, బీదరికం తొలగింపు వంటి నినాదాలు ఊపందుకున్నాయి. ఆహార భద్రతా చట్టాలు, ఉపాధి హామీ పథకాలు, మానవీయ కోణంలో అభివృద్ధి ప్రణాళికలు రూపొందాయి. ఈ వరవడి ప్రపంచ వాణిజ్య సంస్థకు, విత్తన రంగ సంస్థలకు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు సరిపడలా. అందుకే బుష్–రైస్–మోన్‌శాంటో–క్లింటన్–బిల్‌గేట్ల అభివృద్ధి పథకాన్ని ముందుకు తెచ్చారు. మళ్లీ వ్యవసాయ అభివృద్ధి పథకాలు మార్చారు. దాన్నే 'ఇండో–యు.ఎస్ నాలెడ్జ్ ఇనీషియేటివ్ ఆన్ అగ్రికల్చర్' అనమన్నారు. అమెరికన్ విశ్వవిద్యాలయాల విత్తన ప్రణాళిక భారత దేశానికి అనువైనదనే వైఖరిని చొప్పించింది. అయినా వ్యవసాయ సంక్షోభం ఆగలేదు. పర్యావరణ పతనం, ప్రజారోగ్య క్షీణత పెరుగుతూనే వచ్చింది. రైతు వ్యవసాయ సంక్షేమ కమిషన్ అధ్యయనాలు ముందుకొచ్చాయి. సాంద్ర వ్యవసాయం (హరిత విప్లవాన్ని) "చాంద్ర వ్యవసాయంగా" (ఇజ్రాయిల్–కుప్పం పంటల సాగు) మార్చగలిగిన సంస్కరణల వెతుకులాట మొదలయ్యింది. కంపెనీలతో కూడిన సహకార వ్యవసాయం ప్రతిపాదించబడింది. ఆహార ఉత్పత్తిదారుడి కేంద్రంగా వ్యవసాయాన్ని మరల్చాలని, రైతు అజమాయిషీలో ప్రాథమిక వ్యవసాయ వనరు (భూమి, సాగు నీరు) ఉండాలని, ప్రత్యామ్నాయ వ్యవసాయంపై అవగాహన పెంచాలని, ఉత్పత్తుల మార్కెటింగ్ ప్రభుత్వ అజమాయిషీలో ఉండాలని సూచించిన జస్టిస్ చౌదరి, జయతీ ఘోష్, రాధాకృష్ణన్, స్వామినాథన్‌తో కూడిన కమిషన్ చేసిన సిఫార్సులు పాలకులకు నచ్చలేదు. మత–మిత వాదులకు స్వాతంత్ర్య ఫలాలను (అజాదీ కా అమృతాన్ని) పంచేందుకు అనుకూలమైన పరిస్థితిని కల్పించారు. పాలక వర్గాలు వాస్తవ రైతుల్ని వెనక్కు నెట్టి, కార్పొరేట్లకు లాభాల్ని పెంచగలిగే నూతన వ్యవసాయ చట్టాలు చేశాయి. వ్యవసాయ సంక్షోభాలు తీవ్రతరమైనాయి. రైతు సంఘాల సమాఖ్యలు ఉద్యమాల్ని తీవ్రం చేశాయి. సమాంతరంగా ప్రభుత్వ శాఖలు ఆవు కేంద్ర వ్యవసాయం, శూన్య పెట్టుబడి పంటల సాగు, కంపెనీ సహకార సేద్యం వంటి వాటిని ముందుకు తెచ్చాయి. ఆజాదీ కా అమృతాన్ని పంచుతున్నట్లు రైతుల్ని కూడా ఊరిస్తున్నారు. వ్యవసాయ సంక్షోభం పెరుగుతూనే ఉంది. అయినా పాలకుల తీరు మారడం లేదు. మొన్నటి క్యూబా, నిన్నటి శ్రీలంక దేశాల అనుభవం వారి తలకెక్కడం లేదు. ఇంకా రైతు సాధికార నినాదాలతో వ్యవసాయ రంగ ఉద్ధరణే కీలక లక్ష్యంగా ప్రచారం చేస్తూనే ఉన్నాయి ప్రభుత్వాలు. తాజాగా, 2024–25 వార్షిక బడ్జెట్ సమయంలో ప్రకటించిన 'జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం' ద్వారా కోటి మంది రైతుల్ని ప్రకృతి వ్యవసాయంలోకి చేర్చాలనే ప్రయత్నాలు మొదలయ్యాయి. దాన్ని "భారతీయ ప్రాకృతిక కృషి పద్ధతి:" అనమన్నారు. దీనికోసం రూ.4,646 కోట్లు కేటాయించామని ఆర్థికమంత్రి గొప్పగా పార్లమెంట్‌లో ఉటంకించారు. ఈ పథకం ద్వారా వ్యవసాయ కృత్రిమ రసాయనాలకు బదులుగా, ఆవు ద్వారా లభించే సేంద్రియ ఎరువులు, అడవి మొక్కల కషాయాలు వాడేలా చూస్తారట. ఈ వ్యవసాయం పలు రకాల పంటల సాగు, పశు పాలన, అడవి చెట్ల పెంపకంలో భాగంగా ఉంటుందట. ఈ సాగు భూసారాన్ని రక్షించటమేగాక, పర్యావరణ, ప్రజారోగ్య రక్షణలకు తోడ్పతుందని చెప్తున్నారు. ఈ ప్రకృతి వ్యవసాయం యొక్క ఫలితాలను అంచనా వేసే నిమిత్తం భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలిలో భాగమైన జాతీయ వ్యవసాయ విజ్ఞాన అకాడమీని నియమించింది. సమాంతరంగా ఆర్థిక సామాజిక అధ్యయన సంస్థ (సెస్)–హైదరాబాద్ కూడా అంచనా వేసింది. అలానే స్వయం సహాయక వ్యవస్థ ఎన్విరాన్‌మెంట్ సపోర్ట్ గ్రూప్ కూడా అధ్యయనాల్ని ప్రకటించింది .

## సమిష్టి ఉద్యమాలతోనే మహిళా

# చట్టాలు, హక్కులు కాపాడుకోవాలి

**- సముచిత స్థానం కోసం మహిళాలోకం ఉద్యమించాలి- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా - మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం- వివిధరంగాల్లో సేవలందిస్తున్న మహిళా ప్రముఖులకు ఘన సన్మానం**




కొత్తగూడెం టౌన్ మార్చి8( తెలంగాణ పత్రిక) సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు, మహిళా చట్టాలు, హక్కులకు పరిరక్షించుకోవాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో చుంచుపల్లి మండల సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ ను కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన మహిళా సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో నాటి నుంచి నేటి వరకు పాలకులు మహిళల అభ్యున్నతికి చేసింది శూన్యమన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని అనాదిగా పోరాడుతున్నా నేటికి అమలుకు నోచుకోవడం లేదన్నారు. రోజురోజుకు మహిళలపూ దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా వీటిని అరికట్టేందుకు ఉన్న చట్టాలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. భ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్షత వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలో స్త్రీకి సంపూర్ణ గౌరవం దక్కినపుడు, చట్టాలను పకడ్బందీగా అమలు చేసినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, ఆదిశగా ప్రభుత్వాల చర్యలు చేట్టాలని లేనిపక్షంలో మహిళల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చాలా దేశాల్లో శ్రామిక మహిళల పోరాట దినంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. అన్యాయానికి గురవుతున్న మహళలను చేరదీసి వారికి దక్కేవరకు మహిళా సమాఖ్య కృషి చేయాలనీ సూచించారు. అనంతరం వివిధరంగాల్లో సేవలందిస్తున్న పలువురు మహిళా ప్రముఖులను మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రోత్సహించారు. అనంతరం దిశ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ జిల్లా నాయకులూ సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, సమాఖ్య జిల్లా నాయకులు బారిగేలా సంపూర్ణ, రత్న కుమారి, మామిడాల ధనలక్ష్మి, కూరపాటి విజయలక్ష్మి, మునిగడప పద్మ, మేదిని లక్ష్మి, ధారా లక్ష్మి, భాగ్యలక్ష్మి, నిర్మల, గోనె మణి, పల్నాటి వీణ, షహీన్ గారు, షమీన, పోలమూరి ధనలక్ష్మి, శాంతి, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు

# పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-సూర్యాపేట జిల్లాలో మహిళ నాయకత్వాన్ని ప్రోత్సహించిన మాజీమంత్రి ఆర్ డి ఆర్**
**-ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**
**-యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 08(తెలంగాణ పత్రిక ):మహిళల సాధికారతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపుతో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయు మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలో పనిచేసిన మహిళా నాయకురాలను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ తో కలిసి వారు మాట్లాడుతూ సృష్టికి మూలం, జగతికి ఆధారమైన మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. సూర్యాపేట జిల్లాలో మహిళ నాయకత్వాన్ని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎంతగానో ప్రోత్సహించారని గుర్తు చేశారు. మహిళలకు పార్టీ పదవులు, ప్రజా ప్రతినిధులుగా అనేక అవకాశాలు కల్పించి వారిని ముందుకు నడిపించారని చెప్పారు. మహిళలు విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో ముందుకు సాగాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి మహిళా కార్యకర్త ఇందిరాగాంధీ, సోనియా గాంధీ లను స్ఫూర్తిగా తీసుకోని రాజకీయాల్లో రాణించాలన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళల పేరుతో అందజేస్తూ మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. రానున్న రోజుల్లో యూత్ కాంగ్రెస్ విభాగం మహిళ నాయకురాళ్లను ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధా కిషన్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు అంజత్ అలీ, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బైరు శైలేందర్, వేములకొండ పద్మ, నిఖిలాదిలిప్ రెడ్డి, దివ్య, శ్రావ్యారెడ్డి, రేణుకరాజేందర్, రాధికరమేష్, లక్ష్మీ మకట్ లాల్, కమలాచంద్రు నాయక్, లక్ష్మీకాంతమ్మ, గాజుల రాంబాయమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు జోహార్, మల్లడ మాధవరెడ్డి, కరీముల్లా బేగ్, సుధీర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి వేళల్లో సైతం గోదావరి పరివాహక

# ప్రాంతాల్లో ప్రహర కాస్తమ్న ఫారెస్ట్ అధికారులు

## పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తున్నామన్న ఎఫ్ఆర్ఓ తేజస్విని



పినపాక,, మార్చి 8( తెలంగాణ పత్రిక): ఏడూళ్ళ బయ్యారం అటవీ కార్యాలయం పరిధిలో ఎవరైన కలపను అక్రమంగా సరఫరా చేసినా, అనుమతి లేకుండా కలప విక్రయాలు జరిపినా సమాచారం ఇవ్వాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని కోరారు . పలు పత్రికల్లో కలప అక్రమ రవా ణాపై వచ్చిన వరుస కథనాలకు అటవీశాఖ అధికారులు స్పందించారు. ఫారెస్ట్ రేంజ్ పరిధిలో కలప అక్రమ రవాణా జరగడం లేదని తెలిపారు. అటవీశాఖ చట్టరీత్యా ఎవరైన అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అక్రమంగా కలప రవాణా చేస్తూ గోదావరి పరివాహక ప్రాంతాలలో నిల్వ ఉంచుకుంటున్నా రనే సమాచారం మేరకు తనిఖీలు చేశామన్నారు. ఇకపై ప్రతిరోజూ పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తామని, ప్రతిబీట్ పరిధిలో అధికారులు తనిఖీలు చేపడతారన్నారు. అటవీ శాఖ అధికారులకు ప్రజలు సహకరిం చాలని కోరారు.

## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో....

# కోటగిరిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 8: కోటగిరి మండల కేంద్రంలోని బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు శ్యామల కులకర్ణి పాల్గొన్ని భజనలు కీర్తనలు చేసే మహిళలకు చీర సారెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సమాజ అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర అని కొనియాడారు , ప్రతి కుటుంబంలో ఆ కుటుంబ అభివృద్ధికి మహిళలే ప్రధాన కారణమని పేర్కొన్నారు.

నేటి సమాజంలో పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని దేశ ఖ్యాతి పెంచడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సమాజ అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర అని కొనియాడారు .గ్రామీణ స్థాయిలో సైతం మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా సమాజం పట్ల అవగాహన పెంచుకుని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న



రుణాల ద్వారా సొంతంగా వ్యాపారాలు చేస్తూ రాణించడం గొప్ప విషయం అన్నారు. శకుంతల, మౌనిక, పుష్ప,భూదేవి, విట్టబాయి,అంజవ్వ మాదాబాయి, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ కే ఆదర్శంగా సీఐ గడ్డం మల్లేష్ సేవలు




కామారెడ్డి, మార్చి 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ (ఫిక్కి) ప్రత్యేక జ్యూరీ అవార్డును తెలంగాణ రాష్ట్రం నుండి అందుకున్న జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో సీఐ గా నిధులు నిర్వహిస్తున్న గడ్డం మల్లేష్ ను ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ కామారెడ్డిజిల్లా సమన్వయకర్త బాలు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ కే సిఐ మల్లేష్ సేవలు ఆదర్శంగా నిలిచాయని,క్రైమ్ ఫ్రీ ఇండియా ఛానల్ ద్వారా సైబర్ నేరాలకు గురికాకుండా అవగాహన, నూతన చట్టాలను గురించి వివరిస్తూ ఎంతో విలువైన సమాచారాన్ని సమాజానికి అందజేయడం జరిగిందని అన్నారు.మరిన్ని ఉన్నత అవార్డులు భవిష్యత్తులో ఉండాలని ఆకాంక్షించారు.

## మంత్రి కొండ సురేఖను కలిసిన ప్రణవ్..



హుజురాబాద్ మార్చి 08 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న దేవాలయుల అర్చకుల సమస్యలపై దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను శనివారం నాడు హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా అపర భద్రాద్రిగా పేరొందిన ఇళ్ళందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన కమిటీ త్వరలోనే ఏర్పాటు చేసి,బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహిస్తామని మంత్రికి తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని,దాంట్లో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ దేవాలయాల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ప్రణవ్ తెలిపారు.

## జాన్ పహాడ్ గ్రామపంచాయతీలో మహిళా దినోత్సవ వేడుకలు



పాలక వీడు (తెలంగాణ పత్రిక) మార్చి:- 8 పాలకీడు మండలం జానపహాడ్ గ్రామపంచాయతీ లో మహిళా దినోత్సవం ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమం లో డ్వాక్రా మహిళా గ్రూప్ లీడర్ ఉమాదేవి ని అంగన్వాడీ టీచర్స్ వసుంధర నిర్మల ను సన్మానించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహిణి లకు కు ఇండ్ల మంజూరు పట్టాలు అందచేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ మాజీ జడ్పీటీసీ మోతిలాల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లుకాంగ్రెస్ కూరపాటి కోటయ్య బీసీ సెల్ నాగయ్య యూత్ కాంగ్రెస్ వెచ్చలా శ్రీకాంత్ అంబటి శేషు మైనారిటి నాయకులు ఎస్.కె బాలసైదా చంటి మంద సైదులు మల్లేష్ ఉమ రామావత్ గోపాల కృష్ణ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం కొత్త తండాలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలు మహిళలకు పంపిణీ చేశారు

## అమ్మ నాన్న ప్రోత్సాహంతోనే ఉన్నత పదవులను పొందాను దోమకొండ ఎస్సై స్రవంతి

కామారెడ్డి, మార్చి 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)అమ్మానాన్నల ప్రోత్సాహంతోనే ఎస్సై ఉద్యోగం సంపాదించినట్లు కామారెడ్డి జిల్లా దోమకొండ ఎస్సై డి. స్రవంతి తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మహిళలకు తెలుపుతున్నట్లు వివరించారు. మొదటగా టీచర్గా ఆ తర్వాత పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహించి ప్రస్తుతం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు . తాను సిద్దిపేట జిల్లాకు చెందిన వాసిని ఆమె వివరించారు.



## పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారు

### ఆదివాసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :-మార్చి 8: (తెలంగాణ పత్రిక ప్రతినిధి) :- మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, మహబూబాబాద్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం, దామరవంచ గ్రామంలోని లక్ష్మీ తండాలో, మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదివాసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ మాట్లాడుతూ.. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పనిచేస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం మహిళా దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆమె కోరారు. మహిళా దినోత్స వం సందర్భంగా కేక్ కట్ చేసి, మహిళలకు ఘనంగా సన్మానం చేశారు.

# శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం

## అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 08:అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది.5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణల తో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.శనివారం ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు,పసుపు సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్ఛారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది.అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంత రహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ



మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నరు.

# సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

### సామాజిక కార్యకర్త , లాయర్ కర్నె రవి -పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం



పినపాక, మార్చ్ 8 ( తెలంగాణ పత్రిక) సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే అది సాధ్యమవుతుం దని, సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి అన్నారు. శనివారం ఆయన మణుగూరు మండ్రుల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కర్నె సోమయ్య నాగమ్మ దంపతులు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్, గ్రామ పంచాయతీ లలో పనిచేస్తున్న పరిశుద్ధ మహిళ కార్మికులను ముఖ్య అతిథిలుగా విచ్చేసిన వలశాల.రామా రావు,మణుగూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండగ.వెంకట్ కార్యదర్శి మారుతి శ్రీనివాస్,మాలెటీ.బాస్కర్ ,ఈరెల్లి కీశోర్ ,దామ్మల్ల.వెంకన్న, సాగర్ యాదవ్,మున్సిపాలిటీ సిబ్బంది కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి వారికి చీరలు , పండ్లు పంపిణీ చేసామని తెలిపారు. మహిళ ఆది పరాశక్తి రూపం అని, నారీ శక్తి ముందు ఏ శక్తి నిలువ లేదని ,నారీ శక్తిని ప్రపంచానికి చాటుదామని ఆయన పిలుపుని చ్చారు. తమ సత్తా ఏంటో నిరూపించు కున్నారని ,కుటుంబ పోషణలో, అభివృద్ధిలో ఇవాళ మహిళలది కీలక పాత్ర పోషిస్తు న్నట్లు తెలిపారు. మహిళ అను కుంటే ఏదైనా సాధించగలదన్నా రు. మహిళా దినోత్సవం స్ఫూర్తిని ప్రతీరోజు కొనసాగించాలని కోరారు.

# మహిళామణులు.. స్ఫూర్తినిచ్చే ఘణులు..

### -ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించిన నేతాజీ వాకర్స్



పినపాక,, మార్చి 08 ( తెలంగాణ పత్రిక): మహిళ మణులు స్ఫూర్తినిచ్చే ఘణులని, నేల నుండి నింగికెగిరే వరకు మహిళలు రాణిస్తున్నారని శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ అధినేత ఎన్ విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ కో ఎడ్యుకేషన్ హై స్కూల్లో నేతాజీ వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మణుగూరు జెడ్పి కో ఎడ్యుకేషన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి నాగలక్ష్మి, రామానుజవరం జెడ్పి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు యశోద, మిషన్ భగీరథ ఏఈ అరుంధతి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ అంజిత, ఏఎస్ఐ శాంతి, సాంబయిగూడెం జెడ్పి హై స్కూల్ ఉపాధ్యాయురాలు సుజాత, మణుగూరు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు స్వరూపారాణి, రాధిక కాన్సెప్ట్ స్కూల్ ఉపాధ్యాయురాలు సంధ్యలకు నేతాజీ వాకర్స్ పుష్పగుచ్చాలు అందించి శాలువతో సత్కరించారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మగవారికి దీటుగా రాణిస్తున్నారని కొనియాడారు. వివక్షకు గురికాకుండా, ఎటువంటి భయాందోళనలకు తావులేకుండా స్వేచ్ఛగా కలలు సాకారం చేసుకున్నప్పుడే మహిళలకు నిజమైన సాధికారత లభించినట్లునని మహిళ మణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి యాదగిరి గౌడ్, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, గోల్డ్ షాప్ శంకర్, కురిమెల్ల శ్రీనివాసరావు, రామిరెడ్డి, దేశబోయిన తిరుపతిరావు, ప్రసాద్, కనుకు రమేష్, మాలోత్ భద్రు తదితరులు పాల్గొన్నారు.

# సుమారు లక్షన్నర వస్తు సామాగ్రీల నష్టం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 8. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, మచ్చర్ల బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బుర్కా పాపయ్య సాయి శ్రీకాంత్ టైలర్ షాపులో, రాత్రి కరెంటు షార్ట్ సర్క్యూట్ తో సుమారుగా లక్ష యాభై వేలకు పైగా, టైలర్ షాప్ యొక్క వస్తు సామాగ్రిలు, దుస్తులకు సంబంధించిన ముడి సరుకుల నష్టం వాటిల్లింది. ఈ విషయం తెలిసిన వెంటనే మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ వెంటనే ఫోన్ చేసి, టైలర్ బుర్కా పాపయ్య తో మాట్లాడి, పరామర్శించి, మనో ధైర్యాన్ని ఇచ్చారు. మచర్ల బుర్కా పాపయ్య టైలర్ షాపు కు చేరుకొని, పరామర్శించి, మనో ధైర్యాన్నిచ్చిన గూడూరు మండల బి ఆర్ఎస్ పార్టీ బృందం. ఈ కార్యక్రమంలో గూడూరు మండల బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, గూడూరు మండల



బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్, గూడూరు మండల బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్, పిఎసిఎస్. డైరెక్టర్ ఎడ్ల రమేష్, గూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ ఎల్లయ్య లు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




భీమారం మార్చ్ 8 (తెలంగాణ పత్రిక): భీమారం మండల కేంద్రం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై కే శ్వేత మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ గౌతమి మంచిరియల్ ఆధ్వర్యంలో పి ఆర్ సి ఉస్కామల్ల పున్నం చందు సహకారం తో భీమారం మండల కేంద్రం లో మహిళా దినోత్సవం ను ఘనంగా నిర్వహించడం చాలా సంతోషకరమని ఎస్ ఐ అన్నారు. ఈ ఉచిత కుట్టు మిషన్ ద్వారా ఎంతో మంది మహిళలు ఉపాధి లభించే అవకాశం ఉన్నందున మహిళలు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మహిళా ఉపాధ్యాయురాలని సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ ఉదయ్ కిరణ్, జెడ్ సి ఎడ్ల శ్రీనివాస్, జి ఎం టీ కోఆర్డినేటర్ చంద్రమోహన్ గౌడ్, ముద్దుల రాజేందర్ వెంకటేశ్వర్లు మండల నాయకులు పోలేటి రవి, చీకటి సత్యనారాయణ రెడ్డి జరుపుల రాజకుమార్ నాయక్ శ్రీనివాస్ రాపల్లి రాజన్న, పెంద్రు శ్రీనివాస్ జ్యోతి, లయన్స్ క్లబ్ సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ లో 3073 కేసులు పరిష్కారం



సిద్ధిపేట, మార్చి 08 (తెలంగాణ పత్రిక): జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం 3,073 కేసులు పరిష్కారం అయ్యాయని సిద్దిపేట పోలీసు కమిషనర్ డాక్టర్ అనురాధ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న 307 ఐ.పి.సి. కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఎం వి యాక్ట్, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 2,747 కేసులు, ఈ పెట్టి కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన తదితర 19 పెట్టి కేసులు కలిపి మొత్తం 3073 కేసులు జాతీయ మెగా లోక్ అదాలత్ లో పరిష్కారం అయ్యాయని వివరించారు.ఈ సందర్భంగా కమిషనర్ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది 15 రోజులుగా కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించారని చెప్పారు. దీంతో టార్గెట్ కు మించి కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. కేసుల పరిష్కారంలో జిల్లా పదో స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు కృషి చేసిన జిల్లాలోని పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు. త్వరలో కోర్టు సిబ్బందికి, ప్రతిరోజు పర్యవేక్షణ చేసిన ఇన్స్పెక్టర్ కమలాకర్ తదితరులకు త్వరలో రివార్డులను అందజేస్తామని తెలిపారు.

# విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్



తుర్కపల్లి, మార్చ్ 8 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోగల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ బహుమతుల ప్రధానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాయి దామ ఆశ్రమ శ్రీ రామానంద స్వామీజీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ములకలపల్లి విశ్వభారత్ గ్లోబల్ స్కూల్, రాజపేట మండలంలోని మాంటిసోరి స్కూల్, విశ్వభారత్ గ్లోబల్ స్కూల్, చీకటిమామిడి గ్రామంలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్, కీసర గ్రామంలోని అరుంధతి విద్యాలయ హై స్కూల్ తో కలిపి 5 పాఠశాలల్లో వివిధ రకాల క్రీడలు నిర్వహించి బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. విద్యార్థులకు షీల్డ్ తో పాటు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ దశరథ కౌసల్య మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు కూడా అవసరమని అన్నారు. రాబోవు కాలంలో విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఇమ్మడి మల్లప్ప ,సింగం వెంకటేశం, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, అప్పల గోపాల శర్మ, డైరెక్టర్ ప్రతిమ, ప్రిన్సిపల్స్ సకినాల వెంకటప్రసాద్, ప్రసన్న, విజయలక్ష్మి, సిద్దులు, బిబిన్, నాగేష్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను యువతులు సద్వినియోగం చేసుకోవాలి

### క్యాంపు కార్యాలయంలో జాబ్ మేళా

### పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని,వారి కుటుంబ సభ్యులు

హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చ్ 08 ( తెలంగాణ పత్రిక ):వరంగల్ పశ్చిమ నియోజవర్గ చదువుకున్న యువతుల కోసం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మరో మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నెల 23 వ తేదీన ఉదయం 10.00 గంటలకు వాగ్దేవి కాలేజ్ ఆడిటోరియం లో “నాయిని విశాల్ ట్రస్ట్ “ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు శనివారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్ విడుదల చేశారు.ఈ సదవకాశాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఎమ్మెల్యే సతీమణి నాయిని నీలిమ రెడ్డి ,కుమార్తె డాక్టర్ నాయిని గోదా రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



## అంబారీపేటలో బెల్టు షాప్ సిస్ ఇసుక ట్రాక్టర్ సీజ్



కామారెడ్డి, మార్చి 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ట్రాక్టర్ ఇచ్చారు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నా ప్రభా కార్ గౌడ్ వద్ద 1031 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని బెల్టు షాప్ ను సీజ్ చేసినట్లు ఆమె విలేకరులకు తెలిపారు. మధ్యాహ్నం అమ్మకాలు గ్రామాలలో

# అగ్రవర్ణాలు లబ్ది పొందేందుకే మహిళ బిల్లు

### - స్త్రీలంతా సమ్మక్క సారాలమ్మ, చాకలి ఐలమ్మలు కావాలి
### - బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చ్ 08 ( తెలంగాణ పత్రిక ): హన్మకొండ: కేంద్రములోని బీజేపీ ప్రభుత్వం మహిళలకు 33% శాతం బిల్లు అగ్రవర్ణాలు లబ్ది పొందేందుకే తీసుకవచ్చారని, పటేళ్ల స్థానములో... పటేల్ అమ్మలు, దొరల స్థానంలో దొరసానమ్మలను చట్టసభల్లో తీసుకువచ్చేందుకు ప్రధాని మోడి సిద్ధం అయ్యారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వడ్డేపల్లి రోడ్ కనుకదుర్గ కాలనీ లో ఓ ప్రవైట్ వేడుక మందిరములో బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యానిర్వాహక అధ్యక్షురాలు మాధం పద్మజాదేవి అధ్యక్షతన శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. మొదట చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతు స్త్రీ లేనిది సృష్టి లేదని.. ఏ రంగంలోనైనా స్త్రీలు ముందు వరుసలో ఉన్నారని చెప్పారు. 78 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటి వరకు రాష్ట్రంలో 8 మంది మాత్రమే బీసీ మహిళ ఎమ్మెల్యేలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 5% శాతం లేని అగ్రవర్ణ మహిళలు 58 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికైనట్లు చెప్పారు. మహిళా సాధికారత సాధించాలంటే మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళ సబ్ కోట పెట్టాలని, ఉద్యమానికి మహిళలంతా సమ్మక్క సారాలమ్మ, రాణి రుద్రమదేవిలు, చాకలి ఐలమ్మగా తయారు కావాలని పిలుపునిచ్చారు. కులాల వారిగా సంఘటితమైనప్పుడే బీసీ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని చెప్పారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ మాట్లాడుతు మహిళలు ఎంచుకున్న రంగాలలో రాణించాలని సూచించారు, మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని కొనియాడారు. విద్యతోనే మహిళా సాధికారిక సాధ్యమని సృష్టించేశారు. బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి మణి మంజరీ మాట్లాడుతు మహిళలంతా సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకునని సమాజంలో రాణించాలని సూచించారు. మహిళలంతా ఆర్థికంగా, బలంగా మారడంతో సామజిక, రాజకీయ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుతారు అని అన్నారు. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు శాలువా, మెమొంటోతో



అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి నాయిని నీలిమ, బీజేపి కార్పొరేటర్ గుజ్జుల వసంత,బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మలా శోభారాణి, బీసీ మహిళా సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, బీసీ మహిళా రాష్ట్ర, జిల్లా నాయకురాలు సమత, సంధ్య, తార, గుంటి స్వప్న, సుశీల పూజిత, మానస, ప్రమోద బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసగాని అశోక్, అరేగంటి నాగరాజు, చిర్ర సుమన్, పంజాల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు మండలాల మధ్య సాగునీటి పంచాయితీ.?

### - ఎల్డీ 10 నుంచి డీ3 కాల్వలకు
### నీటి మళ్లింపులో వాగ్వివాదం - ఎల్డీ10 కు గండి..!





నంగునూరు, మార్చి 08 (తెలంగాణ పత్రిక): రంగనాయక సాగర్ కుడి కాలువ నుంచి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలానికి ఎల్డీ10 కాలువ ద్వారా సరఫరా చేసే సాగు నీటిని ధూల్ మిట్ట మండలంలోని గ్రామాలకు తరలించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాన్ని శనివారం నంగునూరు మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో రైతులు అడ్డుకున్నారు. ధూల్ మిట్ట మండలానికి చెందిన కమలాయ పల్లి, దానం పల్లి గ్రామాలకు చెందిన రైతులు అక్కడికి చేరుకోవడంతో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. నంగునూరు మండలంలోని గ్రామాలకు రంగనాయక సాగర్ కుడి కాలువ నుంచి ఎల్డీ10 కాలువ ద్వారా సాగు నీరు సరఫరా అవుతోంది. మండలంలోని తిమ్మాయిపల్లి నాగరాజు పల్లి గ్రామాల మధ్య ఈ కాల్వ ఎత్తు ప్రదేశం ఉంది. దీంతో కాల్వలో దానం పల్లి, కమలాయ పల్లి గ్రామాల మధ్య పైపులైన్ నిర్మించారు. ఈ పైపులైను ద్వారా సాగు నీరు నాగరాజు పల్లి చెరువు, నంగునూరులోని పెద్ద చెరువు, మైసమ్మ చెరువు, చౌడు చెరువు, అక్కెనపల్లి పెద్ద(మోయ తుమ్మెద) వాగులోకి పారుతుంది. దేవాదుల ప్రాజెక్టు నీటిని తపాసు పల్లి రిజర్వాయర్ నుంచి కమలాయ పల్లి చెరువులోకి సాగునీటిని సరఫరా చేసే 3డీ కాలువ దానం పల్లి, కమలాయ పల్లి గ్రామాల మధ్య నుంచి వెళ్ళుతుంది. ఈ 3డీ రంగనాయక సాగర్ కుడి కాలువ నుంచి వచ్చే ఎల్డీ10 కాల్వకు సమీపంలో ఉంతుంది. తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి 3డీ కాలువ ద్వారా కొంతకాలంగా సాగు నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో దూల్మిట్ట మండలంలోని గ్రామాలలో పొలాలకు సాగునీరు అందడం లేదు. దీంతో పంటలు ఎండిపోతున్నాయి.దృష్టిలో పెట్టుకుని దానం పల్లి, కమలాయ పల్లి గ్రామాల మధ్య ఉన్న ఎల్డీ10 కాల్వ పైపులైనుకు గండి పెట్టి 3డీ కాలువలోకి సాగునీటిని మళ్లించే పనులను అధికారులు శనివారం చేపట్టారు. విషయం తెలుసుకున్న నంగునూరు మండల బీఆర్ఎస్ నేతలు, రైతులు అక్కడికి చేరుకొని అడ్డుకున్నారు. దూల్ మిట్ట మండలానికి చెందిన రైతులు అక్కడికి చేరుకోవ డంతో రెండు మండలాల రైతుల మధ్య తీవ్రస్థాయిలో తోపులాట జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న సాగు నీటిని తాము అనవసరంగా వాడుకోవడం లేదనీ, తమ పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు సాగునీటిని సరఫరా చేయాలని అడుగుతున్నా మని, తామూ రైతులమేనని దూల్మిట్ట మండల రైతులు నంగునూరు మండల నాయకులతో వాదించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టా రు. ప్రభుత్వ ఆదేశాల మేరకే ఎల్డీ10 కాలువ నుండి డి3 కాల్వకు తాత్కాలికంగా సాగు నీటిని తరలిస్తున్నటు నీటి పారుదల శాఖ ఏఈ రాజు వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు.నంగునూరు మండలం నాయకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. పనులు కొనసాగిస్తున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### గోపిడి శ్రీనివాస్ రెడ్డి మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు

మల్లాపూర్ మార్చ్ 08 2025 (తెలంగాణ పత్రిక)మహిళా లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి,ప్రతి ఒక్కరి జీవితం స్త్రీ తోనే ప్రారంభమవుతుందని అలాంటి స్త్రీని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రములో మహిళా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశి వారికి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రస్తుతం పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అలాంటి స్త్రీని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని తెలియజేశారు



### ఆర్.పి.ఐ అధ్వర్యంలోఘనంగా
## అంతర్జాతీయ మహిళా దినోత్సవం







మంచిర్యాల మార్చ్ 8 (తెలంగాణ పత్రిక): మంచిర్యాల జిల్లాలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించి కేక్ కంట్ చేశారు. అనంతరం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్ అధ్యక్షత మరియు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు అణిచివేతకు వివేక్షకు, లైంగిక వేధింపులను తరిమి కొట్టాలని సమస్యలు ఎదురుకుంటున్న మహిళలు కార్మికులు సంగటితమై సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు రక్షణ కల్పించాలని. రక్షణ కల్పించడం లేదని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విమర్శించారు. ఎక్కడ చూసినా కూడా మహిళలు అణిచివేతకు, వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, మహిళా కార్మికులు, మహిళలు తెగించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) జిల్లా అధ్యక్షులు కారుకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక. రాజకీయ వ్యవస్థలో పురుషులతో సమానంగా ఎదగాలని అన్నారు. పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు జగ్గబుంల లలిత మాట్లాడుతూ మహిళలలా లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలను పార్టీ అధ్వర్యంలో చేస్తామని మహిళల కోసం పార్టీ పనిచేస్తుందని పార్టీతో మహిళలు కలిసి సమస్యలు పరిష్కారం కోసం పార్టీ తో కలిసి రావాలని ప్రతి మహిళకు సామాజిక న్యాయం కోసం పార్టీ ద్వారా పోరాటం చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ లేబర్ యూనియన్ (టి.ఎల్.యు) మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం అధ్యక్షుడు పెద్దల్ల చంద్రకాంత్ యాదవ్. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) పార్టీ మహిళా విభాగం మంచిర్యాల మండల కార్యాదర్శి కల్లాంతి కవిత. దైవల అనిత. వినోద్. లాతీఫ్ తదితరులు పాల్గొన్నారు

## దిర్శించర్ల ఉప్పలలేవి సెంటినరీ బాపిస్టి చర్చి డెవలప్మెంట్ కొరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రూ.ఐదు లక్షలుఇవ్వటం జరిగింది

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి:-8 దిర్శించర్ల గ్రామం ఉప్పలలేవి సెంటినరీ బాపిస్ట్ చర్చికి మంత్రిఉత్తమ్ కుమార్రెడ్డి ఐదు లక్షల రూపాయల చర్చి డెవలప్మెంట్ కొరకు తన సొంత గా ఐదు లక్షల రూపాయ ల నగదు ఇచ్చారు. దిర్శించర్ల గ్రామంలో బాపిస్టి చర్చి కోసం గతంలో హామీ ఇచ్చిన మేరకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఐదు లక్షల రూపాయల సొంత గా ఇవ్వటం జరిగింది . శనివారం రోజున బాపిస్తే చర్చి ఫాదర్ పి. శ్యామ్ డేవిడ్ ,డెవలప్మెంట్ వారికి ఐదు లక్షల నగదును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోణతంచిన్న వెంకటరెడ్డి, పాలకవీడు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ ,అందించడం జరిగింది. ఈకార్యక్రమంలోవ రాజీజెడ్పీటిసిరాపోలున రసయ్య,నేరేడుచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, పాలకవీడు, మాజీ జెడ్పీటిసి బుజ్జి మోతిలాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మోదాల వెంకట సైదులు, ఎస్టి సెల్ మండల



అధ్యక్షుడు రమావత్ పాండు నాయక్ , ఉప్పల లేవి సెంటినరీ బాపిస్ట్ చర్చి ఫాదర్ పి .శ్యామ్ డేవిడ్ ,మార్కెట్ డైరెక్టర్ పగిడిపాటి సైదిరెడ్డి, జొన్నలగడ్డ సైదులు, రాపోలు అబ్రహం, దేవయ్య,తుర్క వెంకటేశ్వర్లు, ఉప్పలలేవి సెంటినరీ బాపిస్తే చర్చి అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా మోర్చ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

కామారెడ్డి, మార్చి 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీజేపీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు కామారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్యే అరుణతార అద్వర్యం సన్మానించారుసన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అరుణా తార మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా రాణిస్తున్నారని, వంట గది నుండి అంతరిక్షం వరకు ప్రతి పనిని మహిళలు సమర్ధవంతంగా నిర్వహించగలరని అన్నారు. గత 11 ఏళ్లుగా నరేంద్ర మోది గారి పాలనలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని చట్ట సభల్లో మహిళలకి 33 శాతం రిజర్వేషన్ కల్పించి పార్లమెంట్ లో చట్టం చేసిన ఘనత నరేంద్ర మోది గారిధి అని కొనియాడారు. సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వల పథకం, లక్ పత్ దిది పథకం, భేటీ పడావో భేటీ బచావో, డ్రోన్ ధిది పథకం,



ముద్ర యోజన ద్వారా మహిళలకు రుణాలుఇలా మహిళలకి ఎన్నో ప్రత్యేక పథకాలు కల్పించి ఆర్థికంగా మహిళలకి ఒక అన్నగా మోది అండగా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా ఉపాధ్యాయులను, మహిళా లాయర్ నీ, సామాజిక కార్యకర్తలను, వైద్యురాలిని సన్మానించడం జరిగింది.

## మార్చి 18 వ తేదీన జరిగే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన సభను విజయవంతం చేద్దాం

### ఎం.ఆర్.పి.ఎస్ మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ



ధర్మసాగర్ మార్చి 8 (తెలంగాణ పత్రిక): ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ అధ్యక్షతన ఈనెల 18వ తేదీన జరగబోయే మందకృష్ణ మాదిగ సన్మాన సభకు సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ విచ్చేసి ఇప్పటివరకు దేశంలో మాదిగ జాతి నుండి పద్మశ్రీ అవార్డు పొందిన ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ అని 30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానం ఫలించి సుప్రీంకోర్టు ఎబిసిడి వర్గీకరణ చేయాలని తీర్పునిచ్చిందని దానిని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం 9శాతం మాదిగలకు రిజర్వేషన్ కల్పించిందని జనాభా దామాషా ప్రకారం 11 శాతం రిజర్వేషన్ ఉండాలని దాన్ని సవరించాలని తెలంగాణ రాష్ట్ర సీఎంను మందకృష్ణ కోరారని ఈ తరుణంలోనే కేంద్ర ప్రభుత్వం మందకృష్ణను గుర్తించి పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందని ఇది కేవలం మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమేనని మాదిగ జాతిని జాగృతం చేయడంలో సఫలమయ్యారని ఆయనను గౌరవించుకోవడం మన ధర్మమని మన స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గానికి ఆయనను సత్కరించుకునే అవకాశం వచ్చిందని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని మాదిగ జాతి బిడ్డలందరూ ఏకమై మార్చి 18 వ తేదీన మాదిగల ఐక్యతను మందకృష్ణ మాదిగ సన్మానంతో ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గాంగారపు శ్రీనివాస్ మాదిగ మాజీ జెడ్పిటిసి మారపాక రవి గుర్రం యాదగిరి రాజారపు యాదగిరి గాదెపాక అయోధ్య మంద మాజీ సర్పంచ్ టీపిసిసి నాయకులు కనకం రమేష్ బిఎస్పి మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకారపు దేవయ్య గుర్రం శ్రీను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు ప్రభుదాస్ చాడ కుమార్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ యువజన నాయకులు అనంతపురం కమలేష్ టిడిపి జిల్లా నాయకులు బైరపాక ప్రభాకర్ మాచర్ల రవి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పుట్ట నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బైరపాక బాలస్వామి ,బిఆర్ఎస్ నాయకులు బొడ్డు రమణాకర్ బిఆర్ఎస్ యువజన నాయకులు బొడ్డు ప్రభుదేవ్ విప్లవ్ వంశీ కొట్టే శంకర్ మండలంలోని వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగు ముందుకేయాలి

### డాక్టర్ గంపల శిరీష, పాఠశాల డైరెక్టర్ తుమ్మ సరిత మరెడ్డి




హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి మార్చి 08 (తెలంగాణ పత్రిక) మహిళలు ఆత్మ స్థైర్యంతో అడుగు ముందుకేయాలని స్త్రీ వైద్య నిపుణులు గంపల శిరీష, గ్రీన్ వుడ్ పాఠశాల కరస్పాండెంట్ తుమ్మ సరిత మరెడ్డి అన్నారు.

శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా హుజూర్ నగర్ లోనిగ్రీన్ వుడ్ పాఠశాలలో వేడుకలో ఆమె పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అని రంగాల్లో ముందుంటున్నారని తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో ఆడ, మగ అనే వివక్షిత లేకుండా పెంచాలని అన్నారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు,ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏవి కృష్ణారావు మున్సిపల్ రాజారెడ్డి మహిళా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఆకలిపోరాటంలో బువ్వ నోటికి అందకముందే
# యమపాషానికి నవ యువకుడు బలి







ఎల్లారెడ్డి పేట మండలం తెలంగాణ పత్రిక/ తేది మార్చ్ 8 తల్లి వ్యవసాయ కూలి. తండ్రి బతుకు దెవురువు కోసం కనిపించకుండా వెల్లిపోవడం తో తమ్ముడు సురేషచదువు భాద్యత తల్లి పోషణ భాద్యత తో చదువు మద్యలో ఆపుకుని కుటుంబం పోషణనకు శుభ కార్యాలకు డిజే టేంట్ హౌస్ లో దినసరి కూలీ గా రోజువారి కూలీ తో కుటుంబాన్ని గత కొన్ని సంవత్సరాలుగా పోషించుకుంటూ వస్తున్న నమలికొండ నూతన్ 28 సంవత్సరాల యువకుడు తన తల్లి కూలి పనులు కు వెళ్ళగా తల్లి మరియు తమ్ముడి కోసం వంట చేసే సమయంలో అగ్ని ప్రమాదం జరగడం ఆకలితో ఉన్న ముగ్గురు కోసం బువ్వ వండుతుండగా హఠాత్తుగా వండుతున్న బువ్వ నూటికి చేరకుండానే యమపాశం నూతనకు చుట్టుకొని గ్యాస్ స్టవ్ పొయ్యి మీద పడి మొత్తం శరీరం అంటుకొని కాలిపోతున్న సమయంలో చుట్టుపక్కల వారు గమనించి గాంధీ హాస్పిటల్ కు తరలించారు .రెండు నెలల క్రితం జరిగిన ఈ సంఘటన వల్ల ఒక్కడు బువ్వ కోసం ఇది పోరాటం ఈ పోరాటంలో అనుకోకుండా ముగ్గురు కుటుంబ సభ్యుల కు నోటికి బువ్వ అందకుండానే బువ్వ ఉ డుకుతుండగానే అనుకోకుండా హఠాత్తుగా అప్పటిదాకా ఆరోగ్యంగా ఉన్న నవ యువకుడు నమలికొండ నూతన్ మండుతున్న స్టవ్ మీద స్రృహ కోల్పోయి వెలుగుతున్న గ్యాస్ సిలిండర్ పొయ్యి మీద పడి తీవ్ర గాయాలయి ఒల్లంతా కాలిపోవడం గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే గాంధీ హాస్పిటల్ లకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం అకాల మృత్యువాత పడడం ఒక నిరుపేద కుటుంబం కు చెట్టంత అ ఎదిగిన కొడుకు హఠాత్తుగా చనిపోవడంతో తల్లి మరియు తమ్ముడు దానితోపాటు గ్రామస్తులు అంతా కన్నీటి శోక యాగంలో మునిగిపోయారు. రెండు నెలలు గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు హఠాత్ మరణం చెందడం రాజన్నపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఓ యువకుడు ఇంట్లో సిలిండర్ మీద వంట చేస్తూ కళ్ళు తిరిగి స్టవ్ మీద పడిపోవడంతో మంటలు వ్యాపించి శరీరం పూర్తిగా అంటుకోగా హాస్పిటల్లో చికిత్స పొందుతూ చనిపోయాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన నమలికొండ నూతన్ (28) రెండు నెలల క్రితం తన అమ్మ ఊరెల్లగా ఇంట్లో వంట చేస్తూ కళ్ళు తిరిగి స్టవ్ పై పడిపోవడంతో వెంటనే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ కు తరలించగా 60% శరీరం అంటుకుందని డాక్టర్లు పేర్కొనడంతో మెరుగైన వైద్యానికి హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందిస్తుండగా శనివారం చనిపోయాడు. మృతునికి తల్లి రాజవ్వ, తమ్ముడు నరేష్ ఉన్నారు. రాజన్నపేట గ్రామస్థులు మొత్తం ప్రభుత్వానికి ముకుమ్మడిగా ప్రాధేయ యావత్తు గ్రామం పై నిరుపేద కుటుంబం దీనమైన ఘోరమైన పరిస్థితి గమనించి మండలంలో జిల్లాలో ప్రభుత్వ అధికారులు మరియు రాజకీయ నాయకులు సామాజిక సేవా కార్యకర్తలు వీరి కుటుంబాన్ని ఆదుకోవడానికి తమ వంతు సహాయాన్ని ఈ సహాయం అందితే గాని తమ్ముడు మరియు తల్లి జీవితం ముందుకు పోలేని పరిస్థితి ఇంత ఘోరమైన పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ మానవత్వంతో రాజకీయ నాయకులు అధికారులు మరియు సామాజిక సేవా కార్యకర్తలు తమ వంతు సహాయం అందించాలని యావత్తు గ్రామం మొత్తం శోక సముద్రమై నెలకొని ఉన్నది. దయచేసి మానవత్వం కలిగిన వ్యక్తులు సంస్థలు వ్యవస్థలు రాజకీయ నాయకులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అందించే వ్యవస్థలు తమ వంతు సాధ్యమైనంతవరకు అండగా ఏదైనా ఈ కుటుంబాన్ని ఆదుకొని చనిపోయిన నూతన యొక్క తమ్ముడు మరియు తల్లికి ఆత్మస్థైర్యం ఇస్తూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని యావత్తు గ్రామం కోరుకుంటున్నాను దయచేసి ఈ విషయాన్ని మరి ఒకసారి పరిశీలించి మీ ఆపన్న హస్తం కోసం నూతన్ అకాల మృతి పట్ల యావత్తు కుటుంబం రాజన్నపేట గ్రామం మొత్తం కుటుంబం కళ్ళల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు మృతుడు నూతన్ యొక్క కుటుంబ ఫోన్ పే నెంబర్-9347935703.

## చోరీలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-8చోరీలకుపాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేసినట్లు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం విలేకరులకు వెల్లడించారు. నగరంలో ఇటీవల వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక ఆటోలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా.. ఇటీవల నగరంలోని ట్రాన్స్ పోర్ట్ ఆఫీసులో చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. దీంతో వారి నుంచి చోరీ చేసిన రూ. 10.17 లక్షల నగదు, ఆటోను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించామని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి తెలిపారు.కేసులుపట్టుబడిన నలుగురు నిందితులపై ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 40కిపైగా కేసులు నమోదై ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. నగరంలోని అన్నీ పోలీస్ స్టేషన్లలో పాటు డిచ్ పల్లి, వర్ని, బోధన్, బాన్సువాడలలో కేసులు ఉన్నాయన్నారు. కేసు ఛేదనలో కృషి చేసిన సీఐ శ్రీనివాస్ రాజ్, మూడో టౌన్ ఎస్సై హరిబాబు, సీసీఎస్ సీఐ సురేశ్, రవీందర్, అబ్బులు, చమీంద్, సంగేష్, సిబ్బందిని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరు :బిజెపి



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి8.మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీల ఎన్నికల్లో గెలిపించిన యువత ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయం యువత , ఉపాధ్యాయుల విజయంగా అభివర్ణించారు. మోడీ పై రాష్ట్ర ప్రజల విశ్వాసం అలానే ఉన్నదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని , కాంగ్రెస్ పార్టీ నీ నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఎమ్మెల్సీ ఎన్నికలతో సుస్పష్టమైందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం తో కాంగ్రెస్ కంగు తిన్నదని, కాంగ్రెస్ చెప్పే మాయ మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని, ఆరు గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ పార్టీ విఫలమైందని,మీడియా ద్వారా మాట్లాడినారు.

## వెంకీ మంకీ కొత్త వెబ్ సిరీస్ ప్రారంభానికి,



మందమర్రి టౌన్ మార్చి09 (తెలంగాణ పత్రిక ) శనివారం రోజున జబర్దస్త్ ఖతార్నాక్ కామెడీ షో టీం లీడర్ వెంకీ మంకీ తన కొత్త వెబ్ సిరీస్ ని ప్రారంభించి ట్రైలర్ లాంచ్ చేయవలసిందిగా తన అభిమాన నాయకులు చిన్నప్పటి నుంచి తనను ప్రోత్సహిస్తూ వెంకీ మంకీ ఉన్నత మైన స్థానంలో ఉండాలి అని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ నన్ను అమితంగా ఆదరించే నా తండ్రి సమానులు నా గాడ్ ఫాదర్ మా అన్నా అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి పులా బొకే ఇచ్చి ట్రైలర్ లాంచ్ కి రావాలని ఆహ్వానించడం జరిగింది..

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత మెగా మహిళా వైద్య శిబిరం

హుజురాబాద్ మార్చి 08 (తెలంగాణ పత్రిక)సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జమ్మికుంట లో ఉచిత మెగా మహిళా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 300 పైగా మహిళల కు 3000/- రూపాయల విలువైన పరీక్షలు ఉచితంగా చేసి (హీమోగ్లోబిన్)పరీక్ష, షుగర్ పరీక్ష, బి పి, ఎముకల సాంద్రత పరీక్ష మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.ముషం ప్రణీత ఎంఎస్ గైనకాలజిస్ట్ గర్భిణీ స్త్రీలకు మరియు ఇతర మహిళలను పరీక్షించి సలహాలు సూచనలు చేశారు.డా. ఊడుగుల అనిత ఎంఎస్,జనరల్ %డ% లాపరోస్కోపిక్ సర్జన్ స్త్రీల యొక్క అనేక రకాల సమస్యలకు పరీక్షించి సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డా ముషం సురేష్ ఎంఎస్ ఎముకల వైద్య నిపుణులు, డా కిషోర్ కుమార్ ఎండి, ఛాతి వైద్య నిపుణులు, డా ఉ దుగుల సురేష్ ఎండి, జనరల్ ఫిజీషియన్%డ% క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయం లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చ్ 08 ( తెలంగాణ పత్రిక ):అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ విశ్వవిద్యాలయంలో యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కాంగ్రెస్ అలువాల కార్తీక్, గోవిందు శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వారి కుమార్తె డాక్టర్ నాయిని గోదా రెడ్డి విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల,అధ్యాపకులు,విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,ఎన్నో పోరాటాల ఫలితంగా నేడు మనం ఈ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. విద్యా,వైద్య రంగాల్లో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.మీరు చదువుతున్న కాకతీయ యూనివర్సిటీని జిల్లా ఎమ్మెల్యేలం అందరం కలిసికట్టుగా యూనివర్సిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా విద్యా రంగం బలోపేతం కావాలని ఆయనపిలుపునిచ్చారు . రాణిరుద్రమ ఏలిన మన జిల్లాలో వారి పోరాట పటిమను ప్రతిబింబించేలా ఆడపిల్లలు చదువుకోవాలని కోరారు.ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం హాస్టల్ డైరెక్టర్ రాజ్ కుమార్ , మెంబర్ చిర్ర రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జెల మల్లేష్, సురాసి కృష్ణ %ణతీ% తీగల ప్రేమ్ చందర్ సోల్తి కిరణ్ కుమార్ గౌడ్ మట్టెడ కుమార్ మహ్మద్ పాషా యువజన కాంగ్రెస్ నాయకులు సౌరం రాహుల్ వర్ధన్ నెమలి నితిన్, లేడీస్ హాస్టల్ డైరెక్టర్లు, విద్యార్థులు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మను మించిన ఆదర్శమూర్తి లేదు: ఎస్ టి యు



హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మార్చి 08, (తెలంగాణ పత్రిక) అమ్మను మించిన ఆదర్శ మూర్తి లేదని మహిళ త్యాగానికి, ప్రేమకు చిహ్నం అని ఎస్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వర రావు, బంధం వెంకటేశ్వర్లు అన్నారు. హుజూర్ నగర్ లో సూర్యాపేట జిల్లా ఎస్టియు కార్యవర్గ సమావేశ సందర్భంగా ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఎస్టియు రాష్ట్ర నాయకులు ఆర్ శ్రీనివాసరావు, కె వి సత్యనారాయణ మాట్లాడుతూ చరిత్రలో ఎందరో మాతృమూర్తులు శివాజీ లాంటి జాతి రత్నాలను దేశానికి అందించారని కొనియాడారు. ప్రభుత్వ విద్యా రంగంలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు వలిశెట్టి రాణి, పుల్లీబేగం, వెంకటరమణ, అనిత, పద్మ కుమారి, ఇందిర తదితరుల ను ఎస్ టి యు నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు అత్తి వెంకటేశ్వర్లు, కోటగిరి శివయ్య, కీత శ్రీనివాసరావు, పిట్టల నాగేశ్వరరావు, బూర వెంకటేశ్వర్లు, కర్నె వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి అంకిరెడ్డి, , నందిపాటి సైదులు,బిఆర్సి రెడ్డి, సురగాని లింగయ్య, తేరాల వెంకటేశ్వర్లు, వల్లపుదాసు మైసయ్య చేపూరి నరసింహారావు, పెండెం రాంబాబు, పాలూరి అంజయ్య, గోవిందయ్య, జయరాం తదితరులు పాల్గొన్నారు. పెండింగ్ బిల్లులు, బకాయి ఉన్న ఐదు డి ఏ లను వెంటనే చెల్లించాలని, వేతన సవరణ చేపట్టాలని సదస్సు డిమాండ్ చేసింది.

## ఘనంగా శ్రీ చైతన్యలో మహిళా దినోత్సవ వేడుకలు





వెల్గటూర్ మార్చి 08 (తెలంగాణ పత్రిక )జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులు వైస్ ప్రిన్సిపల్ ఏ. జ్యోతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ మహిళలు తమ బాధ్యతలతో కుటుంబ గౌరవం నూ కాపాడుకుంటూ బయట సమాజంలో తమ విధులను సమాజ శ్రేయస్సుకై నిర్వహిస్తూ భారతదేశం యొక్క జాతి సంస్కృతులను నిలబెడుతున్నారని తెలిపారు, ఈరోజు దేశం మొత్తం మహిళా చేతులో ఉంది అని తెలిపారు, స్త్రీలు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో వారిదే పై చేయగా ఉంటుందని తెలిపారు, దేశానికి మహిళా ఆర్థిక శాఖ మంత్రి కాక ప్రతి ఇంటికి కూడా ప్రతి మహిళ ఒక ఆర్థిక శాఖ మంత్రి లాగా, పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి. శహిద్దీన్, రాజేష్, వ్యాయామ ఉపాధ్యాయురాలు మమత, సమత స్రవంతి, శ్రావణి, జి . శిరీష, స్వప్న, సువర్ణ,కార్తిక, వి. శిరీష, సాహితి, నవ్య, అంజలి, అనూష, అండాలు, మంజు భార్గవి, రజిత, మల్లీశ్వరి, శ్రీలేఖ, వనజ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళ దినోత్సవం పురస్కరించుకొని



మందమర్రి టౌన్ మార్చి09 (తెలంగాణ పత్రిక)మందమరి) పోలీస్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్నటువంటి మహిళ కానిస్టేబుల్స్ మరియు హోంగార్డ్ లకు షలువల తో సత్కరించిన మందమరి సిఐ,ఎస్ఐ కానిస్టేబుల్ సౌజన్య కానిస్టేబుల్ అశ్విత హోంగార్డ్స్ ఉమా అలాగే పోలీస్ స్టేషన్ లో పనిచేసే జయమ్మ ను సత్కరించడం జరిగింది

## అమ్రాద్ తండాలో కత్తిపోట్ల కలకలం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి:-8మాక్లూర్ మండలం అమ్రాద్ కత్తిపోట్ల ఘటన కలకలం సృష్టించింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమ్రాద్ తండాలో జ్యోతిరామ్ దంపతులు రేషన్షాప్ నిర్వహిస్తున్నారు. అయితే విక్రమ్, పీర్సింగ్ అనే ఇద్దరు అన్నదమ్ములు తమకు బియ్యం పంపిణీ చేయడం లేదంటూ వారితో గొడవ పడ్డారు. దీంతో అక్కడే ఉన్న జ్యోతిరామ్, సోదరులు శ్రీనివాస్, రాజు నాయక్ అడ్డుకోగా ముగ్గురిపై విక్రమ్ దాడి చేసినట్లు తెలుస్తోంది. ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడగా.. క్షతగాత్రులను నగరంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నరేందర్ కుటుంబానికి అండగా ఉంటాం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు

హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి, మార్చి 08(తెలంగాణ పత్రిక)హుజూర్ నగర్ మండలం గోపాల పురం గ్రామానికి చెందిన నందిగామ నరేందర్ మఠంపల్లి మండలం భక్కమంతుల గూడెం స్టేజి దగ్గర 4వ తేది రాత్రి యాక్సిడెంట్లో మృతి చెందడం జరిగింది.నందిగామ నరేందర్ కుటుంబాన్ని శనివారం మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాణి శ్రీనివాస్ గౌడ్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి లు గోపాలపురం వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు గ్రామ కాంగ్రెస్ పార్టీ మరియు మాజీ సర్పంచ్ చీకురి అంజయ్య. ఐ ఎన్ టి యు సీ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య. మాజీ సర్పంచ్ సిద్దేల బిక్షం. శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ చీకురి రామయ్య. కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు మాజీ నెంబర్ మాసంపల్లి సైదులు. కాల్వ వేంకటేశ్వరావు (కరెంట్) కాంగ్రెస్ పార్టీ నాయకులు సులువా చంద్రశేఖర్, తేజావత్ రవి నాయక్, తేజావత్ సైదులు నాయక్, దగ్గుపాటి బాబురావు, కస్తాల సైదులు, చీకురి సతిష్ మాదాసు గోపి మాదాసు శశి, రేమిడాల నర్సింహారావు. నందిగామ సుందరయ్య. నందిగామ వేంకటి తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్ర విద్యాలయం లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



గంగాధర మార్చి 08 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం లక్ష్మీ దేవి పల్లి గ్రామంలోని నరేంద్ర విద్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. అనంతరం నరేంద్ర విద్యాలయం యాజమాన్యం గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ సమాజంలో ప్రతి మహిళ గౌరవ%శీ% ఉండేలా ఎదిగినప్పుడే మహిళ సాధికారత సాధ్యమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిళలకు గౌరవం పెరగాలనీ స్వయం శక్తితో మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఎంతో ఓర్పు సహనంతో ఉండేది ఒక మహిళ మాత్రమేనని అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ని మహిళా ఉపాద్యాయినిలు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చ్ 08 ( తెలంగాణ పత్రిక ):ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ వేడుకల్లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు పరిపాలన విభాగం మహిళా అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. మహిళా పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఉత్తమ అంగన్వాడి టీచర్‌ను సన్మానించిన కలెక్టర్



గంగాధర (తెలంగాణ పత్రిక మార్చి 8) : గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన చిప్ప పద్మఉత్తమ అంగన్వాడి టీచర్ గా ఎంపిక అయినందుకు మహిళా దినోత్సవ సందర్భంగా ఆమెకు శనివారం నాడు జిల్లా కలెక్టర్‌పమేల సత్పతి సన్మానం చేశారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితం స్త్రీ తోనే ప్రారంభమవుతుందని అలాంటి స్త్రీని ప్రతి ఒక్కరు గౌరవించాలనీ తెలిపారు. అలాగే మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ముందుండాలని కొనియాడారు. అనంతరం మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినో త్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నకిలీ మందు అమ్మారని ఫర్టిలైజర్ పై కేసు నమోదు చేసిన రైతు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 08)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజుపల్లి గ్రామానికి చెందిన ఎర్ర అనిల్ కుమార్, అను అతడు తన మక్క చేనుకు టర్మినేటర్ అనే మందు కావాలనివెంకట్రావుపల్లి గ్రామ శివారులో గల హెచ్ టి అర్ కిషణ్‌గ్రీమాల్ ఫర్టిలైజర్ షాపు నందు అడుగగా దానికంటే మంచి మందు నా వద్ద ఉన్నదని కేంబౌయ్ జి అర్ 4కేజీ అను మందు ఇచ్చి మంచిగా పని చేస్తుందని వాడమని చెప్పగా రైతు ఆట్టి మందు తీసుకువెళ్లి తన మక్క చేనుకు వేయగా మక్క చేను మొత్తం ఎండిపోయిందని రైతు షాపు యజమాని అయిన కొండ శ్యామ్,మరియు షాపు పైన మరియు నకిలీ మందు ఇచ్చిన కంపెనీ పైన మరియు చేను చూడడానికి వచ్చిన గట్టయ్య, అను వ్యక్తిపై దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు ఎస్ ఐ పృథ్విదర్ గుడ్ తెలిపారు.



# సామాజిక వర్గ మధ్యవర్తిత్వంతో వైరుధ్యాలను పరిష్కరించుకోవచ్చు

- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్
- హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రారంభోత్సవం
- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె. లక్ష్మణ్, తదితరులు





హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చ్ 08 ( తెలంగాణ పత్రిక ): హనుమకొండ: సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ విభేదాలు, వైరుధ్యాలను ప్రారంభ దశలోనేపరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతిని కొనసాగించుకోవచ్చునని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో జాతీయలోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రమేష్ బాబు, విబి నిర్మలా గీతాంబ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టంపై రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ప్రసంగిస్తూ చిన్న చిన్న తగదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు. పూర్వపు రోజులలో సామాజిక వర్గ పెద్దల సమక్షంలోనే సమూహాల మధ్య నెలకొన్న విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించుకునే వారని పేర్కొన్నారు. సమాజంలో చిన్నచిన్న సమస్యలు తలెత్తిన కోర్టులను, పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారని, అలాంటివి కింది స్థాయిలోనే పరిష్కరించుకుంటే మేలు అని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో కేసులను, తగాదాలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఆ రాష్ట్రంలోని మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా వైరుధ్యాల పరిష్కారానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. తమ చుట్టూ ఉన్న సమూహాలలో ఔత్సాహికులు సామాజిక వర్గ మధ్యవర్తిత్వం వాలంటీ ర్లుగా సేవలు అందించేందుకు ముందుకు రావాలన్నారు. శనివారం కాళోజీ కళాక్షేత్రం హనుమకొండ లో జరిగిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ పై అవగాహన కార్యక్రమంలో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ హాజరై మాట్లాడుతూ "కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోదయోగ్యమైన రీతిలో వివాదాన్ని పరిష్కరించుకోవడానికి వీలుంటుంది. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లాలో ప్రతి గ్రామాలలో అమలు చేయబడుతుంది. దీనిద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆశిస్తున్నాం. సామూహిక మధ్యవర్తిత్వ కేంద్ర మధ్యవర్తులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా పక్షపాత వైఖరి చూపించకుండా న్యాయబద్ధంగా వివాదాలను పరిష్కరిస్తారు అని తెలిపారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా పనిచేయుటకు వరంగల్ జిల్లా నుండి అన్ని కులాల పెద్దలు, అనుభవస్తులు అధిక సంఖ్యలో ఇంట్రస్ట్ చూపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు, మెంబర్ సెక్రెటరీ సి.హెచ్. పంచాక్షరి, వరంగల్, హనుమకొండ, ములుగు, జనగాం, మహబూబాబాద్, జయ శంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, డాక్టర్ దివాకర టియస్, రిజ్వానా భాష షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, సూపరిం డెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామనాధ్ కేకన్, కిరణ్ ఖారే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి.జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, బార్ కౌన్సిల్ మెంబర్ సిరికొండ సంజీవరావు, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేసిన అందరికీ అభినందనలు:అఖిల్ మహాజన్ ఐపీఎస్

### అఖిల్ మహాజన్ ఐపీఎస్., ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా పోలీస్ అధికారులు,సిబ్బంది





సిరిసిల్ల, మార్చి 08,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పిగా విధులు నిర్వహించిన అఖిల్ మహాజన్ ఐపీఎస్ బదిలీ పై ఆదిలాబాద్ జిల్లాకు వెళ్తున్న సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ గిటే మహేష్ బాబాసాహెబ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు పరేడ్ లో ఎస్పి పోలీస్ అధికారులు ,సిబ్బంది పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజా శాంతి కోసం రాజీపడకుండా తనతో పాటు అంకితభావంతో సమిష్టిగా కృషి చేసినందుకు పేరు పేరునా హెూం గార్డ్ ఆఫీసర్స్ నుండి ఉన్నత అధికారుల వరకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.. ఎన్నికల సమయంలో ఎలాంటి చిన్న అవాంఛనియ సంఘటనలు జరగకుండా, గొడవలు లేకుండా ప్రశాంతవాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా విధులు నిర్వహించిన అందరికీ అభినందనలు తెలిపారు.ప్రజలు సుఖశాంతులతో ఉండేందుకు తన వంతు పూర్తి స్థాయిలో బాధ్యత నిర్వహించానని అన్నారు. గడిచిన రెండు సంవత్సరాలు జిల్లాలో పని చేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవం తంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారని, పోలీస్ అధికారులు సిబ్బంది రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.ఈ వీడ్కోలు కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశం ఆశయ సాధనకై... యువత ఉద్యమించాలి.!

### - సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

చేర్యాల, మార్చి 08 (తెలంగాణ పత్రిక): కార్మిక వర్గ దృక్పథం కలిగిన రాళ్ళబండి వెంకటేశం ఆశయ సాధన కోసం యువత ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. శనివారం సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ రాళ్ల బండి వెంకటేశం పదవ వర్ధంతి సభలో పాల్గొని ఆయన మాట్లాడుతూ చేర్యాల కొమురవెల్లి మద్దూరు దూల్మిట్ట మండలాలలో అన్ని గ్రామాలలో సిఐటియు జెండా ఎగరవేయడానికి అన్ని గ్రామాలలో హమాలి రంగ కార్మికులను ఏకతాటిపైకి తీసుకువచ్చి కార్మికుల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి రాళ్ల బండి వెంకటేశం అని... ఆయన స్ఫూర్తితో నేడు మన సిఐటియు సంఘాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సిపిఎం మల్లారెడ్డి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. చేర్యాల పట్టణంతోపాటు అనేక గ్రామాలలో సిఐటియు సంఘాన్ని ఏర్పాటు చేసి హామాలి రంగ కార్మికుల రేట్ల విషయంలో యాజమాన్యంతో కొట్లాడి రేట్లు పెంచిన ఘనత వెంకటేశంకే దక్కుతుందన్నారు. ఆయన లేని లోటు నేడు తీర్చలేనిదని.. కార్మిక వర్గానికే కాకుండా సిపిఎం పార్టీకే తీరంలోటని ఆయన అన్నారు. కామ్రేడ్ రాళ్ళబండి వెంకటేశం కుటుంబం అంతా కూడా తను చూపిన మార్గంలోనే ప్రజా సమస్యల పరిష్కారమే కోసం నిరంతరం సిపిఎంలోనే కొనసాగుతూ ఎన్ని ఇబ్బందులు వచ్చిన వాటిని అధిగమిస్తూనే నిక్కచ్చిగా ప్రజల కోసం వారి కుటుంబం పార్టీ కోసం పని చేస్తుందన్నారు. నేటి యువత కూడా బూర్జువా పార్టీల కోసం కాకుండా నిక్కచ్చిగా ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సిపిఎం వైపు నిలబడాలని... అప్పుడు మాత్రమే గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని



చెప్పారు. నేటి యువత సిపిఎం తరపున ప్రశ్నించే గొంతుకలుగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగర వెంకట మావో, వెంకటేశం గారి కుమారులు సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, శాఖా కార్యదర్శి రాళ్ల బండి భాస్కర్, నాయకులు రాళ్ల బడి చందు, చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు పోలోజు శ్రీహరి, శాఖా కార్యదర్శులు ఇప్పకాయల శోభ, బోయిని మల్లేశం, ముత్యాల ప్రభాకర్, మీరు గోజు సత్యనారాయణ, ఎర్రబోసు అశోక్, మంచాల నారాయణ గుప్త, బొంగుని భాస్కర్, దొనకాల కనకలక్ష్మి, కే కనకమ్మ, ఎండి నూర్ బి, కొంగర శ్రీధర్, ఎం.ప్రవీణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



కొండపాక, మార్చి 08, (తెలంగాణ పత్రిక):అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సాయికృప ఇంగ్లీష్ మీడియం విద్యాలయంలో విద్యార్థుల తల్లిదండ్రులందరూ వందలాది మంది హాజరై శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల ఆటలు పాటలతో విద్యార్థులను ఆనందింప చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వనజ, దుద్దెడ మాజీ సర్పంచ్ ఆరేపల్లి మహాదేవ్ కొండపాక మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పార్టీ నూనె కుమార్ యాదవ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, సందీప్ చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ మంచాల సందీప్, స్త్రీల వైద్య నిపుణురాల డాక్టర్ మైత్రి, డాక్టర్ లావణ్య, సబితా పాఠశాల అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ పంజా రమేష్ యాదవ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ ఆకస్మిక మృతి

### - అంత్యక్రియలకు రూ.5వేల ఆర్థిక సాయం అందించిన హరీశ్ రావు

నంగునూరు, మార్చి 8 (తెలంగాణ పత్రిక):సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయపల్లి పంచాయతి పరిధిలోని భాష గూడెం కు చెందిన జంగిటి మల్లయ్య(55) శుక్రవారం సాయంత్రం ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు. జంగిటి మల్లయ్య ఆటో నడిపి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ప్రతిరోజు తిమ్మాయి పల్లి నుంచి నర్మెట ఉన్నత ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులను తన ఆటోలో తీసుకెళ్లేవాడు. దీనిలో భాగంగానే శనివారం సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తర్వాత విద్యార్థులను తీసుకువచ్చేందుకు ఆటోతో నర్మెటకు వెళ్లి పాఠశాల వద్ద విద్యార్థుల కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ క్రమంలో అకస్మాత్తుగా గుండెపోటుతో అక్కడికక్కడే నర్మెట గ్రామంలో చనిపోయాడు. దీంతో మల్లయ్య భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలు భాగ్యలక్ష్మి, రేణుక కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీలో సీనియర్ కార్యకర్త అయిన జంగిటి మల్లయ్య చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీశ్ రావు రూ. 5వేల తక్షణ ఆర్థిక సాయం చేశారు. ఈ డబ్బులను తిమ్మాయిపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు మల్లయ్య కుటుంబ సభ్యులకు శనివారం అందించారు.



## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను జెసిపి ని పట్టుకున్న పోలీసులు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 08) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం తేది 8/3/2025 రోజున పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో మర్లపేట గ్రామం వైపు పెట్రోలింగ్ డ్యూటీ లో వెళ్లగా మర్లపేట గ్రామ శివారులో అక్రమంగా ఒక జెసిబి మరియు మూడు ట్రాక్టర్లతో ఎనిమిది మంది విలాసాగర్ గ్రామానికి చెందినవారు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా వారిని పట్టుకొని ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ యజమానులను మరియు ట్రాక్టర్లను మరియు జెసిబి నీ అట్టి జెసిబి డ్రైవర్ను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడమైనది ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ పృథ్వీదర్ గౌడ్ తెలిపినారు

## ఇంటికి దీపం.. కంటికి రూపం. మహిళల స్ఫూర్తి దేశానికే ఆదర్శం.



కుకునూరుపల్లి, మార్చి 08,(తెలంగాణ పత్రిక):ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కుకునూరుపల్లి మండల కేంద్రంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 100మంది మహిళలకు చేశారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, అంగన్వాడీ టీచర్లకు, పలువురు గ్రామ మహిళలకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాచం నవీన్ కుమార్, ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాండు రంగం, శ్రీనివాస్, వాసవి క్లబ్ మహిళా అధ్యక్షురాలు స్రవంతి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నంగునూరు, మార్చి 8 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన కోల నర్సింలు గౌడ్, మహేశ్వరి దంపతులు తమ కుమార్తె వివాహ పత్రికలను బంధువులకు ఇచ్చేందుకు వెళుతుండగా మోటార్ సైకిల్ పై నుండి మహేశ్వరి ప్రమాదవశాత్తు కింద పడటంతో మృతి చెందింది. నర్సింలు గౌడ్ బాల్య మిత్రులు లక్కపల్లి నర్సింలు, అప్పీసు నర్సింలు, దేవులపల్లి భూమయ్య, బాల రాజు, రాగీరు రవీందర్, మల్లేశం కలసి శనివారం రూ.14 వేల ఆర్థిక సాయం అందచేశారు. కుటుంబానికి అండగా ఉంటామని నర్సింలు గౌడ్ కు భరోసా ఇచ్చారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ నర్సింలు

రాయికోడ్ మార్చ్ 08 (తెలంగాణ పత్రిక) : రాయికోడ్ మండలం పరిధిలోని శంషుద్దీన్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో యంలో తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ నర్సింలు ఆద్వర్యంలో కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి ఆని పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ఆర్థిక శక్తిగా ఎదగాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తుందని తెలిపారు. మహిళా సంఘాలు అంటే స్వయం ఉపాధి కాదని పది మందికి ఉపాధిని కల్పించే శక్తిగా ఎదగడం కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని, వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళను మహాలక్ష్మిగా గౌరవిస్తూ మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్ అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రియాంక ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# సముద్ర లింగాపురంలో మహిళ దినోత్సవ వేడుకలు

## మహిళలకు ఘనంగా సన్మానం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 8 : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో శనివారం రోజున అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని విఒ సంఘ భవనంలో నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురెల్లి రామచంద్రం, పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర కిషన్ గౌడ్, మాజీ సర్పంచ్ పూజం భూమరాజు, మాజీ ఎంపీటీసీ పర్శరాములు ఎర్ర వేణు, బుల్లి మల్లేశం, విజయ్ మరియు గ్రామ మహిళా సంఘాల లీడర్లు పాల్గొన్నారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు విద్యా వంతులై,చైతన్యం చెందాల్సిన అవసరం ఆసన్నమైంది ప్రభుత్వాలు మారిన మహిళలపై జరుగుతున్న హత్యలు,కిడ్నప్ లు,సామూహిక అత్యాచాలు,వరకట్న చావులు,సహాచరుల,పై అధికారుల వెదింపులు,కిచక గురువుల లైంగిక హింసలు, వైద్యుల అరాచకాలు,దోపిడి దొంగల విభత్సవాలు,మత్తులో కామాంధులు అవిద్యాపరుల పాశవిక సంఘటనలు,విద్యాలయాల్లో ర్యాగింగులు,చీటింగ్ లు,వన్ సైడ్ లవ్వులు,యాసిడ్ దాడులు,ప్రేమోన్మాదులు హత్యలు,బాల్య వివాహాలు, గర్భంలో ఆడ శిశు హత్యలు,గృహ హింసలు,రాజకీయంగా అణిచివేతలు మొదలైన ఎన్నో సమస్యలు నేటికి మహిళలకు నిత్యం ఎదో ఒక దగ్గర జరుగుతున్న వార్తలు మనము రోజు వింటున్నాం అన్ని రంగాల్లో సమానమని చెప్పకుంటున్నప్పటికి ఇన్ని సమస్యలకు నిత్యం బలౌతు, మహిళలు మాత్రం పట్టపగలు ఒంటరిగా తిరిగే పరిస్థితి కరువైంది,కనుక మహిళలు చైతన్య వంతులు కావలసిన అవసరం ఉన్నది మహిళలు సంఘటితంగా తయారైతే సాదించలేనిది ఏమి లేదు,సావిత్రి భాయి పూలే,భీమబాయి జాన్సీ లక్ష్మీబాయి రాణిరుద్రమదేవి,సమ్మక్క,సారలమ్మ, పూలన్ దేవి,,సాకలి. ఐలమ్మ,ఎందరో అమరులైన వీరనారిమణులు ,అన్యాయా న్ని ఎదిరించి చరిత్రలో నిలిచిపోయారు,వారి స్ఫూర్తితో సమస్యల సాధన కోసం మహిళ ఉద్యమాలు ప్రజాస్వామ్య పద్దతిలో నిర్మించుకొని పోరాడాలి,పోరాడితే పోయేది ఏమి లేదు మహిళల సమస్యలు తప్ప, ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా పగణించి దోషులకు కఠిన శిక్షలు అమలు చేయాలి, జన సమూహాల, కూడలిలా,మార్కెట్ లల్లో, బాస్ స్టాండు, రైల్వే స్టేషన్లో, సినిమా హాల్లో,హెూటల్లో, బ్యాంకుల్లో,విద్యాల యాల్లోమొదలైన అనేక ఇతర జన సంచార ప్రాంతాల్లో నిఘాను పెట్టి సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తు రక్షణ టీములను పటిష్టంగా ఏర్పాటు చేయాలి,పాఠశాల స్థాయి నుండి సాటి మహిళలపై ఒక సద్భవన కలుగు విదంగా విద్యాబోధనలో ఒక అంశంను పెడుతూ,అలాగే ఇంట్లో తల్లిదండ్రులు బిడ్డల సంరక్షణలో పెంపకంలో తప్పొప్పులు, వావి వరుసలు పాటిస్తూ, పరాయి స్త్రీలను గౌరవించాలనే సత్ప్రవర్తన తో కూడిన ఆలోచన విదానంను అలవర్చాలన్నారు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలు వడ్డీలేని ఋణాలు, ఉచిత200 యూనిట్ల గృహానికి కరంటు, ఉచిత బస్ ప్రయాణం, 500రూ:లకే వంట గ్యాస్,ఈ రోజు మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్ టీసి కార్పొరేషన్ లలో పెట్టి లాభాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందే విధానంగా పథకంను ఈరోజు మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభించడం జరిగింది ఇంకా అనేక సంక్షేమ పథకాలు అమలు కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది ఈ సందర్భంగా గ్రామంలో మహిళ ఉద్యోగులను,మహిళా విఓ సంఘాల లీడర్ల







ను,అంగన్వాడీ టిచర్లను,ఆయాలను,ఆశ వర్కర్లను, పోస్టు బిపియం ను,వి ఆర్ ఏ లను,గ్రామ పంచాయతీ సిబ్బందిని,రేషన్ డీలర్ల ను,వివిధ సంఘాల బాధ్యతల్లో పనిచేస్తున్న మహిళలను ఈ రోజు సత్కారించుకోవడం గర్వకారణమని ఈ సందర్భంగా వారు సంతోషాన్ని వ్యక్తపరిచారు

# ఆమనగల్లు జాతరకు ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ , పోలీస్ అధికారులకు ఆహ్వానం

**- జాతరకు వచ్చే భక్తులకు అన్ని వస్తువులు కల్పించాలి... ఎమ్మెల్యే**

**- జాతర నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి-సబ్ కలెక్టర్ నారాయణ అమిత్**

**- ప్రశాంత వాతావరణంలో జాతర మహెూత్సవాలకు భద్రత కల్పిస్తాం... పోలీస్ అధికారులు**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 08:మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బత్తుల లక్ష్మారెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఎస్పీ కే రాజశేఖర్ రాజు, రూరల్ సీఐ వీరబాబు ను ఆమనగల్లు దేవాలయం చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులు కలిసి మార్చి 12వ తేదీ నుండి ప్రారంభమయ్యే శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతరకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు.జాతర ను విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులను ఆదేశించారని కోరారు.సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, పోలీసు అధికారులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వేసవికాలం కావడంతో త్రాగునీరు కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని,భక్తులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.బ్రహ్మోత్సవాల నిర్వహణపై నిరంతరం డిఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు,సిబ్బంది నిరంతరం పర్యవేక్షణలో ఉండాలన్నారు. అనంతరం దేవస్థానం ఆవరణలో చేపడుతున్న ఏర్పాట్లను చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అమనగల్లు తాజా మాజీ సర్పంచ్ సలహాదారుడు వలంపట్ల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేక మాణిక్యం, మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు, వల్లంపట్ల అబ్రహం, పేరుమాళ్ల కవిరాజు,మాజీ వార్డ్ నెంబర్ మెరుగు జానీ



పెరుమాళ్ల రమేష్ ముండ్ల కళ్యాణ్. దేవాలయ ధర్మకర్తలు పెరుమాళ్ల జోజి,అవిరెండ్ల సతీష్. వల్లంపట్ల కోటయ్య తక్కెళ్లపేల్లి లింగయ్య మెరుగు దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ లేనిదే ప్రపంచ మనుగడలేదు

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్

హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి,మార్చి 08(తెలంగాణ పత్రిక): హుజూర్నగర్ టౌన్ హాల్, ఎన్ డి అర్ పాఠశాల నందు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హుజూర్నగర్ టౌన్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని దృఢ నిశ్చయంతో ప్రత్యేక ప్రిపరేషన్ అవుతున్న మహిళ సోదరీమణుల సమక్షంలో మరియు పాఠశాలలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పాత్ర కి ప్రత్యేక స్థానం ఉందని స్త్రీ లేనిదే ప్రపంచ మనుగడా సాధ్యం కాదని మానవ జీవితంలో ప్రతి ఒక్కరూ స్త్రీకి తగిన గుర్తింపు ఇచ్చి గౌరవించటం మన ధర్మమని అన్నారు. ఎన్ డి ఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ప్రతి ఒక్క మహిళ సమాజాభివృద్ధికి తమ వంతు పాత్రను పోషిస్తున్నారని వంటింటి నుంచి విమానం నడిపే పైలెట్ దాకా దేశాన్ని



నడిపే ప్రధానమంత్రిగా దేశానికి సరిహద్దు కాసే సైనికులు దాకా సమాజాభివృద్ధికి తోడ్పడటం గర్వకారణమని అంటూ ప్రతి ఒక్కరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గంజి శివ ఎడవల్లి వీరబాబు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**-ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**



మంచాల మార్చ్ 08 (తెలంగాణ పత్రిక):-మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో గ్రామ పంచాయతి మహిళ సిబ్బందిని సన్మానించి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించి ముందుండాలి అన్నారు.మహిళలకు సమాజంలో అత్యున్నత గౌరవ మర్యాదలు ఇచ్చినప్పుడే అసలైన సమాజాభివృద్ధి జరిగినట్టు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి వాళ్ల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ సభ్యులు సాతిరి ఎల్లేశ్,మాజీ సర్పంచ్ అనంగళ్ల యాదయ్య,మాజి ఎంపిటిసి సభ్యులు కావలి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బుట్టి కృష్ణ,గుడ్డిమల్ల చంద్రయ్య,నూకం బాలరాజు,వస్పరి కుమార్,పాండాల శ్రీనివాస్,బత్తుల రవీందర్,ఉదావత్ మత్రు నాయక్,గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బంగారు నర్సింలు



నంగునూరు, మార్చి 8 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షుడిగా బంగారు నర్సింలు, ఉపాధ్యక్షుడిగా ఆదిమూలం మైసయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల ధ్రువపత్రాలను టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తప్పేట శంకర్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో ఎన్నుకున్న కార్యకర్తలకు, ఎన్నికల ధ్రువపత్రాలను అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలకల రాజిరెడ్డి, బొల్లు సంజీవ్, పంగ రాజశేఖర్ రెడ్డి, కరెడ్ల వెంకట్ రెడ్డి, చేర్యాల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



తుర్కపల్లి, మార్చ్ 8 (తెలంగాణ పత్రిక )తురకపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని శ్రీ విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ దశరథ కౌసల్య, డైరెక్టర్ ప్రతిభ, ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, ప్రసన్న, విజయలక్ష్మి, శైలజ, లావణ్య, శిరీష, రాజేశ్వరి, జకియా, కల్పన, ఉమారాణి, రాజశ్రీ ,రంజన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## డిపోలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుక

నర్సంపేట మార్చి 08 (తెలంగాణ పత్రిక) ఆర్టీసీ నర్సంపేట డిపోలో మహిళా ఉద్యోగులు అందరితో కలిసి డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ ఆటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సువర్ణ , బాల వికాస సంస్థ ప్రతినిధులు, రెగ్యులర్ గా బస్సులో ప్రయాణం చేసే మహిళా ప్రయాణికులు రమ్య, కమల బాయ్ తో కలిసి మహిళా ఉద్యోగులు అందరు కలిసి కేక్ కట్టింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఆటల పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , ఎం. ఎఫ్ ప్రభాకర్ , సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



తుర్కపల్లి, మార్చ్ 8 (తెలంగాణ పత్రిక )తురకపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని శ్రీ విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ దశరథ కౌసల్య, డైరెక్టర్ ప్రతిభ, ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, ప్రసన్న, విజయలక్ష్మి, శైలజ, లావణ్య, శిరీష, రాజేశ్వరి, జకియా, కల్పన, ఉమారాణి, రాజశ్రీ ,రంజన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ విద్యార్థిని



నర్సంపేట మార్చి 08 (తెలంగాణ పత్రిక)దుగ్గొండి మండల పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ లో 2024 నవంబర్లో నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ నందు జెడ్ పి హెచ్ ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుగ్గొండి విద్యార్థిని బట్టు నవ్యశ్రీ ఎంపిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు ఏ రామస్వామి ఆధ్వర్యంలో విద్యార్థినినీ అభినందించడం జరిగింది. ఇలాంటి స్కాలర్షిప్లు ఎన్నో విద్యార్థులంతా కూడా సాధించాలని తెలియజేయడం జరిగింది.

## ఉపాధి హామీ పనుల వద్ద మహిళా దినోత్సవ వేడుకలు



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 8:కథలాపూర్ మండలం తండ్రియాలలో ఉపాధి హామీ పనుల వద్ద శనివారం మహిళా కూలీలు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు సమాజంలో మహిళల పాత్ర పై అధికారులు నాయకులు కొనియాడారు మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు వివరించారు కేకు కట్ చేసి కూలీలకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవీందర్, కారోబార్ సాగర్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

## 6 లీటర్ల నాటు సారా ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ శాఖ



నర్సంపేట మార్చి 08 (తెలంగాణ పత్రిక) నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల నర్సంపేట పట్టణం మాదన్నపేట రోడ్డులో ఎక్సైజ్ అధికారులు వాహన తనిఖీలను చేపట్టగా నర్సంపేట మండలం బుచ్చి నాయక్ తండ గ్రామానికి చెందిన అజ్మీర చందు తండ్రి రామోజీ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై నాటు సారాను రవాణా చేస్తున్నట్లు గుర్తించి అతని వద్ద నుండి ఆరు లీటర్ల నాటసారాను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ తనిఖీలలో సీఐ నరేష్ రెడ్డి, సిబ్బంది లింగేశ్వర్, సురేందర్, నాగరాజు, రంజిత్, దిలీప్, హైమద్ పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మంచాల మార్చ్ 08 (తెలంగాణ పత్రిక):-మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో గ్రామ పంచాయతి మహిళ సిబ్బందిని సన్మానించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించి ముందుండాలి అన్నారు. మహిళలకు సమాజంలో అత్యున్నత గౌరవ మర్యాదలు ఇచ్చినప్పుడే అసలైన సమాజాభివృద్ధి జరిగినట్టు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి వాళ్ల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ సభ్యులు సాతిరి ఎల్లేశ్, మాజీ సర్పంచ్ అనంగళ్ల యాదయ్య, మాజి ఎంపిటిసి సభ్యులు కావలి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుట్టి కృష్ణ, గుడ్డిమల్ల చంద్రయ్య, నూకం బాలరాజు, వస్పరి కుమార్, పాండాల శ్రీనివాస్, బత్తుల రవీందర్, ఉదావత్ మత్రు నాయక్, గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆశీర్వాదాలతో వాల్ పోస్టర్, ప్రచార వాహనాలు ప్రారంభం

### మార్చి 12 నుంచి శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు

### జాతరను విజయవంతం చేయండి దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 8:మార్చి 12నుంచి 14వరకు వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాల సందర్భంగా ప్రతి ఏడాది హెూలీ పండగ ముందు కు మూడు రోజుల నుండి జాతర కార్యక్రమం ప్రారంభమవుతుందని దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం రామలింగేశ్వర స్వామి టెంపుల్ ప్రాంగణంలో జాతరకు సంబంధించి వాల్ పోస్టర్లు, ప్రచార రథాలు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం నుండి ఆమనగల్లు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నాలుగు రోజుల పాటు జరిగే జాతర కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి దాదాపు 20 వేల మందికి పైగా నల్లగొండ,సూర్యాపేట జిల్లాలనుండి భక్తులు పాల్గొంటారని తెలిపారు. జాతర సందర్భంగా రాష్ట్రస్థాయి పురుషుల కబడ్డీ పోటీలు,ఎడ్ల పందాలుఎడ్ల పందాలు, ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి మహిళా కోలాటం,డప్పు ప్రదర్శన, క్యారమ్,చెస్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 12 న స్వామివారి గణపతి పూజ రుద్రభిషేకం,13 న స్వామి అమ్మవార్లను పెళ్లి కుమార్ని పెళ్లి కూతుర్ని చేయుట. స్వామి వార్ల కళ్యాణం, అగ్నిగుండాలు, భద్రకాళి అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. ఊరేగింపు కార్యక్రమం,జబర్దస్త్ బృందం టీమ్ ఆది,శాంతి స్వరూప్ సింగర్లచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టిసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, మేక మాణిక్యం,వల్లంపట్ల అబ్రహం,ఉప సర్పంచ్ కుల సైదులు, వార్డ్ నెంబర్లు మాజీ మెరుగు జానీ,పటేల్ వెంకన్న,పెరుమాళ్ళ రమేష్,బంటు సైదులు, ముండ్ల కళ్యాణ్. నార్ల అజయ్, ముండ్ల గంగయ్య, గోపాల్,కోల మల్లయ్య, నర్సయ్య, కోటయ్య, ఎల్. సైదులు,వీరేందర్,మిర్యాల వెంకటేశ్వర్లు,అమృతయ్య దేవాలయ కమిటీ సభ్యులు పేరుమాళ్ల జోజి,విక్రం, సతీష్,యుగంధర్, గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ యూత్ కప్ విజేతగా తుమ్మలచెరువు

### విజేతలకు బహుమతులు అందజేసిన....రేగా కాంతారావు

పినపాక, మార్చి 8(తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం వెంకటాపురం గ్రామపంచాయతీలో ఆదర్శ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి బహుమతి తుమ్మలచెరువు,రెండవ బహుమతి వెంకటాపురం,మూడవ బహుమతి వెంకటాపురం ఎ జట్లు విజయం సాధించడంతో షీల్డ్ ను అందజేసి అభినందనలు తెలియజేసిన.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్,తుమ్మలచెరువు మాజీ ఎంపీటీసీ తాటి పూజిత,వెంకటాపురం మాజీ సర్పంచ్ మడకం సాదు,కోరేం రామారావు,బొర్రా శ్రీను,తాటి ఈశ్వర్,తాటి వెంకటేశ్వర్లు,సోయం కృష్ణమూర్తి,తాటి నాగేశ్వరరావు,కోండ్రు రాజు తదితర యువజన నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.



### మేచరాజు పల్లి లో విషాదం..

# ఎస్సారెస్పి కాలువలో పడిన కారు

### తండ్రి ప్రవీణ్ కూతురు కుమారుడు మృతి



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు మార్చి 8: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజు పల్లి గ్రామానికి చెందిన సోమవారం సారంగం కుటుంబానికి చెందిన ముగ్గురు తండ్రి ప్రవీణ్ కూతురు కుమారుడు ఎస్సారెస్పీ కాల్వలో కారుపడి మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా సంఘం మండలం తీగరాజు పల్లి వద్ద చోటు చేసుకుంది. స్థానికులు మృతుని భార్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మేషరాశి పల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ (35) తన భార్య కృష్ణవేణి, కూతురు హర్షిని, కుమారుడు తో సహా నలుగురు హనుమకొండ నుంచి తన సొంత గ్రామం మేచరాజుపల్లికి శనివారం కారులో వస్తున్నారు. తీగరాజు పల్లి దాటిన తర్వాత చాతిలో నొప్పి వస్తుందని ప్రవీణ్ తన భార్యకు తెలపడంతో ఆమె వెంటనే హన్మకొండకు వెళ్దామని చెప్పింది. దీంతో ఆయన కారు వెనుకకు మళ్ళించి వెళ్తున్న క్రమంలో ఒక్కసారిగా కారు స్పీడ్ పెరిగి కాలువలో పడిపోయింది. కృష్ణవేణి డోర్ తీసి కాలువ నీళ్ల నుంచి బయటికి వస్తున్న క్రమంలో అక్కడే ఉన్న కొందరు తాడు సహాయంతో ఆమెను,కుమారుణ్ణి బయటికి తీశారు కుమారుడు అప్పటికే మృతి చెందాడు. ప్రవీణ్ తో పాటు కూతురు హర్షిని కారులోనే నీటి ఉధృతి మూలంగా కొట్టుకపోయారు. అధికారుల ఆదేశాలతో కాలువ నీటిని తగ్గించి పోలీసులు స్థానికులు విగత జీవులైన ప్రవీణ్, చిన్నారి హర్షిని, కారును బయటకు తీసుకువచ్చారు. కాగా ప్రవీణ్ ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ ఉద్యోగం చేస్తున్నారు. గ్రామంలో అందరితో కలివిడిగా ఉ ండే వీరు అకస్మాత్తుగా కాలువలో పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కన్ను మూయడంతో మేచరాజపల్లిలో తీవ్ర విషాదం నెలకొంది.



## మహిళల హక్కులను సాధించుకునే వరకు పోరాడుతాం



రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 08. తెలంగాణ పత్రిక..శంషాబాద్ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మధ్యాహ్నం భోజనం కార్మిక మహిళలు జరుపుకున్నారుఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు సావిత్రి అధ్యక్షత వహించారు

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అగైత్యాలను ఎదుర్కోవడానికి మహిళలందరూ ఏకం కావాలని అదే రకంగా మహిళల హక్కులను సాధించుకునే వరకు పోరాటం చేయాలని ఆమె సూచించారు అదే రకంగా మహిళలపై లైంగిక దాడులు మహిళలను వేధించడం లాంటి విషయాలపై ముఖ్యంగా మహిళ లందరూ పోరాడాలని అన్నార ప్రతి కంపెనీలో గాని ప్రతి ప్రభుత్వ రంగం లో గానీ పనిచేస్తున్న మహిళలకు రక్షణ లేదు ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం పురుషులతో సమానంగా అదే పనికి సమాన వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం మహిళలపై చిన్నచూపు చూస్తుందని అన్నారు. మహిళలను అన్ని పనులలో అన్ని రంగాలలో పనిచేస్తున్న గాని ఈ సమాజంలో సగభాగం కంటే ఎక్కువ దేశాభివృద్ధిలో తోడ్పడుతున్న మాకు ఎల్లప్పుడూ అన్యాయం జరుగుతూనే వస్తుందని అన్నారు ఇలాంటి అన్యాయాలు ఎదురుకోవడానికి ఎలాంటి పోరాటానికైనా మహిళలు అంతా కలిసి కట్టుగా ఉండి పోరాడుతామని అన్నారు ఈ కార్యక్రమంల మహిళలపై గౌరవంతో వారిని శాలువాతో సత్కరించడానికి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నీరటి మల్లేష్ మరియు శంషాబాద్ మండలం ప్రజాసంఘాల కన్వీనర్ కేవై ప్రణయ్ మధ్యాహ్న భోజనం మండల అధ్యక్షుడు గణేష్ రాజు నాయకులు వచ్చే సత్కరించారు. జయమ్మ భారతమ్మ తదితర మధ్యాహ్న భోజన శ్రామిక మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తెలంగాణ సిఖ్ సొసైటీ సేవలు ప్రశంసనీయం: కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-8 తెలంగాణ సిఖ్ సొసైటీ ద్వారా అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించారు. తెలంగాణ సిఖ్ సొసైటీ ఉమెన్ డెవలప్మెంట్ హబ్ శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ సుభాష్ నగర్ లోని తేజ్దీప్ కౌర్ మీనన్ రిటైర్డ్ ఐపీఎస్ అధ్యక్షతనఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ పక్కన ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.


## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



వరంగల్ జిల్లా మార్చి 08 (తెలంగాణ పత్రిక) సంగెం మండలం శాంతి మండల సమాఖ్య సంగెం ఆఫీస్ లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి , వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద , అడిషనల్ కలెక్టర్ ఏసిఎల్బి సంధ్యారాణి , డిఆర్డిఓ కౌసల్య దేవి , అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుకా దేవి , డి పి ఎం అనిత ,ఎంపీడీవో రవీందర్, తాసిల్దార్లు రాజ్ కుమార్ సంగెం రియాజుద్దీన్ గీసుకొండ, శాంతి మండల సమాఖ్య అధ్యక్షురాలు కర్నే కళ్యాణి, ప్రగతి మండల సమాఖ్య గీసుకొండ అధ్యక్షురాలు కవిత, సంగెం పంచాయతీ కార్యదర్శి రవీందర్, ఏపిఎం సురేష్, కిషన్ సీసీలు సురేశ్ ,కుమారస్వామి, అశోక్ ఏలియా, కృష్ణమూర్తి, , కృష్ణ , సుజాత, శివరాజ్, సువర్ణ, మాధవి, విజయ, సుమతి, ప్రభాకర్, మంజుల, లక్ష్మి, ప్రవీణాలత, శ్రీనివాస్ పాల్గొన్నారు. పై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలుఏపీఎం కిషన్ దుంపేటి

## విద్యుత్ వినియోగదారులు జాగ్రత్త.. ఎందుకంటే..!

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-8: ఇళ్లల్లోవిద్యుత్ మీటర్లు తిరగకుండా చేసి కరెంట్ బిల్లు తగ్గిస్తామని చెబుతూ ఇళ్లల్లోకి వస్తున్నారని.. వారిని నమ్మవద్దని ట్రాన్స్కో విజిలెన్స్ విభాగం ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ప్రకటన విడుదల చేశారు. ఇళ్లల్లోని మీటర్లలో రీడింగ్ తగ్గిస్తామని చెప్పి పలువురు మోసాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ట్రాన్స్ కో విజిలెన్స్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. మోసాలకు పాల్పడే వారు కొన్ని వైర్లను కట్ చేస్తారని, అది చట్టవిరుద్ధమన్నారు. ఈ వ్యక్తులు కరెంట్ బిల్లు తగ్గిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. ఇలాంటి వ్యక్తులు ఇళ్లకు వస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని సూచించారు. కాగా.. నిజామాబాద్ సహా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పలువురు ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారు. ఈ తరహా మోసాలకు పాల్పడినా, ఎలాంటి వారికి సహకరించినా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.



## మెపా ములుగు జిల్లా అధ్యక్షులుగా రాజేందర్



ఏటూరునాగారం(ములుగు) తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:రాష్ట్రస్థాయి విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఇందులో భాగంగా ములుగు జిల్లా నుండి ములుగు జిల్లా మేప అధ్యక్షులుగా వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ రిటైర్డ్ ఆర్మీ, జిల్లా కోశాధికారిగా రాణబోయిన నారాయణస్వామి, జిల్లా కన్వీనర్ గా రెడ్డి శ్రీనివాస్, జిల్లా ఈసీ మెంబర్లుగా రాకేష్, చిలుక కుమారస్వామి, కారుపాకుల సురేష్ నియమితులయ్యారు మేపా వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ చేతుల మీదుగా ములుగు జిల్లా మేపా బాధ్యతలను తీసుకోవడం జరిగింది.

## అపూర్వ బధిరుల పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 08(తెలంగాణ పత్రిక ):అపూర్వ బధిరుల పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అపూర్వ బధిరుల పాఠశాల కరస్పాండెంట్ మదనా చారి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళలు చైతన్యవంతులై వివక్షత లేని సమాజం కొరకు పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరిత, గీత, సమతా, భవాని, నీరజ, మంజుల, పార్వతీ, కాంతమ్మ, స్వరూప, తేజశ్రీ, పాల్గొన్నారు.

## రాజీలేని పోరాటంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్లు



ఎల్లారెడ్డిపేట మండలంలో మద్యం తాగి వాహనాలు నడిపిన పదిమందిని ఈరోజు కోర్టులో హాజరుపరచగా సిరిసిల్ల న్యాయమూర్తి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున జరిమానా విధించినారు మరియు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన 11 మందికి 1000 చొప్పున జరిమానా విధించినారు. వాహనాదారులు మద్యం సేవించి వాహనాలు నడిపిన మరియు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్ రమాకాంత్ తెలిపినారు.

## శ్రీరాగా లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కొత్తగూడెం ఆర్ సి మార్చి 8 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం ( ) స్థానిక కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాగా స్కూల్ లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ మల్లారపు వర ప్రసాద్ హాజరై మహిళా ఉపాధ్యాయులకు శుభా కాంక్షలు తెలిపారు. మహిళలు అన్నిరంగాల్లో ఉద్యోగాలు చేస్తూ కుటుంబ పోషణలో పురుషులతో పాటు సమానంగా సంపాదిస్తూ తమ కుటుంబాలను కాపాడుకుంటూ సమాజంలో చాలా శక్తివంతంగా నిలుస్తున్నారన్నారు. ముందుగా స్కూల్ డైరెక్టర్ మల్లారపు కవిత ను శాలువాతో, జ్ఞాపికలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కవిత మహిళ అయినప్పటికీ తమ పాఠశాలను, పిల్లలను,తోటి ఉపాధ్యాయులను గౌరవిస్తూ సేవాభావంతో వుంటూ ఎన్ని ఒడిదుడుకులు వస్తున్నా వాటిని ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ముందుకు వెళ్తూ సమాజంలో ఓ ఉదాహరణగా నిలుస్తుందన్నారు. అనంతరం యాజమాన్యం మిగతా ఉపాధ్యాయురాళ్లను, మహిళా ఆయమ్మలను కూడా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రాంసింగ్, సర్వేశ్వరరావు, అనూష, జ్యోతి, ధనలక్ష్మి, హైందవీ, హారిక, శోభ రాణి, కౌసర్, గాయత్రి, రేష్మ, నౌషిన్ తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక వర్గ మధ్యవర్తిత్వంతో వైరుధ్యాలను పరిష్కరించుకోవచ్చు

### తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్



ఏటూరునాగారం(ములుగు) మార్చి 8 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ విభేదాలు, వైరుధ్యాలను ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతి ని కొనసాగించుకోవచ్చునని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రమేష్ బాబు, విబి నిర్మలా గీతాంబ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టంపై రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ప్రసంగిస్తూ చిన్న చిన్న తగదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు. పూర్వపు రోజులలో సామాజిక వర్గ పెద్దల సమక్షంలోనే సమూహాల మధ్య నెలకొన్న విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించుకునే వారని పేర్కొన్నారు. సమాజంలో చిన్నచిన్న సమస్యలు తలెత్తిన కోర్టులను, పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారని, అలాంటివి కింది స్థాయిలోనే పరిష్కరించుకుంటే మేలు అని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో కేసులను, తగాదాలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఆ రాష్ట్రంలోని మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా వైరుధ్యాల పరిష్కారానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. తమ చుట్టూ ఉన్న సమూహాలలో నెలకొనే విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించేందుకు ఔత్సాహికులు సామాజిక వర్గ మధ్యవర్తిత్వం వాలంటీర్లుగా సేవలు అందించేందుకు ముందుకు రావాలన్నారు. తేదీ 8.3.2025 శనివారం రోజున కాళోజీ కళాక్షేత్రం హనుమకొండ లో జరిగిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ పై అవగాహన కార్యక్రమంలో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ గారు హాజరై మాట్లాడుతూ "కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోదయోగ్యమైన రీతిలో వివాదాన్ని పరిష్కరించుకోవడానికి వీలుంటుంది. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లాలో ప్రతి గ్రామాలలో అమలు చేయబడుతుంది. దీనిద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆశిస్తున్నాం. సామూహిక మధ్యవర్తిత్వ కేంద్ర మధ్యవర్తులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎలాంటి ప్రలోభాలకు



లోను కాకుండా పక్షపాత వైఖరి చూపించకుండా న్యాయబద్ధంగా వివాదాలను పరిష్కరిస్తారు అని తెలిపారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా పనిచేయుటకు వరంగల్ జిల్లా నుండి అన్ని కులాల పెద్దలు, అనుభవస్తులు అధిక సంఖ్యలో ఇంట్రస్ట్ చూపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు, మెంబర్ సెక్రెటరీ సి.హెచ్. పంచాక్షరి, వరంగల్, హనుమకొండ, ములుగు, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, డాక్టర్ దివాకర టియస్, రిజ్వానా భాష షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామనాథ్ కేకన్, కిరణ్ ఖారే,వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి.జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, బార్ కౌన్సిల్ మెంబర్ సిరికొండ సంజీవరావు, వివిధ కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ కబడ్డీ బోర్డు మెంబర్ జగదీష్ యాదవ్ కు జాతర ఆహ్వానం

తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 8:నల్లగొండ జిల్లా ఆమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర జాతర మహోత్సవాలు ఈనెల 12 నుండి 14 వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ ఏపీ రెండు రాష్ట్రాల ఇన్విటేషన్ పురుషుల కబడ్డీ పోటీలు నిర్వహించబడును. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్న కబడ్డీ ఇంటర్నేషనల్ టెక్నికల్ బోర్డు మెంబర్ జగదీష్ యాదవ్, తెలంగాణ స్టేట్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్,తెలంగాణ స్టేట్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్. భూలోకరావు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కర్తయ్య ను శనివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కలిసి జాతరకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను దేవాలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు అందజేశారు. వారి వెంట సీనియర్ కబడ్డీ ప్లేయర్ వల్లంపట్ల ప్రవీణ్ ఉన్నారు.



## బోధన్ మండలంలోని బోధన్ ఆర్టీసీ డిపో లోఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి:-8 టి జి ఎస్ ఆర్టీసీ, బోధన్ డిపో నందు, మహిళా సిబ్బందికి అలాగే మగ సిబ్బంది జీవితభాగస్వామి లకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి మరియు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఆదరించిన మహిళా ప్రయాణీకులను బస్టాండ్ ఆవరణలో సత్కరించటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, డాక్టర్: సాల్విన కాంత్ , విశిష్ట అతిథిగా శ్రీమతి లంక జెరూషా హాజరు అయినారు. అలాగే డీఎం శ్రీనివాస్, ఏ ఈ శ్రావణ్, ఎస్ టి ఐ లక్మన్ , సూపర్ వైజర్లు, సిబ్బంది మరియు ప్రయాణీకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను విస్మరిస్తున్న పాలకులు భూ కబ్జాదారులకు వంత పాడుతున్న అధికారులు

### - ఎయిర్ పోర్టు భూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలి-నగర సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట మార్చి 08 (తెలంగాణ పత్రిక): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి వినాశనకర విధానాలతో పాలన కొనసాగిస్తున్నాయని ఈ క్రమంలో ప్రజా సమస్యలు పేరుకుపోయి పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఏకైక మార్గమని అందుకు అనుగుణంగా కార్యకర్తలు నగర ప్రజలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)- ఎంసిపిఐ(యు) వరంగల్ నగర ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జనాభాపరంగా దినదినాభివృద్ధి చెందుతున్న వరంగల్ నగరంలో పేద మధ్యతరగతి ప్రజలు నివసించే కాలనీలు సమస్యలతో విలయతాండవం చేస్తున్న పట్టించుకునే నాధుడే లేడని, ఎన్నికల హామీలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారాయని రాష్ట్రానికి వరంగల్ పట్టణాన్ని రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పి కనీసం నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని పైగా వివిధ రకాల ప్రభుత్వ భూములు ప్రభుత్వ అధికారుల అన్నదండలతో యదేచ్ఛగా ఆక్రమించి అమ్మకాలకు కొనుగోలుకు పాల్పడుతున్న భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారని పేదల నివాస స్థలాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మామునూరు ప్రాంతంలో ఎయిర్ పోర్టు అనేక పోరాటాల ఫలితంతో ప్రకటించినప్పటికీ నిర్వాసితులకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తే




లేదని 2013 భూ సేకరణ చట్టాన్ని వర్తింపజేసి నిర్వాసితుల కోరికల కనుగుణంగా తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించి తక్షణమే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తక్షణమే పూనుకోవాలని అన్నారు. ఈ క్రమంలో నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రజా పోరాటాలకు శ్రీకారం చుట్టాలని అందుకు నాందిగా గుర్తించిన సమస్యలపై మార్చి 12న మున్సిపల్ రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అధికారుల స్పందన బట్టి పోరాటాల రూపకల్పనకు పూనుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా కమిటీ సభ్యులు మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య యగ్గెని మల్లికార్జున్ నగర నాయకులు నలివెల రవి రాయినేని ఐలయ్య పరిమళ గోవర్ధన్ రాజు జటబోయిన నరసయ్య అనుమాండ్ల శివ అనూష తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా మహిళా పిసి లకు సన్మానం..




(తెలంగాణ పత్రిక) నెల్లికుదుర మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్స్ రమ,శిరీషలను ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళలు అంతరిక్షం తో పాటు, పాలకులుగా,ఉద్యోగులుగా అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు.కార్యక్రమంలో ఏఎస్ఐ యాకయ్య హెడ్ కానిస్టేబుల్ రవీందర్ కానిస్టేబుళ్లు కిరణ్ రాకేష్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి నూతన కమిటీ నిలిపివేత స్థానిక ఎమ్మెల్యేకు నూతన కమిటీపై సమాచారం లేదా..?

కొత్తగూడెం ఆర్ సి మార్చి 8 (తెలంగాణ పత్రిక )కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మ గుడి కి గత రెండు రోజుల క్రితం నూతన కమిటీని సిఫారసు చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ ఈవోకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆ నూతన కమిటీకి మంత్రులు బట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పోదాం వీరయ్య నూతన కమిటీకి సిఫారసు చేసినట్లు సమాచారం. ఎండోమెంట్ కమిషనర్ పెద్దమ్మ గుడి ఈవోకు నూతన పాలక మండలి నియమక పత్రాలను అందజేశారు. నూతన కమిటీ చైర్మన్ గా జమ్ముల రాజశేఖర్, కమిటీ సభ్యులుగా 13 మందిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత రాత్రి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కోసం సభ్యులు ఈవోను కలిసినట్లు సమాచారం. కాగా ఎండోమెంట్ కమిషనర్ పెద్దమ్మ గుడి ఈవో కి ఫోన్ ద్వారా కమిటీ ప్రమాణ స్వీకారం నిలిపివేయండని తెలియజేసినట్లు సభ్యులు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే పూనమనేని సాంబశివరావుకి నూతన కమిటీపై సమాచారం లేకపోవడం గమనార్హం. దేవాదాయ శాఖ నూతన




కమిటీ కోసం అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలి దరఖాస్తులను పరిశీలించిన అనంతరం నిర్ణయం తీసుకొని ఎవరు అర్హులో వారిని కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులుగా దేవాదాయ శాఖ నిర్ణయించింది. రాజకీయ కారణాలవల్ల పెద్దమ్మ గుడి చైర్మన్ పదవి నిలిపివేసినట్లు తెలుస్తోంది. విడుదలైన కమిటీ సభ్యులు కోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

## కె,సి,ఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్స్ కాలనిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

తంగళ్ళపల్లి మార్చి 08 (తెలంగాణ పత్రిక)తంగళ్ళపల్లి మండలం మండేపల్లి శివారులో ఉన్న కె,సి,ఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్స్ కాలనిలో జాగృతి ఉత్సవ సమితి శ్రీ ఆకుల శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది, ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మహిళా సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి అభివృద్ధిని ఆకాంక్షిస్తూ రాబోయే కాలంలో స్త్రీలందరూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని సందేశం ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమం లో ఆకుల శ్రీదేవి. కలకుంట్ల రోజా, లక్ష్మి. ప్రేమలత. నాగుల శ్రీవాణి. శాంత మరియు కాలనీ మహిళలందరూ పాల్గొన్నారు.

## కోర్టు కేసుల పరిష్కార వేదికగా లోక్ అదాలత్




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 08 యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా క్రైం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించారు. జిల్లా కోర్టు ఆవరణలో ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎ.జయరాజు దీనిని ప్రారంబించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. లోక్అదాలత్ను సద్వినియోగం చేసుకొని రాజీపడే కేసులును మాఫీ చేసుకోవాలని సూచించారు. స్నేహ పూర్వక జీవనాన్ని సాగించాలని సివిల్ కేసులో రాజీ పడితే కోర్టు రుసుము కూడా వాపసు పొందవచ్చును అని తెలిపి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ వివాదల పరిష్కారానికి లోక్ అదాలత్ చట్టం ప్రజలకు మంచి ఉపయోగమని తెలిపి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 12 సివిల్ కేసులు, 2231 క్రిమినల్ కేసులు మరియు 27 ప్రి లిటిగెషన్ కేసులు మొత్తంగా 2270 కేసులు మరియు ఇ-చలాన 22591 కేసులు మొత్తంగా 24861 కేసులు పరిష్కరింపబడ్డాయి. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్యామసుందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కవిత, యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు డి. సి. పి లక్ష్మి నారాయణ, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. హరినాథ్, ఎ. పి. పి. ఒ లు సౌజన్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఏ రంగంలో చూసినా మహిళలు పోటీ తత్వంతో ముందు వరుసలోనిలుస్తరు

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చ్ 08 ( తెలంగాణ పత్రిక ): శనివారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాళోజి కళా క్షేత్రంలో మొదటి సారిగా పెద్ద ఎత్తున మహిళలతో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని అన్నారు. వరంగల్ జిల్లాలో రాణి రుద్రమదేవి ఆశయాలు , ఆశీస్సులు ఉన్నాయేమో రాష్ట్రంలోని ఏ జిల్లాలో లేని విధంగా మన జిల్లాకు కలెక్టర్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, కమిషనర్లు, పోలీస్ అధికారులుగా మహిళలే ఎక్కువగా వస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు పోటీ తత్వంతో ముందున్నారని, ఈ విషయంలో అందరం అభినందించాలన్నారు. ఎక్కువ శాతం మహిళల్లో పురుషులకంటే వెనుకబడి ఉన్నామని, పురుషులంటే ఏదో గొప్ప అని, ఇంకా ఏవేవో అనుకొని ఉండవద్దని, మహిళలు ఆత్మస్థైర్యం పెంపొందించుకొని మేము ఏ విషయంలోనూ తక్కువ కాదు అనే భావనతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా అగ్రస్థానంలో మరింత ముందు నిలుస్తుందన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికలే అగ్రస్థానంలో నిలుస్తున్నారని అన్నారు. మహిళలు ఆదర్శంగా ఉండాలని, భావితరాలు చెప్పుకునే విధంగా జిల్లాను మరింత అగ్రస్థానంలో నిలపాలన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ మహిళల సంక్షేమం విషయంలో ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమాజంలో మహిళల పట్ల గృహహింస కేసులు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాధిత మహిళలకు సమీప అంగన్వాడీ కేంద్రాల బాధ్యులు కౌన్సిలింగ్ అందించాలన్నారు. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల్లో భాగస్వామ్యం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా స్కూల్ యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను కూడా మహిళా సంఘాలకు అప్పగించినట్లు తెలిపారు. మహిళల సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను నడిపించే కార్యక్రమం తో పాటు, సోలార్ శక్తి ఉత్పత్తి కేంద్రాలను మహిళా సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పి నడిపించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఏ రంగంలో అడుగుపెట్టినా ఆ రంగంలో విజయం సాధిస్తారనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో మహిళలు పాల్గొనాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా నెలకొల్పే యూనిట్లలో మహిళలు భాగస్వామ్యం కావాలని, ప్రగతి పథంలో నడవాలని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లు, సహాయకులు క్షేత్రస్థాయిలో బాగా పనిచేస్తున్నారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు, తల్లులు రోజు వస్తుంటారు




కనుక వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాగే ముందుకెళ్లాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మరిన్ని మంచి కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు వివిధ సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ముఖ్య అతిథి పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఈసీ మెంబర్ ఈవి శ్రీనివాస రావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పి హైమవతి, కేయూ పాలక మండలి సభ్యులు కె అనితా రెడ్డి, ఆర్జేడీ ఝాన్సి లక్ష్మి బాయి, మాజీ కార్పొరేటర్ రావుల కోమల కిషన్, డీఆర్డీవో ఏపిడి శ్రీనివాస్ రావు, సిడిపివోలు విశ్వజ, స్వాతి, స్వరూప, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్ అవంతి, మిషన్ శక్తి కో ఆర్డినేటర్ కళ్యాణి, సీనియర్ అసిస్టెంట్ వెంకట్ రాం, ఇఓ సింధు రాణి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్. మెప్మా డిఎంసి రజిత రాణి, సూపర్వైజర్లు, అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-8 గత కొన్ని సంవత్సరాలుగా చైన్ స్నాచింగ్, బైక్ చోరి, ఇళ్లు దోపిడీకి పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు పట్టుకొని అరెస్టు చేసినట్లు ఏసీపీ రాజా వెంకటరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన షేక్ ఇమ్రాన్, షేక్ అర్బన్, అమాన్ లు నాలుగవ టౌన్ పరిధిలోనీ బోర్గాం(పి) లోని మోటాటి రెడ్డి ఫంక్షన్ హాల్ నుంచి దుమాల లక్ష్మిభాయ్ ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో వెనకనుంచి వచ్చి ఆమె మేడలో నుంచి పుస్తేలా తాడున బలవంతంగా తెంపుకుని ద్విచక్ర వాహనం పైనిజామాబాద్ పట్టణం వైపు పరారయ్యారు. ఈమేరకు బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇఈ ట్టి దర్యాప్తు లో బాగంగా అధికారుల పర్యవేక్షణాలో నిజామాబాద్ టౌన్ 4 సబ్- ఇన్స్పెక్టర్ కె. శ్రీకాంత్ దర్యాప్తు చేయగా, తదుపరి దర్యాప్తులో బాగంగా సాంకేతిక ఆధారాలను ఉపయోగించి నేరస్తులైన 1) షేక్ ఇమ్రాన్ ఏ అబ్బు, 2) షేక్ అర్బట్ మయా లను అరేబియన్ మండి, శ్రీనగర్ కాలనీ, దగ్గరలో అదుపులోకి తీసుకొని విచారించగా పై ముగ్గురు వ్యక్తులు నిజామాబాద్ నందు అరేబియన్ మండి, వినాయక్ నగర్, బాసర గ్రామంలో, బోర్గాం(పి) గ్రామంలో, రాంచంద్రపల్లి గ్రామం, మాక్లూర్ మండలంలో, బాసర నందు చైన్ స్నాచింగ్ దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారనీ తెలిపారు.



అలాగే నిర్మల్ జిల్లా, బైంసా, తానూర్, బాసర మండలాలలో బైక్ దొంగతనాలు మరియు ఆదిలాబాద్ జిల్లా. ఇచ్చోడ నందు ఇళ్లు దోపిడి నేరం చేసినట్లు ఒప్పుకున్నారు. ముగ్గురు నిందితులపై మూడు జిల్లాలలో మొత్తం 08 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఈ మేరకు శనివారం పట్టుకొని వారి నుంచి 50 గ్రాముల బంగారం, ఒక ద్విచక్ర వాహనం రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ కేసు చేదనలో నిజామాబాద్ టౌన్ సిఐ జి. శ్రీనివాస్ రాజ్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ సురేశ్, నాల్గవ టౌన్ ఎస్ఐఐ కే. శ్రీకాంత్, వారి సిబ్బందిని నిజామాబాద్ ఏసీపీ అభినందించినారు.

## మైహోమ్ సిమెంట్స్ యూనిట్-4 ఉత్పత్తి నిలుపుదల చేయాలి కమతం నాగార్జున

హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి, మార్చి 08(తెలంగాణ పత్రిక)హుజూర్నగర్ నియోజకవర్గం మేళ్లచెరువు మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి గ్రామపంచాయతీ పన్ను చెల్లించకుండా నడుస్తున్నమైహోమ్ సిమెంట్స్ పరిశ్రమ యూనిట్-4 ప్లాంట్ సిమెంటు ఉత్పత్తిని బేషరతుగా నిలువుదల చేయాలంటూ స్థానిక న్యాయవాది కమతం నాగార్జున పంచాయతీ కార్యదర్శి షేక్ ఫరీద్ కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. వెంటనే గ్రామపంచాయతీ పన్ను వసూలు చేయాలని ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ గ్రామంలో సామాన్యుడు నుండి ముక్కు పిండి పంచాయతీ పన్ను వసూలు చేస్తున్న గ్రామపంచాయతీ అధికారులు మైహోం సంస్థ నుండి పన్ను వసూలు చేయకపోవడం వెనుక ఆంతర్యమేమో చెప్పాలని డిమాండ్ చేశారు. యూనిట్-4 సిమెంట్ ప్లాంట్ కు అనుమతులు జారీ చేసిన గ్రామపంచాయతీ రెండు సంవత్సరాలుగా కనీసం గ్రామపంచాయతీ పన్ను వసూలు చేయకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రూ.1500 కోట్ల విలువచేసే మైహోమ్ సిమెంట్స్ యూనిట్-4 ప్లాంట్ కు గ్రామపంచాయతీ పన్ను ద్వారా కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఒక్క రూపాయి కూడా పన్ను వసూలు



చేయకపోవడంపై గ్రామపంచాయతీ అధికారుల తీరుపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మైహోమ్ సిమెంట్స్ సంస్థ గ్రామపంచాయతీ పన్ను చెల్లించకపోవడం వల్లనే మేళ్లచెరువు గ్రామపంచాయతీ అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం మైహోమ్ సిమెంట్స్ సంస్థ నుండి గ్రామపంచాయతీ పన్ను వసూలు చేయాలని ఆయన గ్రామపంచాయతీ అధికారులు కోరారు. పన్ను చెల్లించేంతవరకు మైహోమ్ సిమెంట్ పరిశ్రమ సిమెంట్ ఉత్పత్తిని వెంటనే నిలుపుదల చేయాలని ఆయన కోరారు.

## కోర్టు దిక్కారణకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.!

### - కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్

సిద్దిపేట, మార్చి 08(తెలంగాణ పత్రిక): హై కోర్టు ఆర్డర్ ని దిక్కరించిన సిద్దిపేట పురపాలిక టౌన్ ప్లాన్ అధికారులపై చర్యలు తీసుకోవలని కౌన్సిల్ ఫర్ సిటీజెన్ రైట్స్ సంస్థ రాష్ట్ర కార్యదర్శి గుండ్ల శివ చంద్రం డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట మండలం లోని వై జంక్షన్ వద్ద అక్రమంగ నిర్మిస్తున్న నిర్మానం పై హై ఇచ్చిన ఆర్డర్ ను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి దేవరాజ్ పేడ చెవిన పెట్టారని ఆరోపించారు. ఎన్నిసార్లు ఆయనకు మాట్లాడుదాం అని ఫోన్ చేసిన కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదని మండిపడ్డారు. సిద్దిపేట మున్సిపల అవినీతి రాజ్యమేలుతుందని అన్నారు. కోర్టు ఆర్డర్ దిక్కారనే కాకుండా సీసీఆర్ సంస్థ నుండి పదుల సంఖ్యలో ఆర్ టి ఐ చట్టం ద్వారా రికార్డు వెరిఫికేషన్ కొరకు దరఖాస్తూ చేస్తే ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. అసలు సహా



చట్టం అమలు ఉందా అన్న అంజమానం వస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని సిద్దిపేట లో అక్రమ నిర్మాణాలను ఆపలని ఆర్ టి ఐ ధరఖాస్తులకు అనుమతి ఇవాళన్నారు. మున్సిపల్ కార్యలయంలో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశం సీసీఆర్ సభ్యులు తుమ్మ రాజు, గుండు రవితేజ, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతాప్ రెడ్డి... నీతి మాలిన రాజకీయాలు మానుకో..!

### - మీడియా సమావేశంలో నిర్వాసితులు, కాంగ్రెస్ నేతల ఆగ్రహం

గజ్వేల్ ప్రతినిధి, మార్చి 08, (తెలంగాణ పత్రిక):బిఆర్ఎస్ నేత ప్రతాప్ రెడ్డికి గజ్వేల్ ప్రజలు మూడు సార్లు బుద్ధి చెప్పినా సిగ్గు తెచ్చుకోకుండా నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహారెడ్డి విమర్శించారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సర్వం కోల్పోయిన ఆర్అండ్ఆర్ కాలనీ బాధితులలో కలిసి వారు మాట్లాడారు. మల్లన్న సాగర్ నిర్మాణం పేరిట ఏడు గ్రామాల ప్రజలను కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, వారి తాబేదార్ ప్రతాప్ రెడ్డి నిలువునా మోసం చేసి అనుచరులకు నిబంధనలకు విరుద్ధంగా వందల కొలది ప్లాట్లు, రూ కోట్ల నగదు దోచిపెట్టినట్లు విమర్శించారు. కేసీఆర్ క్యాంపు కార్యాలయంలో స్వయంగా మాజీ మంత్రి హరీష్ రావు ప్రతి ఇంటికి రవాణ, ఇతర ఖర్చుల కింద రూ. 50 వేలు ఇచ్చినట్లు ప్రకటించగా, మరి ఆ నిధులు ఏమయ్యాయని, ఎవరికి దోచిపెట్టారని నిలదీశారు. ముఖ్యంగా నిర్వాసిత గ్రామాలలో బాధితులకు తీవ్ర అన్యాయం చేసిన బిఆర్ఎస్ నేతలు అక్రమంగా స్థలాలు కబ్జా చేసినట్లు ఆరోపించారు. కనీసం గుడి, బడి, స్మశాన వాటిక, కబ్రస్తాన్ లకు సైతం స్థలాలు మిగలకుండా కాజేసిన నీ అనుచరులను ముందు నిలదీయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ అండతోనే అవినీతి, అక్రమాలకు పాల్పడగా, నిలదీసిన పలువురిని హత్య చేసేందుకు సైతం కుట్రలు పన్నిన విషయాన్ని వారు గుర్తు చేశారు. అంతేకాకుండా గజ్వేల్ ఇందిరా పార్క్ నుండి కోట మైసమ్మ వరకు రోడ్డు విస్తరణలోని బాధితులను ఆదుకుంటామని హామీ ఇవ్వగా, అధికారం కోల్పోయాక కల్లబొల్లి మాటలతో బాధిత కుటుంబాలను రెచ్చగొట్టడం సిగ్గుచేటని నిలదీశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఇండ్ల పంపిణీ పేరిట రాజకీయం చేసిన ప్రతాప్ రెడ్డి మరి



వారికి ఇండ్లు ఎందుకు అప్పగించలేదని ప్రశ్నించారు. లాటరీ పద్ధతిన లబ్ధిదారులను గుర్తించిన అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ప్రతాపరెడ్డి కొంతమంది కౌన్సిలర్ల అండతో ఆ లిస్టును తొక్కి పెట్టి మున్సిపల్ లో రాజకీయం చేసింది ఇంకా గజ్వేల్ ప్రజలు మర్చిపోలేదని అన్నారు. పదేళ్లపాటు కేసీఆర్ హరీష్ రావులతో అంటగాగిన ప్రతాపరెడ్డి ప్రస్తుతం ఆ నెపాన్ని కాంగ్రెస్ పై నెట్టడం ఆయన నీతిమాలిన రాజకీయాలకు అద్దం పడుతుందని విమర్శించారు. అయితే స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ కాకుండా ప్రతాప్ రెడ్డి మాట్లాడడం తగదని, దమ్ముంటే కేసీఆర్ ను బయటకు లాగాలని, సెక్రటేరియట్ కాకుండా కేసీఆర్ ఫాంహౌజ్ ముందు ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసిత గ్రామాల ప్రజలు, మున్సిపల్ పరిధిలోని పేదలు ప్రతాప్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని వివరించారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, యాదయ్య, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్ నాయకులు కుట్ల లక్ష్మారెడ్డి, నక్క రాములుగౌడ్, అంజి యాదవ్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి లక్ష్మన్, జహీర్, జహగిర్, దప్పు గణేష్, అహ్మదీపూర్ బాలగౌడ్, దయల యాదగిరి, శ్రవణ్, అరుణ్ ఆర్అండ్ఆర్ కాలనీ నాయకులు ఉపేందర్, ప్రమోద్, పిట్ల శ్రీను, రాములు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యత పెంపొందించేందుకే దివ్యాంగులకు విద్య బోధించుటకు శిక్ష కులకు శిక్షణ కార్యక్రమం



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 08(తెలంగాణ పత్రిక ):నైపుణ్యతపెంపొందించేందుకే దివ్యాంగులకు విద్య బోధించుటకు శిక్ష కులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అపూర్వ బధిరుల పాఠశాల కరస్పాండెంట్ మదనాచారి అన్నారు.ˊ రోడ్ లో ని అపూర్వ బదిరుల పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ లో భాగంగా ఐదు సంవత్సరాలకు ఒకసారి సి ఆర్ ఈ 100 పాయింట్లకు సాధించుట కోసమే వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రత్యేక శిక్షకులకు శనివారం శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 6, 7, 8 తేదీల్లో కాంటినెంటల్ రియాబిలిటేషన్ ఎడ్యుకేషన్ శిక్షణ ముగింపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణలో తాము రోజుకు ఆరు పాయింట్ల చొప్పున మూడు రోజులకు సి ఆర్ ఏ 18 పాయింట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు పాల్గొన్నారు

## వాహనంలో బాధిత వివరాలు తెలుసుకున్న లోక్ అదాలత్ సభ్యులు

కామారెడ్డి, మార్చ్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా కామారెడ్డి జిల్లా కోర్ట్ లోఅదనపు జూనియర్ న్యాయమూర్తి దీక్ష బట్టు గారు ఒక కేసులో బాధితురాలు వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. గత నెల టెక్రియల్ బైపాస్ వద్ద హర్యానా కు చెందిన లారీ ఆర్టీసీ బస్సు ను డీకొట్టగా బస్సు లో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలు స్వప్న కు కాలు విరగడం జరిగింది. ఈ కేసు విషయంలో డ్రైవర్ ప్రయాణికురాలు మధ్య రాజీ కుదుర్చుకోవడం జరిగింది. ఈ సందర్బంగా లోక్ అదాలత్ లో ఈ కేసు కొట్టివేస్తున్నట్లు జడ్జి దీక్ష తెలిపారు. ఈ కార్యక్రమం లో బెంచ్ మెంబర్లు, న్యాయవాదులు జడల రజనీకాంత్, వేనుప్రసాద్ పాల్గొన్నారు.



# కొట్టిండు. సెలవులో పరారయిండు!

## కొట్టి కరెంటు పెట్టడంతో కుంగిపోయిన యువకుడు

మొదటి పేజీ తరువాయి

అశ్వరావుపేట మార్చి 8. (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ అంటే రక్షణ కల్పించే శాఖని ప్రజలకు అతి సన్నిహితంగా మెదులుతూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను రూపకల్పన చేసింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి పోలీస్ కొందరికి ఒక న్యాయం మరికొందరికి మరో న్యాయం లాగా వ్యవహరిస్తూ చివరికి అనేక అక్రమాలకు నిలయంగా న్యాయాన్ని తాకట్టు పెట్టే స్థాయికి చేరుకోవటం అమాయకుల పై అక్రమ కేసులు వంటి సంఘటనలకు నిలయంగా మారుతుంది పోలీస్ స్టేషన్ వ్యవస్థలు డబ్బుంటే రాజు భోగాలు అనుభవించవచ్చు అన్నట్లుగా కొందరు నాయకులు ప్రసాదాలకు అలవాడిన అధికారి యంత్రాంగం చట్టాలను సైతం వారి చుట్టాలుగా మారుస్తూ స్థాయికి కూడా వెనకాడరని తేటతెల్లమవుతుంది అక్రమ కేసులు బనయించడమే కాకుండా ఒప్పుకోవాలని థర్డ్ డిగ్రీ లో భాగంగా కరెంటులు పెట్టే చిత్రహింసలకు గురి చేసే స్థాయికి చేరుకొని చివరికి పారిపోయి తలదాచుకునే స్థాయికి పోలీసులు చేరుకున్నారంటే న్యాయస్థానంపై పూర్తిగా ప్రజలకు నమ్మకాలు పోయే పరిస్థితులు రాష్ట్రంలో కనిపిస్తున్నాయని ప్రజలు భారీ స్థాయిలో విమర్శలు చేస్తున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని నారావారి గూడెం గ్రామంలో దాసరి అప్పారావు అనే వ్యక్తి కోడిపుంజు దొంగిలించబడిందని స్థానిక పోలీస్ స్టేషన్ నందు 22- 2-2025 నాడు ఫిర్యాదు చేయటం తదుపరి01-03-2025 నాడు అదే గ్రామానికి చెందిన కలపాల నాగరాజు అనే వ్యక్తిని పోలీసు వాహనంలో ఎస్సై రామ్మూర్తి మరొకరు అయిన లక్ష్మాపతి స్టేషన్ తీసుకువెళ్లి మానసికంగా చిత్రహింసలు గురిచేసి విద్యుత్ షాక్ ఇవ్వటంతో శరీరంలోని ముఖ్యమైన భాగాలు దెబ్బ తినటం నరాలు పట్టు విడిచి పెట్టడం నడవలేని స్థితికి చేరుకోవడం వంటి పరిస్థితులు యువకుని కుటుంబంలో విషాదఛాయలను అవలంబించాయి.

**కొట్టి సెలవు పేరుతో పరారయిండు**

అశ్వరావుపేట మండలంలోని నారవారిగూడెం గ్రామంలో దాసరి



అప్పారావు ఇంట్లో కోడిపుంజు చోరీ జరిగిందని అనుమానించి కలపాల నాగరాజును 01-03- 2025 నాడు విద్యుత్ షాకు గురి అయ్యి నడవలేని స్థితిలో ఉండగా 108 సర్వీస్ కి చరవాణి ద్వారా సమాచారం ఇచ్చి బాధితున్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందంటూ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్న స్థానిక సీఐ కరుణాకర్ మాత్రం 22-2- 2025 నాడు ఎస్సై రామ్మూర్తి మహాశివరాత్రి సందర్భంగా వేరే ప్రదేశానికి విధులు నిర్వహించడానికి వెళ్లడం జరిగిందని తదుపరి 27వ తారీకు తిరుగు రావటం జరిగిందని ఒకటవ తారీఖు మధ్యాహ్నం మూడు గంటల సమయం నందు స్టేషన్ హాలు నందు మీటింగ్ లో పాల్గొనడం జరిగిందని తదుపరి సెలవు కోరడంతో మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారని సిఐ కరుణాకర్ తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం

**శనివారం నాడు బాధితుడు కలపాల నాగరాజు స్టేషన్ కు తరలించిన కుటుంబ సభ్యులు**

మనిషి ప్రాణాలు కంటే కోడిపుంజు ప్రాణాలకే విలువ కడుతున్న పోలీస్ శాఖ పనితీరు ఏ విధంగా ఉందో తెలియచేయాలని కుటుంబ



సభ్యులు శనివారం నాడు బాధితుడు కలపాల నాగరాజును స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించి స్థితిగతులను మీడియా ముందు ఉంచేలా చర్యలను చేపట్టారు నిజానికి భారత రాజ్యాంగం ప్రకారం ఉరిశిక్ష ఖరారు అయిన ఖైదీకి కూడా చివరి క్షణంలో కోరిక తీరుస్తామని న్యాయస్థానం సైతం కోరుకోమనటం భావ్యంగా చూసుకుంటున్న భారత రాజ్యాంగంలో థర్డ్ డిగ్రీ పేరుతో విద్యుత్ షాక్ ఇచ్చి కుటుంబానికి తీరని దుఃఖాన్ని మిగిల్చిన ఎస్ఐ ను తక్షణమే విధుల నుంచి తొలగించి కుటుంబానికి చట్టపరమైన న్యాయం చేయవలసిందిగా విన్నవించుకునేం దుకు నడవలేని పరిస్థితిలో ఉన్న బాధితుడు కలపాల రాజును కుటుంబ సభ్యులు తమ శక్తినంత కూడగట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగినప్పటికీ స్థానిక సీఐ కరుణాకర్ మాత్రం నా పరిధిలో లేదు డి.ఎస్.పి పరిధిలో విచారణ కొనసాగిస్తున్నామని చేతులెత్తేయటం దురదృష్టకరంగా ఉందంటూ బాధితులు సైతం పోలీస్ యంత్రాంగం పై పలు విమర్శలు లేవనెత్తారు.

**బాధితుడికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలి. తగరం రాంబాబు. కేశవ**

థర్డ్ డిగ్రీ పేరుతో చిత్రహింసలు గురిచేసిన ఎస్సై రామ్మూర్తి సహకరించిన లక్ష్మీపతి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే బాధితుడు కలపాల నాగరాజుకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించాలని భారత రాజ్యాంగంలో పోలీసులు విచారణలో లేని విధంగా బాధితులపై విద్యుత్ షాకుల ను వినియోగించడం విడ్డూరంగా ఉందని కేవలం దళితులపైనే ఇలాంటి అఘాయిత్యాలు జరిగాయని గతంలో దళితుల భూములను అక్రమంగా గుంజుకొనుటకు అగ్రకులాలైన అధికారులు సహకరించడం వల్ల సర్వం కోల్పోయి రోడ్డునుబడ్డ దళిత బిడ్డలు అలాగే ఓ నలుగురు అగ్రకుల పోలీస్ కానిస్టేబుల్ మరియు ఓ పత్రిక విలేకరు ఇంటిలిజెంట్ కానిస్టేబుల్ వంటి వారి వల్ల గ్రూప్ 2 లో ఉద్యోగం సంపాదించిన దళిత బిడ్డ అయిన శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోవటం దురదృష్టకరమని ఇప్పుడు దళిత బిడ్డ పై ఓ ఎస్ ఐ కర్కాటకంగా విద్యుత్తు షాకులను ఇవ్వటం దురదృష్టకరమంటూ దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రాంబాబు మరియు ఆధార్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేశవ ప్రభుత్వాన్ని ఖండించారు.

# ప్రభుత్వ వాహనాలు ప్రైవేట్ పనులకా.!

- రాజకీయ పలుకుబడితో పనులకు వినియోగిస్తున్న వైనం?
- ప్రజల అవసరాలు తీర్చలేని అధికార యంత్రాంగం మౌనం
- రోజువారి కాంట్రాక్ట్ పద్ధతిలో సెక్రటరీ సప్లై అంటూ విమర్శలు
- పంచాయతీ మంచినీటి ట్యాంకులను వినియోగం అంటూ మండిపాటు?
- అయ్యా స్పెషల్ అధికారి జరంత మా ఊరు వైపు కన్నెత్తి చూడరు




అశ్వరావుపేట మార్చి 8. (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రంలో మండే ఎండల వల్ల గ్రామాల్లో మంచినీటి ఎద్దడి నివారణ కొరకు గ్రామాలలో భూగర్భ జలాలు అంతరించటం మంచినీటి బావుల్లో నీరు లేకపోవడం బోరుల సైతం మురాయించటం వంటి వాటిని నివారణ చర్యల కొరకు వంటి కారణాలతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలలో మంచినీటి ఎద్దడి యుద్ధ ప్రాథమిక చర్యల కొరకు ప్రతి గ్రామంలోని ఒక ట్రాక్టరు మరియు వాటర్ ట్యాంక్ ను ఆయా పంచాయతీ నిధులు ద్వారా కొనుగోలు చేసిన సంగతి అందరికీ తెలిసిందే ఇటువంటి వాటర్ ట్యాంకు వినియోగం కేవలం ఆయా పంచాయతీలోని మంచినీటి ఎద్దడి నివారణ చర్యలు కొరకు మాత్రమే వినియోగించాలని పంచాయితీ నిబంధనలో పొందుపరిచి ఉంది కానీ కొందరు రాజకీయ నాయకులు వారి పలుకుబడిని వినియోగించి ప్రస్తుత అధికార పార్టీ నాయకులు తమ కాంట్రాక్టర్ పనులకు మంచినీటి ట్యాంకులను వినియోగించడం దురదృష్టకరంగా మారింది ఇటువంటి ట్యాంకులను సాక్షాత్తు పంచాయితీ కార్యదర్శులు రోజువారి కాంట్రాక్టర్ పద్ధతిలో సప్లై ఇస్తున్నారని విమర్శలు లేకపోలేదు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల పరిధిలోని నారవారిగూడెం పంచాయతీ నందు కొందరు అధికార పార్టీ నాయకులు మంచినీటి ట్యాంకును తమ కాంట్రాక్టర్ పనులకు గత కొన్ని రోజుల నుండి యదేచ్ఛగా వినియోగించటంపై సర్వత్ర విమర్శలు యావత్తు మండలం లో చోటు చేసుకుంటున్నాయి పంచాయతీ పై స్పెషల్ అధికారులు సైతం నిద్ర వ్యవస్థలో ఉండటం దురదృష్టకరంగా మారిందని నిద్ర వ్యవస్థను వీడి పంచాయతీలో ఏం జరుగుతుందో కన్నెత్తి చూస్తేనే కనిపించే పరిస్థితి ఏర్పడిందని విమర్శలు లేకపోలేదు.

**ప్రత్యేక పాలన అభివృద్ధి అధికారులుగా స్పెషల్ ఉన్నత స్థాయి అధికారులే**




తెలంగాణ రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా పంచాయతీ సర్పంచుల కాలం ముగియడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని సదా ఉద్దేశంతో ప్రభుత్వం ప్రభుత్వ అధికారులను గ్రామాలకు స్పెషల్ అధికారులుగా నియమించిన సంగతి అందరికీ తెలిసిందే ఇటువంటి స్పెషల్ అధికారులు ఆయా గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు మరియు పారిశుద్ధ పనులు కార్మికుల జీతభత్యాలు వంటివే కాకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కొనుగోలు చేసిన యంత్రాలను సైతం ఎప్పటికప్పుడు వాటి యోగక్షేమాలను తెలుసుకునే బాధ్యత సైతం ఉంటుంది అంతేకాకుండా పంచాయతీ అభివృద్ధి పనులైన వీధిలైట్లు డ్రైనేజీ వ్యవస్థ ప్రజల సమస్యలు మంచినీటి కష్టాలు వంటి సమస్యలపై నిత్యం పర్యవేక్షణ కొనసాగుతూనే ఉండాలి వీటితోపాటు వాతావరణ వల్ల గ్రామాలలో విపత్తు పరిణామాల నివారణ చర్యలను సైతం గుర్తించి తగు చర్యలు తీసుకునే విధంగా కార్యచరణ రూపకల్పన చేసుకోవాలి. ప్రభుత్వ వినియోగిస్తున్న అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు తనిఖీలు సైతం నిర్వహిస్తూ కాంట్రాక్టర్లను మందలిస్తూ పనుల పర్యవేక్షణ కొనసాగించాలి కానీ గ్రామంలోని కొందరు అధికార పార్టీ నాయకులు కోట్ల రూపాయల పనులు కొనసాగిస్తుంటే పర్యవేక్షించే సమయం కూడా లేకపోవడంతో కాంట్రాక్టర్లు మాత్రం అదే ఇచ్చిగా పంచాయతీలోని వాహనాలని వినియోగించుకుంటున్నారు.

యుద్ధ ప్రాథమిక ఎద ట్యాంకును సప్లై చేసేది పంచాయతీ కార్యదర్శి నా గ్రామంలోని కోట్ల రూపాయల పనులు కోసం ప్రభుత్వం ప్రతి పైసా చెల్లిస్తుంది దీనికోసం కాంట్రాక్టర్లు పంచాయతీలోని ఎలాంటి వాహనాలను వినియోగించిన అది చట్ట ప్రకారం న్యాయం కానీ కాసులకు కక్కుర్తి పడి కార్యదర్శి మంచినీటి ట్యాంకర్ ను కాంట్రాక్టర్లకు సప్లై చేస్తున్నారని నిజానికి గ్రామంలో ఎక్కడన్నా మంచినీటి సమస్య ఏర్పడితే ట్యాంకును సరఫరా చేయమని పదేపదే చరవాణి ద్వారా సమాచారం అందించినప్పటికీ కార్యదర్శులు పెడచెవినా పెట్టి ప్రత్యేక అధికారికి సమాచారం ఇవ్వాల్సిందే అంటూ కాలయాపన చేస్తూ తమకు నచ్చిన సమయంలోనే కేటాయించడం జరుగుతుంది కానీ కాంట్రాక్టర్ల ఇస్తున్న ముడుపులకు దాసోహమై మంచినీటి ట్యాంకును సప్లై చేస్తున్నారని గ్రామంలో విమర్శలు లేకపోలేదు దీనిపై స్పందించాల్సిన అధికార యంత్రాంగం ఏం చర్యలు తీసుకుంటుందో చూడాలి మరి!

**ఇట్టి విషయంపై నారవారిగూడెం పంచాయతీ స్పెషల్ అధికారి సోయం ప్రసాద్ చరవాణి ద్వారా వివరణ కోరగా 2019 సంవత్సరంలో ప్రభుత్వం ఒక సర్కులేషన్ జారీ చేయడం జరిగిందని ఆ సర్కులేషన్ లో భాగంగా పంచాయితీ సంబంధించిన పనులు అయినా వాటర్, వాటరింగ్,రవాణా పనులకు పంచాయతీ వాహనాలను వినియోగించుకోవచ్చని సర్కులేషన్ ఉన్నందువలన పంచాయితీ కార్యదర్శి చేయటం జరిగిందని అయినను ఇట్టి విషయం నా దృష్టికి రాలేదని తక్షణమే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు**

# చెత్త సేకరణలో ఆదాయ మార్గాలు!

కరీంనగర్ :నివాసిత ఇళ్ల నుంచి గత కొన్నేళ్లుగా చెత్త సేకరణకు నెలవారీ రుసుము వసూలు చేస్తుండగా.. అదే తరహాలో వాణిజ్య సంస్థలు, దుకాణాల నుంచి చెత్త సేకరణను పూర్తిగా ప్రైవేటుకు అప్పగించాలని నిర్ణయించారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీ మాదిరిగా ప్రధాన, అంతర్గత రహదారులలో ఉన్న దుకాణాల నుంచి చెత్త తీసుకెళ్లడానికి ప్రైవేటు ఏజెన్సీకి టెండర్ ద్వారా అప్పగించేందుకు కసరత్తు చేస్తున్నారు. నగర పాలికకు ఆదాయం పెరగడంతోపాటు బల్దియాపై భారం తప్పనుంది. ఈ మేరకు ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో పాలకవర్గ సభ్యులు తీర్మానం చేశారు. త్వరలోనే టెండర్ నిర్వహించి ఆదాయం పెంచుకుంటామని నగర మేయర్ వై.సునీల్‌రావు తెలిపారు. నగరంలోని దుకాణాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ఆసుపత్రులు, కల్యాణ మండపాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలు, మెస్‌లు, కిరాణ దుకాణాలు, గెస్ట్ హౌస్ తదితర వాణిజ్య సంస్థల ద్వారా వచ్చే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు టెండర్ నిర్వహించనున్నారు. వీటి కోసం ప్రస్తుతం నాలుగు ట్రాక్టర్లు, 16 మంది కార్మికులు పని చేస్తుండగా ఏడాదికి రూ.30 లక్షలు ఖర్చు అవుతుంది. ఆ మొత్తాన్ని యూజర్ ఛార్జీల చొప్పున వసూలు చేస్తున్నారు. పైగా ఫిర్యాదులు కూడా వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇళ్ల తరహాలోనే వీటికి ప్రైవేటుగా అప్పగించేలా వివరాలు సేకరించారు. రూ.40 లక్షలకు తగ్గకుండా ఆదాయం వచ్చేలా



కార్యాచరణ తీసుకుంటున్నారు. నగరపాలికకు సైతం కార్మికులు, నాలుగు ట్రాక్టర్లు ఇతర డివిజన్ అవసరాలకు వినియోగించుకోవడానికి వెసులుబాటు కలుగుతుంది. ప్రతి దుకాణం నుంచి, సంస్థ నుంచి ప్రైవేటుగా చెత్త సేకరించనున్నారు. ప్రస్తుతం రాత్రి, ఉదయం చెత్తంతా రోడ్ల మీద పడేస్తున్నారు. పారిశుద్ధ్య పనులకు విఘాతం కలుగుతుంది. ప్రైవేటు ఏజెన్సీల ద్వారా చెత్తను సేకరించి యూజర్ ఛార్జీలు వసూలు చేయనున్నారు. చెత్త వేసినా, వేయకపోయినా ప్రతి దుకాణం నుంచి నిర్ణీత మొత్తాన్ని వసూలు చేస్తారు. రోడ్డుపై చెత్త వేయడం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు.

# అసంపూర్తి పనులు.. మౌలిక వసతుల కరవు..?

పెద్దపల్లి :సుల్తానాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు-మన బడి కింద రూ.20 లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు నిర్మాణం గోడలకే పరిమితమైంది. పెద్దపల్లి పట్టణం మచిలిఖేడ ప్రాథమిక ఉర్దూ పాఠశాల ముందు మురుగు నీటి దుర్వాసన విద్యార్థులను అనారోగ్యానికి గురి చేస్తోంది. ఇక్కడ 24 మంది విద్యార్థులుండగా అమ్మ ఆదర్శ కమిటీలో వంటశాల, మూత్రశాలల నిర్మాణం గోడలకే పరిమితమైంది. పట్టణంలోని మురుగు నీరు ఈ కాలువ నుంచే ప్రవహిస్తోంది. ఓదెల మండలం హరిపురం ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పశువులు సంచరిస్తున్నాయి. శ్మశాన వాటిక సమీపంలో బడి ఉండటం శవాలను కాల్చివేసే సమయంలో గదుల్లోకి పొగ వస్తుందని విద్యార్థులు ఆరోపి స్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత వేధిస్తోంది. రెండేళ్లుగా 'మన ఊరు-మన బడి' పనులు ఎక్కడికక్కడే అసంపూర్తిగా వెక్కిరిస్తున్నాయి. ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పర్యవేక్షణలో పనులు మొక్కుబడిగా సాగుతున్నాయి. జిల్లాలో 539 పాఠశాలల్లో 26,215 మంది విద్యార్థులు చదువుతున్నారు.

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగునీటి, ఆట స్థలాలు అందుబాటులో లేవు. బడుల్లో



ప్రహరీ లేకపోవడంతో పందులు, పశువులు సంచరిస్తున్నాయి. రాత్రివేళల్లోఅసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. వేసవిసెలవుల తర్వాతనేడు పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి.అధికారులు, గుత్తేదారులనిర్లక్ష్యంతో విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. రెండేళ్ల క్రితం మన ఊరు-మన బడి కింద 191 పాఠశాలల్లో రూ.కోట్ల నిధులతో హడావుడిగా పనులు ప్రారంభించినా పావలా వంతు ప్రగతి పూర్తికాలేదు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## సామాజిక వర్గ మధ్యవర్తిత్వంతో

# వైరుధ్యాలను పరిష్కరించుకోవచ్చు

### హై కోర్ట్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్



నర్సంపేట, మార్చి 8 (తెలంగాణ పత్రిక) సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ విభేదాలు, వైరుధ్యాలను ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతి ని కొనసాగించుకోవచ్చునన్నారు. హన్మకొండ కాళోజి కళా క్షేత్రం లో శనివారం కులసంఘాల మీడియషన్ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రమేష్ బాబు, విబి నిర్మలా గీతాంబ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. చిన్న చిన్న తగదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు. పూర్వపు రోజులలో సామాజిక వర్గ పెద్దల సమక్షంలోనే సమూహాల మధ్య నెలకొన్న విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించుకునే వారని పేర్కొన్నారు. సమాజంలో చిన్నచిన్న సమస్యలు తలెత్తిన కోర్టులను, పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారని, అలాంటివి కింది స్థాయిలోనే పరిష్కరించుకుంటే మేలు అని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో కేసులను, తగాదాలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఆ రాష్ట్రంలోని మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా వైరుధ్యాల పరిష్కారానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. తమ చుట్టూ ఉన్న సమూహాలలో నెలకొనే విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించేందుకు ఔత్సాహికులు సామాజిక వర్గ మధ్యవర్తిత్వం వాలంటీర్లుగా సేవలు అందించేందుకు ముందుకు రావాలన్నారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోదయోగ్యమైన రీతిలో వివాదాన్ని పరిష్కరించుకోవడానికి వీలుంటుంది. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లాలో ప్రతి గ్రామాలలో అమలు చేయబడుతుంది. దీనిద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి కె. లక్ష్మణ్ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బి. నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు, మెంబర్ సెక్రెటరీ సి. హెచ్. పంచాక్షరి, వరంగల్, హనుమకొండ, ములుగు, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య, డాక్టర్ దివాకర టియస్, రిజ్వానా భాష షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామనాథ్ కేకన్, కిరణ్ ఖారే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి. జీవన్ గౌడ్, ఎం. రమేష్ బాబు, వివిధ కుల సంఘాల పెద్దలు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సొల్తి సారయ్య గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, తెలంగాణా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, సర్వాయి పాపన్న గౌడ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ గౌడ్, పులి మోహన్ గౌడ్, బీసీ నాయకులు సాంబరాతి మల్లేశం, నీలారాపు నరేందర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్

# కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట తెలంగాణ పత్రిక మార్చి 8: దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల జూనియర్ కళాశాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు విద్యా విధానాన్ని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి హాస్టల్లో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఇటీవలే మంచినీటి సమస్య పరిష్కారం కోసంబోరు మంజూరు చేసిన సందర్భంలో త్వరలో మోటార్ ఏర్పాటు చేసి మంచినీటి సమస్యకు ఇబ్బంది లేకుండా చూస్తానన్నారు ప్రధాన రహదారి నుంచి హాస్టల్ వరకు సీసీ రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు పాఠశాలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని నిధులు కేటాయించి వసతులు కల్పిస్తానన్నారు నెలలో రెండవ శనివారం సందర్భంగా విద్యార్థులను కలవడానికి వచ్చిన తల్లిదండ్రులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి సమక్షంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చే విద్యార్థులను ప్రోత్సహించి విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించారు

## ఘనంగా శ్రీగిరి సంకల్ప సిద్ధి

# శ్రీ వెంకటేశ్వర స్వామివారి తిరు కళ్యాణ మహొత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 08: రాజపేట మండలం రేణిగుంట శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహొత్సవం వేలాదిమంది భక్తజనుల మధ్య జరిగింది. స్వామి వారి తిరుకళ్యాణ మహొత్సవం అత్యంత వైభవంగా దేవస్థానం కమిటీ సభ్యుల భక్తుల ఆధ్వర్యంలో వేద పండితులు వైదిక కార్యక్రమ నిర్వాహకులు యజ్ఞచార్య శ్రీ పాంచరాత్ర ఆగమ పండితులు వైదిక రత్న ప్రవచనా శిరోమణి కళ్యాణ చక్రవర్తి యాగ్నిక విభూషణ్ శ్రీమాన్ మంగళగిరి నవీన్ ఆచార్యులు వేదమంత్రోచనలతో శ్రీ స్వామి వారి కళ్యాణ తంతును అత్యంత వైభవపేతంగా ఘనంగా నిర్వహించారు. కళ్యాణ తంతులో అతి ముఖ్య ఘట్టాలలో కన్యాదానం, జన్ధోపవేతం, జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాలు, వడి బియ్యం విశేషాలను అర్చక స్వాములు వివరించారు. కళ్యాణ అనంతరం భగవత్ భక్తులందరూ హరే రామ హరే కృష్ణ రామనామ సంకీర్తనతో ఆలయ ప్రాంగణం అంతా మారుమోగింది అనంతరం భక్తులకు మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారుఆలయ కమిటీ సభ్యులు గొట్టం రాఘవేందర్ కూర బద్రీనాథ్ ఎల్లారెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాసరావు, పలువురు పుణ్య దంపతులు కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్నారు. భక్తులు శ్రీ స్వామివారి కళ్యాణ మహొత్సవానికి రాజాపేట మండలం లోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ స్వామివారి కళ్యాణ మహొత్సవం తిలకించి అన్నప్రసాదాలు స్వీకరించి శ్రీ స్వామి వారి అమ్మ వార్ల అనుగ్రహంకు పాత్రులైనారు సాయంత్రం రఘునాధపురం వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం భజన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహొత్సవానికి ప్రత్యేక మంటపాన్ని ఏర్పాటు చేశారు విద్యుత్ దీపాలు పూలమాలలు పచ్చని తోరణాలతో అలంకరించారు. శనివారం రోజు పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు సభ్యులు చెప్పారు.

## మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

# అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి

### మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం టౌన్ మార్చి 8( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం ( ) కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, రాబోయే ఐదేళ్లలో కోటి మందిని కోటీశ్వరులుగా తయారు చేసేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న ఆధ్వర్యంలో ఏర్పాటు కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, ఊకంటి గోపాల్ రావు లతో కలిసి పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ముందుగా అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతు ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తున్నదని, ఇందుకోసమే మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నదని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని వీటిని ఓర్వలేకనే బిఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే కాలంలోనూ రాష్ట్రంలో పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.
మహిళా సంఘాల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని స్వయం సహాయక బృందాల సాధికారతకు కల్పించడానికి వారి జీవనోపాధి బలోపేతం చేయడానికి మహిళ శక్తి కార్యక్రమం అమలు చేస్తుందన్నారు. వచ్చే ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్ల బ్యాంకు రుణాలను వడ్డీ లేకుండా అనుసంధానం చేసి వివిధ రకాల మైక్రో ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేస్తూ ఎస్ హెచ్ జి మహిళలకు సాధికారత కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



గంగాధర మార్చ్ 08 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి అని పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ఆర్థిక శక్తిగా ఎదగాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తుందని తెలిపారు. మహిళా సంఘాలు అంటే స్వయం ఉపాధి కాదని పది మందికి ఉపాధిని కల్పించే శక్తిగా ఎదగడం కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని, వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళను మహాలక్ష్మిగా గౌరవిస్తూ మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్ అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య కరుణాకర్, సముద్రల కవిత, అమడగోని భారతి, పుల్ల శ్వేత, శ్రీ లత మరియు మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో

# ఘనంగా మహిళా దినోత్సవం

**- మహిళా సాధికారత, మహిళ అభ్యున్నతి కోసం ప్రజా ప్రభుత్వం, రేవంత్ రెడ్డి సర్కార్ నిరంతర కృషి : మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న-అన్ని రంగాలలో మహిళలదే కీలక పాత్ర-మహిళా శక్తిని కొనియాడిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్లమురళి,వూకంటి గోపాలరావు, నాగ సీతారాములు**



కొత్తగూడెం టౌన్ మార్చి 8( తెలంగాణ పత్రిక):కొత్తగూడెం ( ) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనన్న క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళా సాధికారత కోసం మహిళా అభ్యున్నతి కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఆకాంక్షతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో నిరంతర కృషి సాగిస్తుందని చెప్పారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతా వనిలో ఇంకా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు వేధింపులు కు వ్యతిరేకంగా, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ల బిల్లు సాధన కోసం మహిళా కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, నాగ సీతారాములు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ,సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి, చింతలపూడి రాజశేఖర్ తదితరులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, స్త్రీ లేనిదే సమాజ పురోగతి లేదని, స్త్రీ దైవంతో సమానమని తల్లిగా, చెల్లిగా, అక్కగా, స్త్రీలను గౌరవించాలని ప్రతి మగాడి విజయం వెనుక స్త్రీ శక్తి కీలకమని, శ్రీ లేనిదే కుటుంబ వ్యవస్థ లేదని, స్త్రీ ఔన్నత్యాన్ని కొనియాడారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం మహిళా కాంగ్రెస్ సాగించే ఉద్యమాలకు కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని వారు భరోసా ఇచ్చారు. కేక్ కటింగ్ తో పాటు స్వీట్లు పంచుకున్నారు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్నను నాయకులు పూలమాలలు వేసి సాల్వాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు బాలిశెట్టి సత్యభామ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు కొల్లు పద్మ, రుక్మిణి, భద్రమ్మ, తాటి పద్మ , అనూష, రమాదేవి, వాణి రెడ్డి ,పుష్ప ,హైమ, స్వాతి రెడ్డి ,దివ్య, సుప్రియ, విద్య, విజయలక్ష్మి ,పుష్ప, శాంతి ఉమా, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పీతాంబరం ,సుందర్ రాజ్, కనకరాజు, జానీ భాష ,హరి సింగ్, బాల ప్రసాద్, కనుకుంట శ్రీనివాస్, వాసు, సత్యనారాయణ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## మార్చి 9 న హైదరాబాద్ లో జరిగే

# మహిళా హక్కులపై సెమినార్ ను జయప్రదం చేయాలి

### మామిడి వెంకట్ రెడ్డి ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు-భువనగిరి లో పోస్టర్ ఆవిష్కరణ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 08:అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా న్యాయవాదుల సబ్ కమిటీ ఐలు ఆధ్వర్యంలో 9న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహిళా న్యాయవాదుల హక్కుల పై సదస్సును జయప్రదం చేయాలని భువనగిరి బార్ అసోసియేషన్ ముందు పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని వారు అన్నారు చట్టపరంగా మహిళలకి ఉన్న హక్కులను సమీక్షించి మరిన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చట్ట సవరణలు చేయాలని వారుఅన్నారు. 2019 తర్వాత తెలంగాణ బార్ కౌన్సిల్లో నమోదు చేసుకున్న మహిళా న్యాయవాదులు అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని హెల్త్ కార్డుల్లో మెటర్నిటీ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హైకోర్టు జస్టిస్ రాధా రాణి గారు, జస్టిస్ రజిని గారు,చంకీ రాజ్ గారు,ఐలు నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ శైలజ రాష్ట్ర కన్వీనర్ లు హాజరవుతు న్నారు. కావున రాష్ట్రవ్యాప్తంగా మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఐలూరు జిల్లా సహాయ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ చింతల రాజశేఖర్ రెడ్డి,బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి మట్ట వెంకటేశ్వర్లు,సాంస్కృతిక కార్యదర్శి బొడ్డు కిషన్,జి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెగా లోక్ అదాలత్ ద్వారా కేసులకు

# సత్వర పరిష్కారం జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి

### కోర్టులో ఘనంగా మహిళల దినోత్సవం

వేములవాడ, మార్చి,8, తెలంగాణ పత్రిక. మెగా లోక్ అదాలత్ ల ద్వారా కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి అన్నారు. జాతీయ న్యాయసేవా సాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో మెగా లోక్అదాలత్ జరిగింది. అందులో భాగంగా వేములవాడ కోర్టులో మెగా లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ ద్వారా పరిష్కారానికి అవకాశం ఉన్న కేసులను ఈ అదాలత్ లో పరిష్కరించుకోవాలని సూచించారు. అదాలత్ తీర్పునకు అప్పీల్ ఉండదని అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం రాజీయే రాజమార్గమని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయిని మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి మహిళా న్యాయవాదులను కోర్టు మహిళా సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ, ఏపీపి విక్రాంత్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నాగుల తిరుమల్ గౌడ్ ,విద్యాసాగర్ రావు, రేగుల దేవేందర్ ,పోత్తురు అనిల్ కుమార్, గోపికృష్ణ, కటకం జనార్దన్ ,పెంట రాజు, గొంటి శంకర్ ,నక్క దివాకర్, గుజ్జ మనోహర్ ,బొడ్డు గంగరాజు ,గుండా రవి ,నాగుల సంపత్ కుమార్ ,బీమా మహేష్, గడ్డం సత్యనారాయణరెడ్డి ,గోగికరి శ్రీనివాస్,బొజ్జ నరేష్ , నర్సింగరావు ,మహేష్,అనిల్ ,మల్లేష్ ,జనార్దన్ ,శ్రీకాంత్ ,ఆదిత్య, నాగేంద్రబాబు ,మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ



## మహిళా రక్షణ లేక విద్యార్థినీల రక్షణకై

# కఠిన చట్టాలు అమలు కావాలి ఏ ఐ ఎస్ ఏ ..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి:-8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుంటూ ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ ఏ ఐ ఎస్ ఏ గా నిజామాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ లో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాలా మహిళ నారీమణులను కొందరిని ఆహ్వానించడం జరిగింది అందులో నిజామాబాద్ జిల్లా ప్రభుత్వా ఆసుపత్రిమాజీ సూపర్డెంట్ ని అదే విధంగా తమకు విద్యాబుద్ధులు బోధించినటువంటి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం వీరలక్ష్మి మేడం అదేవిధంగా సీతాదేవి మేడం ను కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ను పిలవడం అదేవిధంగా మహిళలకు రక్షణ కు సంబంధించి కరాటే శిక్షణ ఇస్తున్నటువంటి మాస్టర్ ని పిలవడం జరిగింది వారు మహిళల మీద జరుగుతున్న దాడులకు సంబంధించి అదేవిధంగా మహిళల విద్యార్థినుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సమాజంలో అంతా త్వరగా ఎవరిని నమ్మి మోసపోవద్దని కష్టాల్ని ఇష్టాలు చేసుకొని సమయపాలన పాటించి చదువును కొనసాగించినట్లయితే అనుకున్న లక్ష్యాన్ని చేకూరుతారని వారు సందేశాలు ఇవ్వడం జరిగింది ఈ




కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కమిటీ గర్ల్స్ అధ్యక్షురాలు మేఘన సహాయ కార్యదర్శి అప్పు ఉపాధ్యక్షురాలు వల్లి అదేవిధంగా కోశాధికారి ప్రవళిక ఇంకా కొంతమంది నాయకులు 70 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా తమ మహిళా దినోత్సవ కార్యక్రమం జరుపుకోవడానికి సహకరించిన మీడియా మిత్రులు అందరికీ మరి మరి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## హలో పద్మశాలి చలో హైదరాబాద్

# 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ.

తెలంగాణ పత్రిక.వలిగొండ మార్చ్ 8నేడు హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరగబోయె హలో పద్మశాలి చలో హైదరాబాద్ 17వ అఖిల భారత పద్మశాలి మహాసభకు సంబందించిన పోస్టర్ ఆవిష్కరణ శనివారం మండల కేంద్రంలో వలిగొండ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు సత్యనారాయణ మాట్లాడుతూ అఖిల భారత పద్మశాలి మహాసభకు చేనేత కళాకారులు, పద్మశాలి బాంధవులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నేతలు తౌవుటం నరహరి, బిసి సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి, దొంత శంకరయ్య, గర్ధాసు నర్సింహ్మా గంజి బాలనర్సింహ్మా, ఐటిపాముల కుమార్, ఐటిపాముల ప్రభాకర్, మిర్యాల భాస్కర్,



వెంకటేశం, ఒంగరి రమేష్, విఘ్నేశ్, గంజి వెంకటేశ్వర్లు, యెలగందుల లెనిన్, దొంత శ్యామ్ సుందర్, రచ్చ సంతోష్, మధు మూడుదుడ్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 9 న హైదరాబాద్ లో జరిగే మహిళా

# హక్కులపై సెమినార్ ను జయప్రదం చేయాలి.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 8.మామిడి వెంకట్ రెడ్డి ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులుభువనగిరి లో పోస్టర్ ఆవిష్కరణఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా న్యాయవాదుల సబ్ కమిటీ ఐలు ఆధ్వర్యంలో 9న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహిళా న్యాయవాదుల హక్కుల పై సదస్సును జయప్రదం చేయాలని భువనగిరి బార్ అసోసియేషన్ ముందు పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని వారు అన్నారు చట్టపరంగా మహిళలకి ఉన్న హక్కులను సమీక్షించి మరిన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చట్ట సవరణలు చేయాలని వారు అన్నారు 2019 తర్వాత తెలంగాణ బార్ కౌన్సిల్లో నమోదు చేసుకున్న మహిళా న్యాయవాదులు అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని హెల్త్ కార్డుల్లో మెటర్నిటీ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హైకోర్టు జస్టిస్ రాధా రాణి గారు, జస్టిస్ రజిని గారు,చంకీ రాజ్ గారు, ఐలు నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ శైలజ గారు రాష్ట్ర కన్వీనర్ లు హాజరవుతున్నారు కావున రాష్ట్రవ్యాప్తంగా మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో భువనగిరి ఐలూరు జిల్లా సహాయ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ చింతల రాజశేఖర్ రెడ్డి,బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి మట్ట వెంకటేశ్వర్లు, సాంస్కృతిక కార్యదర్శి బొడ్డు కిషన్, జి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బాలవికాస ఆర్థిక సహకారంతో పాఠశాలలో చేతిపంపు

నర్సంపేట మార్చి 08 (తెలంగాణ పత్రిక) ఆధ్వర్యంలో బాలవికాస ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుగ్గొండి, మండల కేంద్రము నందు విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం కోరిన మీదట బాలవికాస వారి యొక్క ఆర్థిక సహకారంతో పాఠశాల యందు చేతిపంపును వేయడం జరిగింది. ఈ చేతి పంపు ద్వారా నీటిని తీసుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ బాలవికాస గ్రూప్ కి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ యొక్క సహకారం ఇంకా అందించాలని విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఏ రామస్వామి మాట్లాడుతూ ఈ యొక్క చేతి పంపును విద్యార్థిని విద్యార్థులు జాగ్రత్తతో వాడుకొని



కాపాడుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చేతిపంపు నిర్మాణాన్ని దగ్గరుండి పరిశీలించి వేయించడం ఎంతో అభినందనీయమని తల్లిదండ్రులు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా

# దినోత్సవం జరుపుకున్న ఆదివాసీ మహిళలు

శనివారం రోజున మణుగూరు లో ప్రపంచ మహిళా దినోత్సవం శ్రీమతి కుంజ వెంకటరమణ పంజాబీక్షం మాజీ ఎమ్మెల్యే గారి నాయకత్వంలో జరిగినది... ముందుగా ఆదివాసి పోరాట వీరుడు కొమరం భీమ్ గారికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి తగినంతరం ఊరేగింపుగా వెళ్లి సమితి సింగారంలో ఉన్న పద్మశాలి భవనం లో మహిళలకు సన్మానం చేసి సభ కార్యక్రమం నిర్వహించినైనది... ఈ యొక్క కార్యక్రమం తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలె%శీ% కోటి ఆధ్వర్యంలో నిర్వహించనైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ చందా లింగయ్య దొర పాల్గొన్నారు... వారితోపాటు జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర, పినపాక మండల అధ్యక్షులు కొమరం శీను, ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య మణుగూరు తుడుం దెబ్బ నాయకులు కొమరం సైదులు, మడకం శ్రీను, తదితరులు పాల్గొన్నారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కుంజా వెంకటరమణ తన ఉపన్యాసంలో... ఆదివాసీ మహిళలు ఐక్యతతో... మహిళల సమస్యలపై పోరాడి మన హక్కులను, అభివృద్ధిని సాధించుకోవాలని పిలుపునిచ్చారు దాదాపు 100 మంది మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు... ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ చందా లింగయ్య దొర మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా... మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ... మహిళా లోకం మేల్కొంటేనే మానవజాతికి మనుగడ చేకూరుతుందని ఆనాడు శ్రీమతి ఇందిరా గాంధీ గారి నాయకత్వంలో... మహిళలకు సమాన హక్కు, పేదరిక నిర్మూలన, వెట్టి చాకిరి, భూమిలేని వారికి భూమి, అంటరానితనం నిర్మూలన, భూ సంస్కరణలు, మహిళలకు డ్వాక్రా గ్రూపులు %×ణాూ% లు, %ణ=ణూ% లు మొదలగు 20 సూత్రాల పథకం దేశంలో అమలు చేసి మహిళలు అబలలు కాదు పరాశక్తులు అని నిరూపించుకున్న



ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు... ఈ ఉత్సవ కార్యక్రమంలో... ఈ క్రింది మహిళా నాయకులను సన్మానించనైనది... 1) కుంజ వెంకటరమణ %ఖ/శీ% కుంజ బిక్షం మాజీ ఎమ్మెల్యే, 2) కాయం తిరుపతమ్మ మాజీ సర్పంచ్ సాంబయ్య గూడెం 3) మడి గౌతమి దమ్మకపేట 4) కుంజ ఆదిలక్ష్మి పగిడేరు 5) ఏనిక మంగమ్మ బాయి కునారం 6) పూణెం విజయలక్ష్మి మణుగూరు 7) పొడెం నరసమ్మ భూపాలపట్నం 8) గనిబోయిన కోటేశ్వరమ్మ 9) పూనెం సావిత్రి సాంబాయిగూడెం 10) పాయం జ్యోతి సాంబాయి గూడెం 11) కన్నెబోయిన స్వరూప సాంబాయిగూడెం 12) పూణెం ఉషారాణి సాంబాయిగూడెం 13) పూనెం సీత సాంబాయి గూడెం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...త్వరలో ఆదివాసి మహిళా సంఘం ఏర్పాటుకు తీర్మానించినారు

## డఫోడిల్స్ సి.బి.ఎస్.ఈ పాఠశాలలో

# మెగా ఉచిత వైద్య శిబిరం

- సమానత్వం కోసం సాగిన సమరమే ఈ మహిళా దినోత్సవం
- డఫోడిల్స్ సి.బి.ఎస్.ఈ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్
- మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నర్సంపేట మార్చి 08 (తెలంగాణ పత్రిక) సమానత్వం కోసం సాగిన సమ రమే ఈ మహిళా దినోత్సవం అని డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు. శనివారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఉచిత వైద్య శిరాన్ని నిర్వచించి మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకుని భారీ ఎత్తున్న మెగా ఉచిత శిబిరాన్ని కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో ప్రారంభించి ప్రత్యేకంగా మహిళలకు సాధారణ పరీక్షలతో పాటు క్యాన్సర్ పై అవగాహన మధుమేహం,అధిక రక్తపోటు ఇంకా వివిధ రకాలైన పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కావలసిన మందులు అందజేసి ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ.. మహిళ అబల కాదు సబల అని నేటి బాలికలు ధైర్యంగా ఆత్మ స్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని సమానత్వం, సమాన అవకాశాలు, సాధికారతను సాధించేలా మహిళలు ముందుకు నడవాలని ఆకాంక్షించారు. మనకు జన్మనిచ్చిన తల్లులకు, మహిళా చైతన్యం, హక్కుల కోసం పోరాడిన చదువు మూలమైన తల్లి సావిత్రి బాయి పూలే, సేవకు నిలువెత్తు చిహ్నమైన మదర్ థెరిస్సా, పోరాటానికి ప్రతిరూపమైన చాకలి ఐల్లవ్వ, సామ్రాజ్యవాదంపై పోరాడిన మట్టిబిడ్డలు సమ్మక్క సారలమ్మకి ఇంకా వివిధ రంగాల్లో రాణించిన, రాణిస్తున్న, ప్రజా పోరాటాల్లో భాగమై శ్రమిస్తున్న ఎందరో,




మరెందరో స్ఫూర్తికెరటాలైన వారందరికీ సెల్యూట్ చేస్తున్నాం. సమానత్వం కోసం సాగిన సమరమే ఈ దినోత్సవం కాబట్టి ఆకాశంలో సగ భాగమైన మహిళలు అవకాశాల్లో, అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదగాలన్నారు. శ్రమలో పుట్టి, పెరుగుతున్న శ్రామిక నారీమనులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగ పాఠశాల విద్యార్థుల తల్లులతో నిర్వహించినా క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమములో వైద్య అధికారులు, పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత డ్రగ్స్ రవాణా చేస్తున్న వారిని

# పట్టుకున్న ఇన్ఫోస్మెంట్ అధికారులు

కామారెడ్డి, మార్చ్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)అక్రమంగా నిషేధిత డ్రగ్స్ రవాణా చేస్తున్న వ్యక్తులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల బృందం శనివారం పట్టుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తరలిస్తున్నట్లుగా సమాచారం రావడంతో ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి కామారెడ్డికి చెందిన మధుసూదన్ చారి తాండూర్ మండలం అక్కపల్లి గ్రామానికి చెందిన విట్టల్ గౌడ్ గుండారం వెంకా గౌడ్ లను అదుపులోకి తీసుకున్నారు వీర ముగ్గురు సదాశివ్ నగర్ మండలం బొంపల్లి గ్రామానికి చెందిన సురేష్ గౌడ్ ఇంటి వద్ద ఆల్ఫాజోమ్ కొనుగోలు చేశారు ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడు ముగ్గురితోపాటు విక్రయదారుడు సురేష్ గౌడ్ పై కూడా కేసు నమోదు చేశామని ఒక బైక్ను స్వాధీనం చేసుకున్నట్లు



పోలీసులు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ స్వప్న ఏఎస్ఐలు రాజ్ కుమార్ విక్రమ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జనసేన నాయకుల ఆధ్వర్యం లో

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



కోరుట్ల, తెలంగాణ పత్రిక, మార్చి 8.యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువుంటారు అని విశ్వసించే సంస్కృతి మనది అదే భావంతో నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కోరుట్ల పట్టణంలో కోరుట్ల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని మహిళా పారిశుధ్ధ కార్మికులకు ఘనంగా సన్మానించి టవల్స్ మిఠాయిలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వొద్నాల రామారావు మాట్లాడుతూ రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు అలాగే తెలంగాణ హైకమాండ్ ఈ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించడంతో ఈ వేడుకలు నిర్వహిస్తునం అని తెలియజేస్తూ ఎల్లప్పుడూ స్త్రీలకి తగు గౌరవం ఇస్తూ వారికి సముచిత స్థానాన్ని అన్నిరంగాల్లో కల్పించే ఏకైక పార్టీ జనసేన అని ముందు ముందు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తెలియజేశారు అలాగే యువనాయకులు సాయికృష్ణ మాట్లాడుతూ స్త్రీ లేనిది సమస్త లోకం లేదు అని నేడు ఇంత పెద్ద ఆర్థిక వ్యవస్థ నడిపిస్తున్న ఆర్థిక మంత్రిని మరియు ఎంతో మంది మహిళా క్రీడకరిణులని స్ఫూర్తిగా తీసుకోని విద్యార్థినులు కూడా దేశ భవిష్యత్తు నిర్మాణంలో ముందు ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసైనికులు విజయ్, శశి,సంపత్, సురేష్, శ్రీనివాసచారి, ప్రశాంత్, సంజీవ్, రిషి, సంతోష్, మహేష్, అనిల్,అభినవ్, రంజిత్ లు పాల్గొన్నారు

# సంకట విమోచన హనుమాన్ మందిర్' వినాయక్ నగర్ సభ్యుల విరాళం

### మాలాంటి వాళ్ళకై మానవతావాదులు మరింత మంది ముందుకు రావాలి-స్నేహ సొసైటీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 8:- శనివారం రోజు స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ వారి దివ్యాంగుల పాఠశాలలో సంకట విమోచన హనుమాన్ మందిర్ వినాయక నగర్ సభ్యులు దివ్యాంగుల కొరకు రెండు క్వింటాళ్ల బియ్యం 30 కిలోల పప్పు 8 కిలోల చింతపండు విరాళంగా అందించారు ఈ కార్యక్రమంలో సంకట విమోచన హనుమాన్ మందిర్ సభ్యులు కె.రామనారాయణ, ఏ. జగదయ్యా, కుందెన తులసిదాసు, మచ్చ రామచందర్, మరియు స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య అంధుల



ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి దివ్యాంగ బాలలు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలి :రేవూరి



వరంగల్ జిల్లా మార్చి 08 (తెలంగాణ పత్రిక) కొమ్మల జాతర ప్రాంగణ ఆవరణంలో విద్యుత్, తాగునీటి సరఫరా, వైద్యశాఖ, పోలీస్, పంచాయతీ రాజ్,రెవెన్యూ, పారిశుద్ధ్యం, తదితర సంబంధిత శాఖల అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

అంతకుముందు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అలాగే జాతర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ..విద్యుత్, తాగునీటి సరఫరా, వైద్యశాఖ, పోలీస్, పంచాయతీ రాజ్,రెవెన్యూ, పారిశుద్ధ్యం, తదితర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.జాతరకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక శ్రద్ధతో కలిసి పని చేయాలన్నారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు మంచినీటి వసతి, అత్యవసర సమయాల్లో చికిత్స అందించేందుకు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు.భక్తుల దర్శనం కోసం అవసరమైన క్యూలైన్లు, ఇతర సదుపాయాలు కల్పించాలని,విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# నిజామాబాద్‌లో బీజేపీ ఎంఐఎం మధ్యే పోటీ..

**- ఎంపీ అరవింద్**
**-100 కోట్లతో కూడిన నవోదయ విద్యాలయాన్ని రాకుండా అడ్డుకుంటున్నారు.**
**-మాజీ మంత్రిపై నిప్పులు చెరిగిన ఎంపి అరవింద్**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధితెలంగాణ పత్రిక మార్చ్:- 8**లి నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి చిడ పురుగుల తయారయ్యాడని ఎంపీ అరవింద్ ఘాటుగా విమర్శించారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన చిట్ చాట్ సమావేశంలో ఆయన మాజీ మంత్రిపై మండిపడ్డారు. సుదర్శన్ రెడ్డి వల్ల జిల్లాకు నయా పైసా లాభం లేదని ఆరోపించారు. కేంద్రాన్ని ఒప్పించి 100 కోట్ల తో జిల్లాకు జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయిస్తే సుదర్శన్ రెడ్డి అడ్డుకట్ట వేయడం సమంజసం కాదన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ కి సంబంధించి ప్రైవేట్ భూమిని కేటాయిస్తూ ప్రతిపాదనలు పంపడం అడ్డుకునే ప్రయత్నంలో భాగమేనన్నారు. ప్రవేట్ భూమితో కూడిన ప్రతిపాదనలు పంపితే కేంద్రం తిరస్కరించిందని ఈ సందర్భంగా వెల్లడించారు. జక్రన్ పల్లి వద్ద నవోదయ విద్యాలయ ఏర్పాటుకు చేస్తే అక్కడ ఏర్పాటు చేయడం ఇష్టం లేని సుదర్శన్ రెడ్డి బోధన్ ప్రాంతానికి తరలించడం వెనుక అభివృద్ధిని అడ్డుకోవడమే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓకే చేసిన నవోదయ ప్రాజెక్టును సుదర్శన్ రెడ్డి ఈగోతో, భూపతి రెడ్డిపై ఉన్న ఈర్ష తోనే ఆయన నియోజకవర్గం కు నవోదయ రావద్దన్న కుట్రలో భాగంగానే సుదర్శన్ రెడ్డి అడుగడుగునా అడ్డుపడుతున్నారని అరవింద్ ఆరోపించారు. మైనార్టీ ప్రాంతంలో ఏర్పాటు చేయడం సమంజసం కాదని, ఇది జవహర్ నమాజ్ విద్యాలయం కాదని జవహర్ నవోదయ విద్యాలయమని ఏద్దేవా చేశారు. రాష్ట్రంలో 7 నవోదయ ప్రాజెక్ట్ లకు స్థలపర్యవేక్షణ లో భాగంగా కోరుట్ల లో, నిజామాబాద్ లో రెండు నవోదయ పాఠశాలలకు ఎమ్మెల్యే లను ఒప్పించి ముఖ్యమంత్రి తో మాట్లాడి మంజూరు చేయించానన్నారు., బద్నాం అయినా సరే జక్రాన్ పల్లి మండలం కలిగొట్ లో నవోదయ పాఠశాల నిర్మించాలని చూస్తుంటే, ప్రపోజల్ పంపకుండా ఇద్దరు ఎమ్మెల్యే లు పోకడ, ఈగో కు పోయి సుదర్శన్ రెడ్డి నిజాం షుగర్ ఫ్యాక్టరీ స్థలం ప్రపోజల్ పంపరన్నారు. అదేమన్నా సుదర్శన్ రెడ్డి జాగిరా అని ప్రశ్నించారు? హోమ్ మంత్రి అవుతా పోలీసుల గాడిలో తిరుగుతా అంటుండు ముందు నువ్వు గాడిలో లేవు అది చూసుకో, నువ్వు జిల్లాకు పట్టిన చీడపురుగు అని మండిపడ్డారు. ఎందుకు నీవు నిజాం షుగర్ ఫ్యాక్టరీ స్థలం ఢిల్లీకి ప్రతిపాదనలు పంపినావో మాకు తెలుసనీ, ఇతనాల్ ఫ్యాక్టరీ నిర్మించేందుకే అని అన్నారు. రాష్ట్ర మంత్రి చేయాలనుకునేటోడు చేయవలసిన పనులు ఇవి కావని, ఇలాంటి వారి వాళ్ళ జిల్లా వెనకబడి పోయిందని ఏద్దేవా చేశారు. తాను ఎంపీగా గెలిచినప్పుడు జిల్లాలో పది పై ఓవర్లు నిర్మించాలని కంకణం కట్టుకున్నానని ఇప్పటివరకు ఐదు పూర్తయినవని వచ్చే సంవత్సరం రెండు పూర్తి అవుతాయని



అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రుల ఉపాధ్యాయ బిజెపి పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారని ఇందుకు బిజెపి కార్యకర్తలు కృషి ఎంతో ఉందని మోడీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వల్లనే 85 శాతం ఓట్లతో గెలుపొందారని తెలిపారు. ముఖ్యమంత్రి లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణ పైన తమకు నమ్మకం లేదని, బీసీ జనాభా కోటి మంది లెక్కలు గాయబ్ చేసిందని, పర్సంటేజ్లు ఎలా కరెక్ట్ అవుతాయని 4.5 కోట్లు బదులుగా 3.5 కోట్లు చూపించిందని తెలిపారు. రానున్న ఎన్నికలలో నిజామాబాద్ జిల్లాలో బిజెపి, ఎంఐఎం పార్టీలు గెలుస్తాయని అన్నారు. ఖైరతాబాద్ లో బై ఎలక్షన్లు వస్తాయని బిజెపి తప్పక గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కుల చారి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ ఆకస్మిక మృతి

**- అంత్యక్రియలకు రూ.5వేల ఆర్థిక సాయం అందించిన హరీశ్ రావు**



**నంగునూరు, మార్చి 8 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయపల్లి పంచాయతి పరిధిలోని భాష గూడెం కు చెందిన జంగిటి మల్లయ్య(55) శుక్రవారం సాయంత్రం ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు. జంగిటి మల్లయ్య ఆటో నడిపి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ప్రతిరోజు తిమ్మాయి పల్లి నుంచి నర్మెట ఉన్నత ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులను తన ఆటోలో తీసుకెళ్లేవాడు. దీనిలో భాగంగానే శనివారం సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తర్వాత విద్యార్థులను తీసుకువచ్చేందుకు ఆటోతో నర్మెటకు వెళ్లి పాఠశాల వద్ద విద్యార్థుల కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ క్రమంలో అకస్మాత్తుగా గుండెపోటుతో అక్కడికక్కడే నర్మెట గ్రామంలో చనిపోయాడు. దీంతో మల్లయ్య భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలు భాగ్యలక్ష్మి, రేణుక కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీలో సీనియర్ కార్యకర్త అయిన జంగిటి మల్లయ్య చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీశ్ రావు రూ.5వేల తక్షణ ఆర్థిక సాయం చేశారు. ఈ డబ్బులను తిమ్మాయిపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు మల్లయ్య కుటుంబ సభ్యులకు శనివారం అందించారు.

# మెగా హెల్త్ క్యాంపు నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే,



**మేడ్చల్ జిల్లా ప్రతినిది / ఉప్పల్‌మార్చ్ 8( తెలంగాణ పత్రిక )**చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఫేస్ 3 ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆర్ ఆర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంపు నీ ఏర్పాటు చేసిన ఫేస్ 3 ఇండస్ట్రియల్ వాళ్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి, చైర్మెన్ రూషి రెడ్డి, గోపాల్, గోవింద్ రెడ్డి, ప్రెసిడెంట్ మియ్యపురం రమేశ్, సునీల్, వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ బబ్బర్ ఆలీ సతీష్ బి




ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ బయలుదేరిన నిర్మల్ గ్రామీణ అభివృద్ధి శాఖ బృందం

**'షి ఇన్స్ పైర్' ఆరవ ఎడిషన్ అవార్డుల్లో భాగంగా హైబిజ్ అవార్డ్ అందుకోనున్న నిర్మల్ మహిళామణులు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 8:-** నేడు హైదరాబాదులో నిర్వహించే మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు, శనివారం నిర్మల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు వారి సిబ్బందితో కలిసి బయలు దేరారు. ఆ శాఖకు లభించిన అవార్డు అందుకోవడానికి శనివారం గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు సిబ్బందితో కూడిన బృందం నిర్మల్ నుంచి హైదరాబాదుకు బస్సులో బయలుదేరింది. నేడు జరగబోయే కార్యక్రమంలో 'షి ఇన్స్ పైర్' ఆరవ ఎడిషన్ అవార్డుల్లో భాగంగా హైబిజ్ అవార్డును అందుకోనున్నారు. హైదరాబాద్ వెళ్లిన వారిలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి, ఇతర అధికారు, ఎస్ హెచ్ జి మహిళలు, తదితరులు ఉన్నారు.





# కేఫెడ్ స్వచ్ఛంద సంస్థ నందు ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**వాజేడు తెలంగాణ పత్రిక మార్చి 8.** వెంకటాపురం, వాజేడు మండలాల మహిళలతోమొదటిగా 250 మంది మహిళలతో వెంకటాపురం అంబేత్కర్ సెంటర్ నుండి భారీ ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం కనులకు కనువిందుగా వివిధ కార్యక్రమాలతో దాదాపు మధ్యానం మూడు గంటలవరకు నిర్వహించటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పలువురు మహిళలను వారియొక్క ప్రతిభను గుర్తించి వారిని సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో చైల్డ్ డెవలప్మెంట్ అథారిటీ నుండి హరికృష్ణ గారు, సీత దేవి గారు, శివ గారు, సూర్యనారాయణ గారు, %ఝటవం% సంస్థ డైరెక్టర్ గారు, కేజీబీవీ టీచర్ శిరీష మేడం,వెంకటాపురం ఫాదర్ గారు పలువురు ప్రముఖులు వివిధ విభాగాల నుండి హాజరు కావటం జరిగింది. ముఖ్యం గా 300 మహిళలు పలు ప్రదేశాలనుండి వచ్చి %ఝటవం% చేస్తున్న కార్యక్రమాలను అభినందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం పలు ఆటపాటలు, డ్యాన్స్ లు,మరియు కరాటే విన్యాసాలతో ఎంతో మంది నీ ఆకట్టుకొంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహిళా సాధికారత అవసరం అని, అన్ని విభాగాలలో మహిళలు ముద్దుండాలి అని, వారియక్కో అభివృద్ధి కోసం గవర్నమెంట్ ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమం మహిళా దినోత్సవ కేక్ కట్టింగ్ తోటి ముగిసింది. %ఝటవం% సంస్థ వారు మహిళదినోత్సవం సందర్భం గా అందరికీ బహుమతులు ఇచ్చి వారిని ప్రోత్సహించడం జరిగింది

# జాతీయ మెగా లోక్ అదాలత్ లో 3073 కేసులు పరిష్కారం

**సిద్ధిపేట, మార్చి 08 (తెలంగాణ పత్రిక):** జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం 3,073 కేసులు పరిష్కారం అయ్యాయని సిద్దిపేట పోలీసు కమిషనర్ డాక్టర్ అనురాధ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న 307 ఐ.పి.సి. కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఎం వి యాక్ట్, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 2,747 కేసులు, ఈ పెట్టి కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన తదితర 19 పెట్టి కేసులు కలిపి మొత్తం 3073 కేసులు జాతీయ మెగా లోక్ అదాలత్ లో పరిష్కారం అయ్యాయని వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది 15 రోజులుగా కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించారని చెప్పారు. దీంతో టార్గెట్ కు మించి కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. కేసుల పరిష్కారంలో జిల్లా పదో స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు కృషి చేసిన జిల్లాలోని పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు.



త్వరలో కోర్టు సిబ్బందికి, ప్రతిరోజు పర్యవేక్షణ చేసిన ఇన్స్పెక్టర్ కమలాకర్ తదితరులకు త్వరలో రివార్డులను అందజేస్తామని తెలిపారు.

# రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు అరుణ్ పటేల్,

**- మేడ్చల్ జిల్లా బదిరెడ్డి ఉప్పల్**



మార్చి 8 ( తెలంగాణ పత్రిక )శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్. ఈ మీరేకు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఉప్పల్ అసెంబ్లీ లో ఉన్న డివిజన్ లలో యూత్ కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయాలనీ ఆదేశాలు ఇవ్వడం



జరిగింది. డివిజన్ మరియు నియోజకవర్గం కమిటీ లు త్వరలో అధ్యక్షుడితో కలిసి పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. యూత్ కాంగ్రెస్ బలోపేతం కొరకు తను వొంతు సహకారం అందిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కరిక్రమంలో మల్లాపూర్ అధ్యక్షులు జయంత్ మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ కమిటీ వినేష్ పర్వేష్ రేవంత్ పాషా సాయి రఘు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# పాల్ టెక్నిక్ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మోక్షిత్ ఇంటిగ్రేటెడ్ యూత్ సొసైటీ బోధన్ ఆధ్వర్యంలో...**

**కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 8.**కోటగిరి మండల కేంద్రంలోని పాల్ టెక్నిక్ కళాశాలలో మోక్షిత్ ఇంటిగ్రేటెడ్ యూత్ సెక్రెటరీ బోధన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా.. పాలిటెక్నిక్ కళాశాలలోని అధ్యాపకురాలకు విద్యార్థినిలకు పెన్నులను అందజేశారు. అనంతరం కళాశాలలోని అధ్యాపకురాలకు పూలదండ వేసి శాలువాతో ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజ అభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర అని కొనియాడారు. ప్రతి కుటుంబంలో మహిళలే పొదుపు చేయటంలో ముందంజలో ఉంటారని తెలిపారు. నేటి సమాజంలో పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు.




దేశ ఖ్యాతి పెంచడంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోక్షిత్ ఇంటిగ్రేటెడ్ యూత్ సొసైటీ బోధన్ అధ్యక్షురాలు కొత్తపల్లి పార్వతి కార్యదర్శి రమేష్ కళాశాల అధ్యాపకుల బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరైన రజిత పరమేశ్వర్ రెడ్డి,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 8 (తెలంగాణ పత్రిక)**ఉప్పల్ డివిజన్ లోని పలు కాలనీల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టీవీ కాలనీ, ఉప్పల్ బాగాయత్ లో జరిగిన వేడుకలలో రజితపరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన



పలు రకాల పోటీలలో ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భాగాయత్ అసోసియేషన్ ,టీవీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# వేములవాడ ప్రాంతీయ హాస్పిటల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**వేములవాడ, మార్చి,8, తెలంగాణ పత్రిక.** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి లో సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య ఆర్ ఎం ఓ డాక్టర్ రవీందర్ మరియు డాక్టర్ అనిల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులు అందరిని ఘనంగా సన్మానించడం జరిగినది. పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ సందర్భంగా నర్సింగ్ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.



# రెండు మండలాల మధ్య సాగునీటి పంచాయితీ.?

## - ఎల్డీ 10 నుంచి డీ3 కాల్వలకు నీటి మళ్లింపులో వాగ్వివాదం
## - ఎల్డీ10 కు గండి..!



**నంగునూరు, మార్చి 08 (తెలంగాణ పత్రిక):** రంగనాయక సాగర్ కుడి కాలువ నుంచి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలానికి ఎల్డీ10 కాలువ ద్వారా సరఫరా చేసే సాగు నీటిని ధూల్ మిట్ట మండలంలోని గ్రామాలకు తరలించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాన్ని శనివారం నంగునూరు మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో రైతులు అడ్డుకున్నారు. ధూల్ మిట్ట మండలానికి చెందిన కమలాయ పల్లి, దానం పల్లి గ్రామాలకు చెందిన రైతులు అక్కడికి చేరుకోవడంతో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. నంగునూరు మండలంలోని గ్రామాలకు రంగనాయక సాగర్ కుడి కాలువ నుంచి



ఎల్డీ10 కాలువ ద్వారా సాగు నీరు సరఫరా అవుతోంది. మండలంలోని తిమ్మాయిపల్లి నాగరాజు పల్లి గ్రామాల మధ్య ఈ కాల్వ ఎత్తు ప్రదేశం ఉంది. దీంతో కాల్వలో దానం పల్లి, కమలాయ పల్లి గ్రామాల మధ్య పైపులైన్ నిర్మించారు. ఈ పైపులైను ద్వారా సాగు నీరు నాగరాజు పల్లి చెరువు, నంగునూరులోని పెద్ద చెరువు, మైసమ్మ చెరువు, చౌడు చెరువు, అక్కెనపల్లి పెద్ద(మోయ తుమ్మెద) వాగులోకి పారుతుంది. దేవాదుల ప్రాజెక్టు నీటిని తపాసు పల్లి రిజర్వాయర్ నుంచి కమలాయ పల్లి చెరువులోకి సాగునీటిని సరఫరా చేసే 3డీ కాలువ దానం పల్లి, కమలాయ పల్లి గ్రామాల మధ్య నుంచి వెళ్ళుతుంది. ఈ 3డీ రంగనాయక సాగర్ కుడి కాలువ నుంచి వచ్చే ఎల్డీ10 కాల్వకు సమీపంలో ఉంతుంది. తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి 3డీ కాలువ ద్వారా కొంతకాలంగా సాగు నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో దూల్మిట్ట మండలంలోని గ్రామాలలో పొలాలకు సాగునీరు అందడం లేదు. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని దానం పల్లి, కమలాయ పల్లి గ్రామాల మధ్య ఉన్న ఎల్డీ10 కాల్వ పైపులైనుకు గండి పెట్టి 3డీ కాలువలోకి సాగునీటిని మళ్లించే పనులను



అధికారులు శనివారం చేపట్టారు. విషయం తెలుసుకున్న నంగునూరు మండల బీఆర్ఎస్ నేతలు, రైతులు అక్కడికి చేరుకొని అడ్డుకున్నారు. దూల్ మిట్ట మండలానికి చెందిన రైతులు అక్కడికి చేరుకోవడంతో రెండు మండలాల రైతుల మధ్య తీవ్రస్థాయిలో తోపులాట జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న సాగు నీటిని తాము అనవసరంగా వాడుకోవడం లేదనీ, తమ పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు సాగునీటిని సరఫరా చేయాలని అడుగుతున్నామని, తామూ రైతులమేనని దూల్మిట్ట మండల రైతులు నంగునూరు మండల నాయకులతో వాదించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే ఎల్డీ10 కాలువ నుండి డి3 కాల్వకు తాత్కాలికంగా సాగు నీటిని తరలిస్తున్నటు నీటి పారుదల శాఖ ఏఈ రాజు వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. దీంతో నంగునూరు మండలం నాయకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. పనులు కొనసాగిస్తున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు.

## వేములవాడ యువ చైతన్య దీపం పౌండేషన్ ద్వారా అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు




**వేములవాడ, మార్చి, 8, తెలంగాణ పత్రిక.** వేములవాడ యువచైతన్య దీపం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళల దినోత్సవ కార్యక్రమాన్ని ఫౌండేషన్ మహిళా సభ్యుల నడుమ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. నేటి ఆధునిక సమాజంలో మహిళలు విద్యా, ఉద్యోగ, చిన్న చిన్న వ్యాపారాల అవకాశాలు కల్పించుకుని అభివృద్ధి చెందాలని సమస్త వ్యవస్థాపకులు శేఖర్ సేనాపతి గారు ఈ సందర్భంలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ పట్టణ వాస్తవ్యురాలు మహిళ సోదరీమణులు జ్యోతి మేడం అలాగే ఫౌండేషన్ వేములవాడ ఇన్చార్జి పందుల సుమ , సంస్థ సభ్యులు చొక్కాల మమత, బోయిని స్రవంతి, చొక్కాల రజిత, సామంతుల శ్రీజ, సామంతుల స్వప్న, మోటం నర్మద, మోటం నగ్మా తదితరులు పాల్గొని మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఆకలిపోరాటంలో బువ్వ నోటికి అందకముందే యమపాషానికి నవ యువకుడు బలి,

**ఎల్లారెడ్డి పేట మండలం తెలంగాణ పత్రిక/తేది మార్చ్** 8తల్లి వ్యవసాయ కూలి.తండ్రి బతుకు దెవురువు కోసం కనిపించకుండా వెళ్లిపోవడం తో తమ్ముడు సురేషుచదువు భాధ్యత తల్లి పోషణ భాధ్యత తో చదువు మధ్యలో ఆపుకుని కుటుంబం పోషణనకు శుభ కార్యాలకు డిజె టేంట్ హౌస్ లో దినసరి కూలీ గా రోజువారి కూలీ తో కుటుంబాన్ని గత కొన్ని సంవత్సరాలుగా పోషించుకుంటూ వస్తున్న నమలికొండ నూతన్ 28 సంవత్సరాల యువకుడు తన తల్లి కూలి పనులుకు వెళ్ళగా తల్లి మరియు తమ్ముడి కోసం వంట చేసే సమయంలో అగ్ని ప్రమాదం జరగడం ఆకలితో ఉన్న ముగ్గురు కోసం బువ్వ వండుతుండగా హఠాత్తుగా వండుతున్న బువ్వ నూటికి చేరకుండానే యమపాశం నూతనకు చుట్టుకొని గ్యాస్ స్టవ్ పొయ్యి మీద పడి మొత్తం శరీరం అంటుకొని కాలిపోతున్న సమయంలో చుట్టుపక్కల వారు గమనించి గాంధీ హాస్పిటల్ కు తరలించారు .రెండు నెలల క్రితం జరిగిన ఈ సంఘటన వల్ల ఒక్కడు బువ్వ కోసం ఇది పోరాటం ఈ పోరాటంలో అనుకోకుండా ముగ్గురు కుటుంబ సభ్యుల కు నోటికి బువ్వ అందకుండానే బువ్వ ఉ డుకుతుండగానే అనుకోకుండా హఠాత్తుగా అప్పటిదాకా ఆరోగ్యంగా ఉన్న నవ యువకుడు నమలికొండ నూతన్ మండుతున్న స్టవ్ మీద స్పృహ కోల్పోయి వెలుగుతున్న గ్యాస్ సిలిండర్ పొయ్యి మీద పడి తీవ్ర గాయాలయి ఒల్లంతా కాలిపోవడం గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే గాంధీ హాస్పిటల్ లకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం అకాల మృత్యువాత పడడం ఒక నిరుపేద కుటుంబం కు చెట్టంత అ ఎదిగిన కొడుకు హఠాత్తుగా చనిపోవడంతో తల్లి మరియు తమ్ముడు దానితోపాటు గ్రామస్తులు అంతా కన్నీటి శోక యాగంలో మునిగిపోయారు. రెండు నెలలు గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు హఠాత్ మరణం చెందడం రాజన్నపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఓ యువకుడు ఇంట్లో సిలిండర్ మీద వంట చేస్తూ కళ్ళు తిరిగి స్టవ్ మీద పడిపోవడంతో మంటలు వ్యాపించి శరీరం పూర్తిగా అంటుకోగా హాస్పిటల్లో చికిత్స పొందుతూ చనిపోయాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన నమలికొండ నూతన్ (28) రెండు నెలల క్రితం తన అమ్మ ఊరెల్లగా ఇంట్లో వంట చేస్తూ కళ్ళు తిరిగి స్టవ్ పై పడిపోవడంతో వెంటనే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ కు తరలించగా 60% శరీరం అంటుకుందని డాక్టర్లు పేర్కొనడంతో మెరుగైన వైద్యానికి హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందిస్తుండగా శనివారం చనిపోయాడు. మృతునికి తల్లి రాజవ్వ, తమ్ముడు నరేష్ ఉన్నారు. రాజన్నపేట గ్రామస్థులు మొత్తం ప్రభుత్వానికి ముకుమ్మడిగా ప్రాధేయ యావత్తు గ్రామం పై నిరుపేద కుటుంబం దీనమైన ఘోరమైన పరిస్థితి గమనించి మండలంలో జిల్లాలో ప్రభుత్వ అధికారులు మరియు రాజకీయ నాయకులు సామాజిక సేవా కార్యకర్తలు వీరి కుటుంబాన్ని ఆదుకోవడానికి తమ వంతు సహాయాన్ని ఈ సహాయం అందితే గాని తమ్ముడు మరియు తల్లి జీవితం ముందుకు పోలేని పరిస్థితి ఇంత ఘోరమైన పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ మానవత్వంతో రాజకీయ నాయకులు అధికారులు మరియు సామాజిక సేవా కార్యకర్తలు తమ వంతు సహాయం అందించాలని యావత్తు గ్రామం మొత్తం శోక సముద్రమై నెలకొని ఉన్నది. దయచేసి మానవత్వం కలిగిన వ్యక్తులు సంస్థలు వ్యవస్థలు రాజకీయ నాయకులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అందించే వ్యవస్థలు తమ వంతు సాధ్యమైనంతవరకు అండగా ఏదైనా ఈ కుటుంబాన్ని ఆదుకొని చనిపోయిన నూతన యొక్క తమ్ముడు మరియు తల్లికి ఆత్మస్థైర్యం ఇస్తూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని యావత్తు గ్రామం







కోరుకుంటున్నాను దయచేసి ఈ విషయాన్ని మరి ఒకసారి పరిశీలించి మీ ఆపన్న హస్తం కోసం నూతన్ అకాల మృతి పట్ల యావత్తు కుటుంబం రాజన్నపేట గ్రామం మొత్తం కుటుంబం కళ్ళల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు మృతుడు నూతన్ యొక్క కుటుంబ ఫోన్ పే నెంబర్9347935703.

## ఆపదలో ఆపన్న హస్తం అందించిన జై భీమ్ యూత్ పొతారం

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబరిపేట్ గ్రామానికి చెందిన కుక్కునూరి గంగా నర్సయ్య కు తన రెండు కిడ్నీలు చెడిపోవడంతో అతని వైద్యానికి జై భీమ్ యూత్ సభ్యులు పొతారం తరుసపున 13400/- అక్షరాల పదమూడు వేల నాలుగు వందల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు తనకు నాలుగు ఆడపిల్లలు ఉన్నని ఇంకా ఎవరైనా దాతలు ముందుకచ్చి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని జై భీమ్ యూత్ సభ్యులు కోరారుఎవరైనా మీ ఆర్థిక సాయాన్ని అందించాలని అనుకునేవారుఈ నంబర్ కు ఫోన్ పే 9494459055 కుక్కునూరి రమేష్ చేయగలరు ధన్యవాదాలుజి

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బంగారు నర్సింలు

**నంగునూరు, మార్చి 8 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షుడిగా బంగారు నర్సింలు, ఉపాధ్యక్షుడిగా ఆదిమూలం మైసయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల ధ్రువపత్రాలను టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తప్పేట శంకర్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో ఎన్నుకున్న కార్యకర్తలకు, ఎన్నికల ధ్రువపత్రాలను అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలకల రాజిరెడ్డి, బొల్లు సంజీవ్, పంగ రాజశేఖర్ రెడ్డి, కరెడ్ల వెంకట్ రెడ్డి, చేర్యాల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లీ మండలం లోరూ.9.03 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..

## - అన్ని వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్న ఎమ్మెల్యే..

జయశంకర్ భూపాలపల్లి భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి ,8(తెలంగాణ పత్రిక): భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ.9.03 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా ఉదయం మండలంలోని ఆకినపల్లి లో ఆకినపల్లి గ్రామం నుండి ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పెద్దకోమటిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పర్లపల్లిలో సీసీ రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొట్లపల్లి నుండి పర్లపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. మెట్టుపల్లి గ్రామం నుండి పాతర్లపాడు గ్రామం వరకు బీటీ రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. నర్సింగాపూర్ నుండి వెంకటేశ్వర్లపల్లి వరకు బీటీ రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, బంగ్లాపల్లి లో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కాసులపాడు నుండి వేములపల్లి, పిడిసిల్ల నుండి పర్లపల్లి, మల్కలపల్లి నుండి కొర్కిశాల వరకు బీటీ రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. పిడిసిల్ల, మొగుళ్లపల్లి మండల కేంద్రంలో సీసీ రోడ్లు, మొగుళ్లపల్లి మండల కేంద్రంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్, రంగాపూర్ గ్రామంలో సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. పర్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యేకు మహిళలు బొట్టు పెట్టి, శాలువాలు కప్పి, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పర్లపల్లి నుండే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. ఈ రోజు మహిళలందరికీ శుభ దినమని, మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో



పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈరోజు పదిమందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని అన్నారు. అదేవిధంగా, బంగ్లాపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మండలంలోని ఎనిమిది గ్రామపంచాయతీల సెక్రటరీ లు ఆయా గ్రామాల్లో వంద శాతం పన్నులు వసూలు చేసినందుకు వారికి ఎమ్మెల్యే శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నంగునూరు, మార్చి 8 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన కోల నర్సింలు గౌడ్, మహేశ్వరి దంపతులు తమ కుమార్తె వివాహ పత్రికలను బంధువులకు ఇచ్చేందుకు వెళుండగా మోటార్ సైకిల్ పై నుండి మహేశ్వరి ప్రమాదవశాత్తు కింద పడటంతో మృతి చెందింది. నర్సింలు గౌడ్ బాల్య మిత్రులు లక్కపల్లి నర్సింలు, అప్పీసు నర్సింలు, దేవులపల్లి భూమయ్య, బాల రాజు, రాగీరు రవీందర్, మల్లేశం కలసి శనివారం రూ.14 వేల ఆర్థిక సాయం అందచేశారు. కుటుంబానికి అండగా ఉంటామని నర్సింలు గౌడ్ కు భరోసా ఇచ్చారు.

# వెంకటేశం ఆశయ సాధనకై... యువత ఉద్యమించాలి.!

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

**చేర్యాల, మార్చి 08 (తెలంగాణ పత్రిక):** కార్మిక వర్గ దృక్పథం కలిగిన రాళ్ళబండి వెంకటేశం ఆశయ సాధన కోసం యువత ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. శనివారం సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ రాళ్ల బండి వెంకటేశం పదవ వర్ధంతి సభలో పాల్గొని ఆయన మాట్లాడుతూ చేర్యాల కొమురవెల్లి మద్దూరు దూల్మిట్ట మండలాలలో అన్ని గ్రామాలలో సిఐటియు జెండా ఎగరవేయడానికి అన్ని గ్రామాలలో హమాలి రంగ కార్మికులను ఏకతాటిపైకి తీసుకువచ్చి కార్మికుల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి రాళ్ల బండి వెంకటేశం అని... ఆయన స్ఫూర్తితో నేడు మన సిఐటియు సంఘాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సిపిఎం మల్లారెడ్డి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. చేర్యాల పట్టణంతోపాటు అనేక గ్రామాలలో సిఐటియు సంఘాన్ని ఏర్పాటు చేసి హామాలి రంగ కార్మికుల రేట్ల విషయంలో యాజమాన్యంతో కొట్లాడి రేట్లు పెంచిన ఘనత వెంకటేశంకే దక్కుతుందన్నారు. ఆయన లేని లోటు నేడు తీర్చలేనిదని.. కార్మిక వర్గానికే కాకుండా సిపిఎం పార్టీకే తీరంలోటని ఆయన అన్నారు. కామ్రేడ్ రాళ్ళబండి వెంకటేశం కుటుంబం అంతా కూడా తను చూపిన మార్గంలోనే ప్రజా సమస్యల పరిష్కారమే కోసం నిరంతరం సిపిఎంలోనే కొనసాగుతూ ఎన్ని ఇబ్బందులు వచ్చిన వాటిని అధిగమిస్తూనే నిక్కచ్చిగా ప్రజల కోసం వారి కుటుంబం పార్టీ కోసం పని చేస్తుందన్నారు. నేటి యువత కూడా బూర్జువా పార్టీల కోసం కాకుండా నిక్కచ్చిగా ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సిపిఎం వైపు నిలబడాలని... అప్పుడు మాత్రమే గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని చెప్పారు. నేటి యువత సిపిఎం తరపున ప్రశ్నించే గొంతుకలుగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగర వెంకట మావో, వెంకటేశం గారి కుమారులు సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, శాఖా కార్యదర్శి రాళ్ల బండి భాస్కర్, నాయకులు రాళ్ల బడి చందు, చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు పోలోజు శ్రీహరి, శాఖా కార్యదర్శులు ఇప్పకాయల శోభ, బోయిని మల్లేశం, ముత్యాల ప్రభాకర్, మీరు గోజు సత్యనారాయణ,



ఎర్రబోసు అశోక్, మంచాల నారాయణ గుప్త, బొంగుని భాస్కర్, దొనకాల కనకలక్ష్మి, కే కనకమ్మ, ఎండి నూర్ బి, కొంగర శ్రీధర్, ఎం.ప్రవీణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి దీపం.. కంటికి రూపం

### మహిళల స్ఫూర్తి దేశానికే ఆదర్శం



**కుకునూరుపల్లి, మార్చి 08,(తెలంగాణ పత్రిక):**ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కుకునూరుపల్లి మండల కేంద్రంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 100మంది మహిళలకు చేశారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, అంగన్వాడీ టీచర్లకు, పలువురు గ్రామ మహిళలకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాచం నవీన్ కుమార్, ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాండు రంగం, శ్రీనివాస్, వాసవి క్లబ్ మహిళా అధ్యక్షురాలు స్రవంతి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలే ఈ సృష్టికి మూలం

# ఘనంగా మహిళల దినోత్సవం వేడుకలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ మార్చ్8 ( తెలంగాణ పత్రిక )హాబ్సీగూడ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ వి ఎం గ్రాండ్ బన్క్వెట్ హాల్ రామంతపూర్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మహిళ సోదరీమణులు అందరికి శుభాకాంక్షలు తెలిపారు.స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని, భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని అన్నారు. మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ టిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,మాజీ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ చారి,మాజీ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి,లక్ష్మి నారాయణ, కైలాష్ పాతి గౌడ్, యాదయ్య, మహిళ సోదరీమణులు సరిత గౌడ్ , మాజీ అధ్యక్షురాలు యాదమ్మ, రజిత



రెడ్డి, కల్పన రెడ్డి ,లక్ష్మి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఒకరి అరెస్ట్ మరొకరి పరారీ.. గాలిస్తున్న పోలీసులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 8:- గత నెలలో పాఠశాల విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన గణిత ఉపాధ్యాయుడు మనోహర్ రెడ్డి మరియు ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మోహన్ రావు లపై పోలీస్ స్టేషన్ నర్సాపూర్ యందు పోక్సో కేసు నమోదు అయ్యింది. అప్పటినుండి ఇద్దరు నేరస్తులు పరారీలో ఉన్నారు. ఈ ఇద్దరూ నేరస్తులలో నుండి శనివారం నిర్మల్ ఏ.ఎస్.పి రాజేష్ మీనా ఐపిఎస్ గణిత ఉపాధ్యాయుడు ఆలూరు మోహన్ రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనైనది. మరియు పరారీలో ఉన్న ఆంగ్ల ఉపాధ్యాయుడు మోహన్ రావు గురించి గాలిస్తున్నామని తెలిపారు.



# కొత్తగూడెంలో పలువురిని పరామర్శించిన

## రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





**కొత్తగూడెం ఆర్ సి మార్చి 8 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం పట్టణంలో ఇటీవల జరిగిన పలువురి మరణం పట్ల రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, శనివారం వారి కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపారు. మాజీ కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం ఏ రజాక్, తల్లి ఇటీవల మరణించారు. కొత్తగూడెం పట్టణంలోని రజాక్ స్వగృహానికి కొత్వాల వెళ్లి,రజాక్ తోపాటు ఆయన సోదరులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.ప్రముఖ గాయకులు, కొత్తగూడెం బాలోత్సవ్ నిర్వాహకులు మద్దెల శివకుమార్‌లి సతీమణి ఇటీవల మరణించగా, విద్యానగర్ కాలనీ లోని ఆయన స్వగృహానికి కొత్వాల,వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. కొత్తగూడెం పట్టణం కూలీలైన్ లోని నిమ్మన సత్యనారాయణ (ఇడ్లి సత్తి), మాతృమూర్తి నిమ్మన మహాలక్ష్మి మరణించగా, ఆమె భౌతికకాయానికి,కొత్వాల, పూలమాల వేసి, నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో,పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ఎంపి రహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ దీపలకాంతుల్లో వెలుగుతున్న లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం పూర్తి స్థాయి లో పనులు : చైర్మన్ అజయ్



**వెల్గటూర్ మార్చి 08(తెలంగాణ పత్రిక )** వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామ శివారులో ఉన్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం లో బ్రహ్మోత్సవాలకు పూర్తిస్తాయిలో పనులు జరిగాయి.ఈరోజు విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసారు.శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం, జాతరకు పూర్తి స్థాయి లో పనులు జరిగాయి.భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని చైర్మన్ అజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ క్యాషియర్ తారాళ్ల శివ కుమార్,పుదారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు రాక నిలిచిన ఆర్‌వోబీ పనులు?

గీసుకొండ, న్యూస్‌టుడే: వరంగల్ జిల్లా గీసుకొండ మండలం చింతలపెల్లి రైల్వే స్టేషన్ సమీపంలో నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌వోబీ) పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఆర్‌వోబీ నిర్మాణానికి ఏడాదిన్నర కిందట నిధులు మంజూరు చేయగా ఇప్పటి వరకు విడుదల కాలేదు. వరంగల్- నర్సంపేట ప్రధాన రహదారిలోని గంగదేవిపల్లి బస్టాండు నుంచి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు (కేఎంటీపీ)కు వెళ్లడానికి దీని నిర్మాణాన్ని చేపట్టారు. మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు హైవేస్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూ.94 కోట్లను గతేడాది జనవరిలో మంజూరు చేసింది. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.90 కోట్లు. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం వాటా. నాలుగు వరుసలతో ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు గతేడాది జనవరిలో ప్రారంభమయ్యాయి. రెండేళ్లలో పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు సగం పనులు పూర్తయినా ఒక్క రూపాయి చేతికి రాలేదని.. ఇటువంటి పరిస్థితుల్లో పనులను ఎలా కొనసాగించాలని గుత్తేదారుడు సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. పనుల్లో జాప్యం జరుగుతుండడంతో సంగెం మండలం నుంచి రాకపోకలు సాగించే ప్రజలు చింతలపెల్లి రైల్వే గేటు వద్ద చాలా సేపు నిరీక్షించాల్సి వస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి



నిధులు విడుదల చేసి రహదారి నిర్మాణంతోపాటు ఆర్‌వోబీ పనులను సత్వరం పూర్తి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్అండ్‌బీ డీఈ దేవికను వివరణ కోరగా ఇప్పటి వరకు రూ.22 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని గుత్తేదారుడికి ఒక్క రుపాయి బిల్లు రాని విషయం వాస్తవమే. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తొందరలోనే బిల్లులు ఇప్పించేందుకు కృషి చేస్తాం.

# అక్కడ దూకుడు.. ఇక్కడ వెనకడుగు!

నర్సంపేట: నర్సంపేటలో కాలువల కబ్జా యథేచ్ఛగా జరుగుతోంది. అక్రమ నిర్మాణాలతో ఇప్పటికే కొన్ని కాలువలు ఆనవాళ్లు కోల్పోయాయి. బఫర్ జోన్లలో ఇష్టారీతిన నిర్మాణాలు చేపడుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. మాదన్నపేట పెద్ద చెరువుకు పెద్ద, మిట్ట కాలువలుండగా.. నర్సంపేట శివారులో పెద్ద కాలువ సుమారు 4.కి.మీ., మిట్టకాలువ 3.7 కి.మీ. నిడివితో ఉన్నాయి. మాదన్నపేట ప్రధాన మార్గం నుంచి ఉన్న పెద్ద కాలువ ఫిల్టర్‌బెడ్ వరకు ఉండగా.. కాలువకు రెండు వైపులా ఉన్న గట్లను కబ్జా చేసి బఫర్ జోన్‌లో భవనాలు నిర్మించారు. మాదన్నపేట ప్రధాన రోడ్డు నుంచి మల్లంపల్లి మార్గం, జయలక్ష్మి కూడలి, వ్యవసాయ మార్కెట్ మీదుగా అగ్నిమాపక కేంద్రం దిగువ వరకున్న కాలువపై ఎవరికి వారు నిర్మాణాలు చేపట్టడంతో మిట్ట కాలువ ఆనవాళ్లు లేకుండా పోయింది. జాలుబంధం కాలువ గట్ల బఫర్ జోన్‌లో నివాసాలు వెలిశాయి. ఓ రాజకీయ నాయకుడు జాలుబంధం కాలువను మొరంతో నింపి చదును చేసి ప్లాట్ల లెక్కన విక్రయించి సొమ్ము చేసుకున్నారు. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ(కుడా) పరిధిలో 1000 చెరువులు, కుంటలు ఉన్నాయని 2019 వరంగల్ నూతన మాస్టర్ ప్లాన్‌లో చూపించారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలో సుమారు 250 చెరువులు, కుంటలు ఉన్నట్లుగా రికార్డులు చెబుతున్నాయి. క్షేత్రస్థాయిలో చూస్తే సగం కనుమరుగయ్యాయని సామాజిక కార్యకర్తలు వాపోతున్నారు. కాజీపేట బంధం చెరువు, భద్రకాళి, చిన్నవడ్డేపల్లి, ములుగురోడ్ కోట చెరువు,



న్యూశాయంపేట కోటి చెరువు, ఉర్సు రంగసముద్రం చెరువులకు 2013లో ఫుల్ ట్యాంకు లెవల్(ఎఫ్‌టీఎల్) హద్దులు ఖరారు చేసి, క్షేత్రస్థాయిలో దిమ్మెలు పాతారు. బఫర్‌జోన్లు ఖరారు చేయలేదు. వరంగల్ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ(కుడా) ఆధ్వర్యంలో 2018 జూన్‌లో చెరువుల పరిరక్షణ కమిటీ(లేక్ ప్రొటెక్షన్ కమిటీ) ఏర్పాటైంది. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, గ్రేటర్ వరంగల్ కమిషనర్, 'కుడా' వీసీ, ఇరిగేషన్, భూమి కొలతల శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కమిటీ ప్రకటించారు. 'కుడా' పరిధిలోని చెరువులు, కుంటల పరిరక్షణ, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో వెలిసిన అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు, హద్దులు ఖరారు చేయడం తదితర పనులు చేపట్టాలని అప్పటి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

# పట్టాలెక్కని ప్రత్యేక నిధుల పథకం!



జనగామ:శాసనసభ ఎన్నికలు, కొత్త ప్రభుత్వం కొలువుదీరే సంధికాలంలో పల్లెలు, పట్టణాల్లో ఎక్కడి పనులు అక్కడే నిలిచాయి. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 'ప్రత్యేక అభివృద్ధి నిధులు'(ఎస్‌డీఎఫ్) పథకాన్ని ప్రకటించింది. ఒక్కో నియోజకవర్గానికి రూ.10 కోట్లు మంజూరయ్యాయి. గత డిసెంబరులో పథకానికి శ్రీకారం చుట్టారు. జనవరిలో విధి విధానాలు ఖరారయ్యాయి. ప్రతిపాదిత పనులకు ఫిబ్రవరిలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసడ్డి, ఆ వెంటనే జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. జనగామ నియోజకవర్గానికి మంజూరైన రూ.10 కోట్లలో జనగామ పురపాలికకు రూ.1.45 కోట్లు కేటాయించగా, ప్రతిపాదిత పనులకు పొంగులేటి ఆమోదం తెలిపారు. నెలలు గడుస్తున్నా పట్టణంలో ఈ పథకం పనులు అన్నీ పట్టాలెక్కలేదు. సాధారణంగా మున్సిపల్ పరిధిలో ఆయా పథకాల నిధులతో పనులను చేపట్టే ముందు వార్డు సభ్యుల నుంచి ప్రతిపాదనలు స్వీకరించి, కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. 'ప్రత్యేక' నిధుల పథకం పనుల గురించి తమకు కనీస సమాచారం లేదని సభ్యులు వాపోతున్నారు. స్థానిక 8వ వార్డు డీసీసీ కార్యాలయం గల్లీలో, 4వ వార్డు బైపాస్ రోడ్డు ఇందిరమ్మ కాలనీలో సీసీ రహదారి పనులు చేపట్టారు. గుత్తేదారు ఇష్టారాజ్యంగా పనులు చేపట్టారని, ప్రతిపాదనకు భిన్నంగా రోడ్డు వేస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రారంభం కాని 22 పనుల్లో ఒకటైన ధర్మకంచ అంబేడ్కర్ కమ్యూనిటీ భవనం అభివృద్ధికి రూ.30 లక్షలతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటికీ ఆ పనికి టెండర్ ప్రక్రియ పూర్తి కాలేదు. పక్షం రోజుల క్రితం ఈ పనికి శంకుస్థాపన చేయనున్నట్లు ప్రచారం జరిగింది. రూ.1.45 కోట్ల విలువైన అభివృద్ధి పనులను గుట్టు చప్పుడు కాకుండా ప్రారంభించడం వల్ల అధికార పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తింపు ఏముంటుందని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో చర్చ జరిగింది. పలు పనుల విషయాల్లో నెలలు గడుస్తున్నా పట్టించుకోకపోవడంతో విమర్శలకు తావిస్తోంది. మొత్తం 24 పనులను మూడు కేటగిరీలుగా వర్గీకరించారు. ఎస్సీ-6, ఎస్టీ-3, జనరల్ కేటగిరీలో 15 పనులను చేపట్టాల్సి ఉంది. సీసీ రహదారులు, కాల్వలతో పాటు, కమ్యూనిటీ భవనాలున్నాయి. పట్టణ ప్రజలందరికీ ఉపయోగపడేలా బతుకమ్మకుంటలో ఓపెన్‌జిమ్, బాలలకు ఆట పరికరాల ఏర్పాటు పనులు చేపట్టాల్సి ఉంది. శుభ ముహూర్తాలకు అనువైన శ్రావణ మాసం దగ్గర పడుతోంది. ఇకనైనా పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.లి రూ.1.45 కోట్ల పనుల్లో రూ.30 లక్షల కమ్యూనిటీ భవనం పనులకు టెండర్ ప్రక్రియ నిర్వహించాల్సి ఉంది. మిగిలిన వాటిలో రెండు పూర్తయ్యాయి. మిగతా పనుల ప్రారంభం విషయమై ఉన్నతాధికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకుంటామని ఎంఈ మహిపాల్ తెలిపారు.

# జనగామలోనూ హద్దుల్లేని ఆక్రమణలు!



జనగామ:భవిష్యత్తరాలకు తరగని ఆస్తులుగా ఉండాల్సిన చెరువులు, కుంటలు కావేవి కబ్జాకు అనర్హమన్నట్లు అక్రమార్కుల చెరలో విలవిలలాడుతున్నాయి. జిల్లాలో పెరుగుతున్న పట్టణీకరణతో భూములకు డిమాండ్ పెరిగింది. జిల్లా కేంద్రంతో పాటు, సమీప మండల కేంద్రాలు, గ్రామాల్లో, నియోజకవర్గ కేంద్రాల్లోని చెరువులను చెరబడుతున్నారు. చెరువులు, కుంటల శిఖాలతో పాటు, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో యథేచ్ఛగా వెంచర్లు, భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇది ఆయా శాఖల అధికారులకు, కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులకు కాసులు కురిపిస్తున్నందునే నోరు మెదపడం లేదనే విమర్శలున్నాయి. హైదరాబాద్‌లో జలవనరులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కొరడా ఝళిపిస్తున్న 'హైడ్రా' మాదిరి జనగామకూ అవసరమని ప్రజలు కోరుతున్నారు. పురపాలికలు, నగరపాలికల పరిధిలో నీటివనరుల పరిరక్షణకు శిఖం, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ల హద్దులను గుర్తించి, రక్షణకు, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మూడు మాసాల క్రితం పురపాలక శాఖ సంచాలకులు ఆదేశించినా, పట్టణంలో కాగితాలకే పరిమితమయ్యాయి. జిల్లా కేంద్రంలోని ఏకైక రంగప్ప చెరువు రెవెన్యూ రికార్డులను అనుసరించి మొత్తం 32.08 ఎకరాల శిఖంతో విస్తరించింది. శిఖం ఆక్రమణకు గురైందనే ఫిర్యాదులపై గతంలో హల్‌చల్‌చేసి వదిలేశారు. ఈ చెరువుకు శామీర్‌పేట నుంచి వచ్చే వరద ప్రవాహ మార్గంలోను, చెరువు కట్ట చుట్టు, పరిసరాల్లో చెరువు నిండితే నీరు నిలిచే పలు ప్రాంతాల్లో, ఎఫ్‌టీఎల్ పరిధిలోని పట్టా భూముల్లో క్రయ, విక్రయాలు జరిగాయి. 2019-20లో రంగప్పచెరువు, బతుకమ్మకుంట, గార్లకుంట శిఖం, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆక్రమణలు, నిర్మాణాలపై అప్పటి అదనపు కలెక్టర్ ఓజే.మధు కొరడా ఝళిపించారు. నిర్మాణాల కూల్చివేతలకు శ్రీకారం చుట్టారు. ఆయన బదిలీ, రాజకీయ వత్తిళ్లతో వెనక్కి తగ్గారు. రంగప్ప చెరువుతో పాటు, కొన్ని కుంటల శిఖం, ఎఫ్‌టీఎల్ రికార్డులను తారు మారు చేశారనే ఆరోపణలున్నాయి. ఓ ఇరిగేషన్ అధికారి గతంలో కొందరికి అనుకూలంగా వ్యవహరించి చెరువు సమీపంలో కొన్ని సర్వే నెంబర్ల మార్పు, చేర్పులు చేసినట్లు కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రస్తుతం రంగప్ప చెరువు చుట్టు, బతుకమ్మ కుంట, గార్లకుంట, నాగారం కుంట పరిసరాల్లో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో అపార్ట్‌మెంట్ల నిర్మాణాలపై ఫిర్యాదులున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

## పుడమి పాఠశాలలో మహిళా దినోత్సవం వేడుకలు..




**- మహిళలను గౌరవించాలి**

**- పుడమి పాఠశాల కరస్పాండెంట్ బాబు**

మఠంపల్లి, మార్చి 8(తెలంగాణ పత్రిక)అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని భీల్యా నాయక్ తండా సమీపంలో గల పుడమి పాఠశాల కరస్పాండెంట్ బాబు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి మహిళా ఉపాధ్యాయులను గౌరవంతో సన్మానించి, పుడమి పాఠశాల తరపున శుభాకాంక్షలు తెలిపారు . అలాగే మహిళల అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నాం అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని అన్నారు. సమాజం అభివృద్ధి చెందుతుంది, పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు, అక్కడక్కడ మహిళలు కొన్ని రకాల వేధింపులకు గురవుతున్నారని అన్నారు.సృష్టి కి మహిళా మూలకారణం అలాంటి మహిళలను ఎల్లప్పుడూ గౌరవించి సముచిత స్థానం కల్పించాలని అన్నారు. పురుషులు అహంకార ధోరణికి పోకుండా మహిళను, ఇల్లాలుని అర్థం చేసుకుని మెలగాలని కోరారు. ఈ కార్యక్రమం నందు చెడపంగు కోటేశ్వరరావు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమానికి 31 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 8: ఈనెల 12వ తేదీన ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో బీసీల సంక్షేమానికి 31 వేల కోట్ల బడ్జెట్ ని కేటాయించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి తరపున డిమాండ్ చేస్తున్నాము కామారెడ్డి జిల్లాలో జరిగిన బిసి డిక్లరేషన్ సభలో మేము అధికారంలోకి వస్తే ఐదేళ్లలో బీసీల సంక్షేమానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేయబట్టి 16 నెలలు అవుతున్న ఇచ్చిన హామీని విస్మరించింది ఐదేళ్లలో ప్రతి బడ్జెట్ సమావేశంలో 20వేల కోట్ల చొప్పున బడ్జెట్ కేటాయిస్తే ఐదు సంవత్సరాలకు లక్ష కోట్ల బడ్జెట్ అవుతుంది అలా చేయకుండా గత బడ్జెట్ సమావేశంలో బీసీలకు కేటాయించింది తొమ్మిది వేల కోట్లు మాత్రమే గత బడ్జెట్ను కలుపుకొని ఇప్పుడు జరిగే బడ్జెట్ సమావేశాల్లో బీసీల సంక్షేమానికి 31 వేల కోట్ల బడ్జెట్ను కేటాయించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి తరపున డిమాండ్ చేస్తున్నాం రాష్ట్ర జనాభాలో 56% ఉన్న బీసీ సమాజమే ప్రభుత్వానికి అత్యధికంగా పన్నులు కట్టే సమాజం బీసీ సమాజం అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులో బీసీలకు రాష్ట్ర ప్రభుత్వము అన్యాయమే చేస్తుంది ఇప్పుడైనా



ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారము బడ్జెట్ కేటాయింపులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాసు రాష్ట్ర కార్యదర్శి అక్కెల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీపతి రాములు,, జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు అంకం సతీష్,, జిల్లా ప్రచార కార్యదర్శి కొత్తకొండ రమేష్ బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సామాజిక,రాజకీయ,ఆర్థిక రంగాలలో మహిళలు ముందుండడం కోసం కృషి చేయాలి

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 8 మహిళలందరూ సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో అభివృద్ధి చెందడం కోసం అన్ని రంగాలలో ముందు ఉండడం కోసం మహిళలంతా కలిసికట్టుగా కృషి చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద భారత జాతీయ మహిళా సమాఖ్య జెండాను కిన్నెర మల్లవ్వ గురవేశారు.అనంతరం మహిళలంతా కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లవ్వ మాట్లాడుతూ మహిళలు రోజురోజుకు చైతన్యవంతులు కావాలని, మహిళలపై జరుగుతున్న దాడులను, అత్యాచారాలను,హత్యలనుఅడ్డుకునేందుకు ధైర్యంగా ముందుకు సాగాలని, సమాజంలోని అన్ని రంగాలలో మగవారికి దీటుగా మహిళలు పనిచేస్తున్నారని, మహిళల ప్రతిభను గుర్తించి వారి సాధికారత కోసంపాలక ప్రభుత్వాలు మహిళాభ్యున్నతి కోసం ఇంకా కృషి చేయవలసిన అవసరం ఉందని మల్లవ్వ అన్నారు.ఈ



కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ) సీనియర్ రాష్ట్ర నాయకురాలు గూడెం లక్ష్మీ, జిల్లా కార్యదర్శి గరిగే శారద, నగర అధ్యక్షురాలు కొట్టె అంజలి,నాయకురాల్లు ఎం.డి.బేబి,లక్ష్మీ,గట్టు తిరుపతవ్వ,గట్టు రజిత, సదిరె శారద,స్వప్న,రవళి,మమత,లావణ్య,స్రవంతి తదితరులు పాల్గొన్నారు

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 08) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈ రోజు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మహిళ అనేది ఓ భావన మాత్రమే కాదు, ఓ శక్తి! కుటుంబానికి, సమాజానికి, దేశానికి అండగా నిలిచే మహానుభావురాలు. ఆమె కన్నీటి వెనుక పట్టుదల ఉంటుంది, త్యాగం వెనుక ప్రేమ ఉంటుంది, చిరునవ్వు వెనుక ఒక గొప్ప ఆత్మవిశ్వాసం ఉంటుంది. భారతీయ సంస్కృతిలో స్త్రీలకు ఉన్న ప్రాముఖ్యత అపారమైనది. "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" అని మన పురాణాలు చెబుతున్నాయి. నేడు మహిళలు ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను చాటుకుంటూ, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లు ఇంకా కొనసాగుతున్నా, మేము నిస్వార్థంగా పనిచేస్తూ, మహిళా శక్తిని



మరింతగా ప్రోత్సహంతో ముందుకు వెళ్ళేలా కృషి చేయాలని మాట్లాడారు.ఈ కార్యక్రమం లో ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి నివాళులు అర్పించినఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు





ఏటూరునాగారం మార్చి8 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:రాష్ట్ర మంత్రివర్యుల ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలోని రోహీర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుర్మ శ్రీనివాస్ తండ్రి కుర్మ సమ్మయ్య , శంకరాజుపల్లి గ్రామానికి చెందిన పెద్ద సమ్మయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి నివాళులు అర్పించిన మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు మధుబాబు, విజయ్ కుమార్, మాజీ వార్డ్ మెంబెర్ కొండగొర్ల నర్సయ్య, జోడే నర్సయ్య, అల్లంల మహేష్,అల్లంల చిన్న బుచ్చయ్య, యాఖుబ్ పాషా, జాడిసత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..



**- ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 08)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రామన్నపేట గ్రామంలో ఈ రోజు మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలో సంబరాలు నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ,



మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెరుపుల మహేష్, తాజా మాజీ సర్పంచ్ కన్నం మధు, కన్నం అక్షయ్, రమేష్, మరియు ఏఎన్ఎం అంగన్వాడి టీచర్, గ్రామ మహిళలు, పాల్గొని విజయవంతం చేయడం జరిగింది కోదురుపాక కోదురుపాక గ్రామంలో ఈ రోజు మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది

## జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ గిటే మహేష్ బాబాసాహెబ్ ఐపీఎస్...

**- 2020 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అధికారి**

సిరిసిల్ల టౌన్ మార్చి 8(తెలంగాణ పత్రిక)జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్ ఐపీఎస్., ఐపీఎస్ తెలియజేసారురాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా నియమించబడిన గిటే మహేష్ బాబాసాహెబ్ ఐపీఎస్., ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో అఖిల్ మహాజన్ ఐపీఎస్ నుండి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారుఅనంతరం ఎస్పీ మాట్లాడుతూ..... జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని,




శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పావని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేసారు.

## విన్నపం ఒక పోరాటం యన్ జి ఓ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు కీ సన్మానం

మఠంపల్లి, మార్చి 8(తెలంగాణ పత్రిక)ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో విన్నపం ఒక పోరాటం వ్యవస్థపాక అధ్యక్షురాలు లీలావతి చీకూరి కి గౌరవ సన్మానం ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కంజుమార్ రైట్స్ సెంట్రల్ ఛైర్మెన్ ప్రీతి అండ్ ఇండియన్ రెడ్ క్రాస్ ఛైర్మెన్ బీమ్ రెడ్డి చేతుల మీదగా సన్మానం జరిగింది.ఈ సందర్భంగా చీకూరి లీలావతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఆర్గానిక్ పాడ్స్ స్కూల్స్ అండ్ కాలేజీలలో,రేషన్ ద్వారా అందించాలి, యూటెరస్ క్యాన్సర్ కి వాక్సిన్ ప్రతి అమ్మాయి కీ ఉచితంగా అందించాలి ,మహిళలు ఆరోగ్యాన్ని కాపాడాల్సిన భాద్యత ప్రభుత్వానిపై ఉంది,ఎం ఎల్ సి స్థానాన్ని ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్



కి కేటాయించాలి అనీ ఉమెన్స్ డే సందర్భంగా ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీసీఐ ఉపాధక్షురాలు సుప్రభ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ టెక్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలు

మార్చ్ 8 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం స్కిల్ టెక్ అకాడమీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన మహిళా దినోత్సవం. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అకాడమీలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ మరియు ఇతర స్కిల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇట్టి అకాడమీలో ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైభవంగా వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రవీణ్ నాగేశ్వర్ ట్రైనర్స్ ప్రవళిక శ్రీలత మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## గంభీరావుపేటలో ఇంటింటికి ఎన్ సిడి స్క్రీనింగ్ ప్రోగ్రాం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 8 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఇంటింటికి ఎన్ సి డి(నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్ ) కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 30 సంవత్సరాలు పైబడిన వారికి ఎత్తు బరువు బీపీ షుగర్ టెస్టులు చేస్తున్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఎన్ఎం విజయ మాట్లాడుతూ శనివారం ఒక్క రోజులోనే 46మందికి టెస్టులు జరిపామని తెలిపారు అందులో రోగ నిర్ధారణలో భాగంగా బిపి షుగర్ నిరూపణ జరిగితే స్థానిక ప్రభుత్వ



ఆసుపత్రికి రెఫర్ చేస్తుమని అన్నారు ఇటీవల కాలంలో ఎక్కువ సంఖ్యలో బిపి షుగర్ క్యాన్సర్ తో బాధపడుతున్నారని ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్ సి డి ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చి ఇంటింటికి పరీక్షలు నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరూ ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముందుగా రోగ నిర్ధారణ జరిగితే తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ప్రాణాప్రాయం లేకుండా బయటపడచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ ఆశా వర్కర్లు రొడ్డ లహరి ఏ జ్యోతి ఏ విజయ తదితరులు ఉన్నారు

# ఏసీపి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



హుజురాబాద్ మార్చి 08 (తెలంగాణ పత్రిక) ఏసిపి కార్యాలయంలో శనివారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ పోలీసులు కేక్ కట్ చేశారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీసులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా ప్రతి రంగంలో ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువుంటారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి మనిషి జీవితం ఒక తల్లి గర్భం నుంచే మొదలవుతుందని, స్త్రీలలో తల్లిని చూడాలన్నారు. కఠినమైన పోలీస్ ఉద్యోగంలో కూడా మహిళలు చాలా బాగా రాణిస్తున్నారని అన్నారు. మహిళ రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలు చేసిందని, వారికి అన్యాయం జరిగితే మహిళా చట్టాలను ఉపయోగించుకోవాలని అన్నారు. అంతర్జాతీయ పోటీలలో కూడా మహిళలు తమ సత్తా చాటుతూ భారతదేశానికి ఎన్నో పథకాలు తీసుకువచ్చి దేశ గౌరవాన్ని మరింత పెంచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, జమ్మికుంట సిఐ లు వరగంటి రవి, కిషోర్ తో పాటు సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పొన్నారంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



మందమర్రి మార్చి 08 (తెలంగాణ పత్రిక):అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మండలం లోని పొన్నారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పొన్నారం గ్రామ పరిధిలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న కూలీల సమక్షంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేకును కోసి ఉపాధి కూలీలకు అందజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య మాట్లాడుతూ. స్త్రీ, అమ్మగా, చెల్లిగా, అక్కగా ఇలా ఎన్నో పాత్రలు సమర్థవంతంగా పోషిస్తూ సామాజిక, రాజకీయ, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక రంగాలలో సమాన అవకాశాలు సాధిస్తూ అన్ని రంగాలలో పురుషులకు దీటుగా రాణిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నారం మాజి సర్పంచ్ సంకె లక్ష్మి, గ్రామస్థులు దుర్గం సారిక, సురిమల్ల పద్మ, గడ్డం రోజా, గుర్రం మంజుల, బొలిశెట్టి సునీత, వేల్పుల సువర్ణ, వేల్పుల లక్కమ్మ, దుర్గం స్వరూప, బండారి సరిత, ఉపాధి కూలి మహిళలు పాల్గొన్నారు.

# బోయినిపల్లి పోలీస్ ల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు




**- మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 08రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న పింకల్ యాదవ్, మరియు సహన, ఇద్దరు మహిళా కానిస్టేబుల్లు బ్లుకోల్ట్ డ్యూటీలో విధులు నిర్వహించడం జరిగినది మహిళా దినోత్సవం లో భాగంగా గ్రామాల్లో తిరుగుతూ మహిళలతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకునేందుకు వీరిని ఈరోజు బ్లుకోల్ట్ డ్యూటీ లో నియమించడం జరిగిందని బోయినిపల్లి ఎస్ ఐ పృథ్వీదర్ గౌడ్ తెలిపారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలతో నూతన ఆవిష్కరణలు

**- సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 8:నూతన ఆవిష్కరణలకు శాస్త్ర,వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడతాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని వేద హైస్కూల్ లో ఏర్పాటు చేసిన శాస్త్ర విజ్ఞాన ప్రదర్శన సైన్స్ ఫెయిర్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శాస్త్ర,వైజ్ఞానిక ప్రదర్శనలు వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యాలను పెంచవచ్చన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక (విజ్ఞాన, గణితశాస్త్ర) నైపుణ్యాలను వెలికితీసి వారి ప్రతిభకు సైన్స్ ఫెయిర్ లు పదును పెడతాయన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానం పెంపుతోపాటు నూతన ఆలోచనలు రేకెత్తించేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు.అన్ని విద్యాసంస్థల్లో సైన్స్ ఫెయిర్ లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.పాఠశాల దశ నుంచి సైన్స్, గణితం సబ్జెక్టుల్లో పట్టు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయడంలో ఈ ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా విజ్ఞాన శాస్త్రం %-% సాంకేతిక అభివృద్ధిపై ప్రాజెక్టు మోడల్స్‌కు ప్రాధాన్యం కల్పించేలా



చర్యలు ఈ అన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను సిద్ధం చేయాలని ఆయన కోరారుఅన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ విద్యార్థులను వైజ్ఞానిక ప్రదర్శనలోని ఉప అంశాల వారీగా ప్రాజెక్టులను తయారు చేసేలా చూడాలన్నారు. విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకూడదని,చిన్నప్పుడే సాధించాలనుకునే లక్ష్యాలపై బీజం పడాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి అన్నారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని,భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాక్షించారు.'రైతు కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ' పేరుతో రూపొందించిన పలు ప్రాజెక్టులను ప్రదర్శించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం



సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శాలువాలతో సత్కరించారు.ఈ సమావేశంలో వేద స్కూల్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, పార్టీ నాయకులు సుదగోని లక్మినారాయణ గౌడ్, ఒగ్గె దామోదర్, మర్రి ఓదెలు యాదవ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి నరేష్, నాగిశెట్టి నాగయ్య, వాల అంజిత్ రావు, ఇర్ఫాన్, బండి మల్లేశం చలిగంటి సంపత్, ఏగోళపు శ్రీనివాస్, సాయిరి దేవయ్య, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- మహిళలను సత్కరించి సేవలను,త్యాగాలను కొనియాడిన నిర్వాహకులు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 08అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రాజపేట మండలంలో పలువురు మహిళలను సత్కరించి వారి సేవలను త్యాగాలను కొనియాడారు. రాజపేట మండలం బేగంపేట గ్రామంలో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ తెలంగాణ మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు కమటం జ్యోతి వెంగళ విమల అధ్యక్షా ఈ కార్యక్రమం జరిగింది జ్యోతి విమల మాట్లాడుతూ మహిళలందరూ అన్ని రంగాలలో ముందుండాలని కోరారు.జననం నువ్వే గమనం నువ్వే స్ఫూర్తినివ్వె కర్మం నీవే అని సూక్తులను గుర్తు చేసుకోవాలని అన్నారు.మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు మహిళలపై జరుగుతున్న దాడులపై కఠినమైన చట్టాలను చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో నందిని శాంతి శిరీష శ్రీ వాణి హరిత వర్ష పాల్గొన్నారు. పుట్టగూడెంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి..మారుమూల గిరిజన తండాల్లో మహిళా దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకర విషయం అని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ అన్నారు.మహిళలతో కేక్ కట్ చేయించి వారికి సన్మానం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు విశ్వ ప్రగతి పగ్గాలు చేపట్టి మహిళ శక్తికి నిరాజనాలు శ్వాసక్తితో సాధికారత సమన్వయం సాధిస్తూ అన్ని రంగాల్లో తమ ఉనికిని చాటాలని అన్నారు ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలని సమాజంలో గౌరవంగా బ్రతకాలని ప్రతిక్షణం మహిళల ముఖంలో చిరునవ్వు ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.ప్రపంచంలో ఇంటర్నెట్ సౌకర్యం లేని రోజుల్లోనే మహిళలు ఎన్నో సాధించారు అని అందులో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి అరుట్ల కమలాదేవి చాకలి ఐలమ్మ మదర్ తెరిసా ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో మహానుభావురాలు ఉన్నారన్నారు. అన్ని టెక్నాలజీ సౌకర్యాలు కలిగి ఉన్నప్పటికీ పురుషులం అయిన మనం మహిళలకి గడప దాటించలేకపోతున్నామని అన్నారు మహిళలకి అన్ని రంగాల ను మనం వెన్నుగా ఉండి వారికి ముందుకు నడపాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలోతు రాణి లక్ష్మణ్ నాయక్ తాజా మాజీ సర్పంచ్ మాలోతు దేవి రాము నాయక్ గ్రామ పెద్దమనిషి లచ్చా నాయక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్ నాయక్ మహిళా అధ్యక్షురాలు సునీత కారోబార్ వసంత రేషన్ డీలర్ లక్ష్మీ చంద్రమ్మ శాంతాబాయి రాములు నాయక్ లక్ష్మణ్ నాయక్ దేవుల నాయక్ గన్య నాయక్ రవీందర్ చౌహాన్ మాలత్ బాలు నాయక్ నాజీ బాయి సాల్కీ బాయి తదితరులు పాల్గొన్నారు.సామాజిక వివక్షత లేని సమాజం కోసం మహిళలు ఐక్యంగా పోరాడాలి: అంతర్జాతీయ



మహిళా దినోత్సవ వేడుకల్లో జూకంటి ప్రవీణ్ కుమార్... సమాజంలో సగభాగానికి పైగా ఉన్న మహిళలు సకల రంగాల్లో జనాభా ప్రకారం వాటా కోసం కలిసికట్టుగా పోరాడి సాధించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని పారుపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటుతున్నప్పటికీ సమాజంలో ఇంకా మహిళలను చిన్నచూపు చూసే విధానం మారాలని సామాజిక, సాంఘిక వివక్ష లేనటువంటి సమాజం కోసం,మనిషిని మనిషి గా గుర్తించే సమాజం కోసం పాటుపడాలని ఆయన అభిప్రాయం పడ్డారు.సృష్టికి మూలం మహిళలని,మహిళలు లేనిది సమాజం లేదని ,మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అందుకే మహిళా సాధికారత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు .మహిళలకు ఏ రంగంలో అవకాశాలు వచ్చినా పురుషుల కంటే ఎక్కువగా పోటీ పడుతున్నారని తమ ప్రతిభద్వారా, శక్తి యుక్తుల ద్వారా సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని భవిష్యత్ యుగమంతా ఇక మహిళలదేనని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా పెట్టాలని, మహిళలలో కూడా అన్ని సామాజిక వర్గాల మహిళలకు విద్యా ,ఉద్యోగ ఆర్థిక ,రాజకీయ రంగాల్లో సమాన వాటా దక్కినప్పుడే సామాజిక న్యాయం,సమన్యాయం జరుగుతుందని ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు సావిత్రిబాయి పూలే ,మదర్ తెరిసా స్ఫూర్తితో మహిళలు సమాజ సేవకు పునరంకితం కావాలని అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని పోటీ ప్రపంచంలో మహిళలు ఉన్నత స్థితికి ఎదగాలన్నారు.అనంతరంపారిశుధ్య రంగంలో పనిచేసే మహిళ కార్మికులు భూపతి పూలమ్మ,మోత్కుపల్లి లక్ష్మి, మహిళా సమాఖ్య నాయకురాలు భూపతి సునిత,అంగన్వాడి టీచర్ రాసమల్ల నిర్మల, ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం నాగలక్ష్మి,ఆశా వర్కర్ మోత్కుపల్లి జ్యోతి




లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కమటం సంపత్ ,జై భీమ్ యువజన సంఘం నాయకుడు భూపతి పరమేష్ ,మహిళా సంఘాల నేతలు,చీర లావణ్య, మోటే కవిత, రావుల విజయ, తాడూరి కవిత, వడపర్తి ప్రమీల తదితరులు పాల్గొన్నారు. రాజపేట గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శాలువాతో సత్కరిస్తూ స్త్రీ, అమ్మగా,చెల్లిగా,అక్కగా ఇలా ఎన్నో పాత్రలు సమర్థవంతంగా పోషిస్తూ సామాజిక, రాజకీయ,ఆర్థిక,సాంకేతిక రంగాలలో సమాన అవకాశాలు సాధిస్తూ అన్ని రంగాలలో పురుషులకు దీటుగా రాణిస్తున్న మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి , గోపగాని బాలమణి , బూర్గు భాగ్యమ్మ , ఆడెపు రమాదేవి , మడవతు రాణి , చల్మడి రేవతి లకు చేనేత శాలువాలతో సత్కరించి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో నాయకులు ఎర్రగుకుల జశ్వంత్, కాకల ఉపేందర్,పట్టణ అధ్యక్షులు బెడిదే వీరేశం, అంకతి సుదర్శన్, కాకర్ల ఉపేందర్, బూర్గు నర్సిరెడ్డి, మరవతు లక్ష్మణ్, కాకర్ల కమలాకర్, మొగిలి నాగరాజు, సర్పంచ్ రాజు, పెద్దలు, రాజు నాయకులు పాల్గొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాజపేట గ్రామపంచాయతీ పరిధిలో మహిళల సమక్షంలో మహిళ గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళల యొక్క ప్రాముఖ్యత రాజకీయపరంగా మహిళల యొక్క విధానాలను అదేవిధంగా వారి ఆర్థిక స్థితిగతులను సమాన పనికి సమాన వేతనం అయినటువంటి మహిళా మణులకు భారత రాజ్యాంగం ప్రకారంగా చేకూర్చే లబ్ధిలను వారికి మహిళా పథకాలకు సంబంధించిన వివరాలను వారికి ఎదురయ్యే సమస్యల గురించి గ్రామపంచాయతీ పరిధిలో మహిళ సమక్షంలో చర్చించారు.అనంతరం కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓఆవుల కిషన్ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, రాజపేట గ్రామ మహిళలు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆశీర్వాదాలతో వాల్ పోస్టర్, ప్రచార వాహనాలు ప్రారంభం

**- మార్చి 12 నుంచి శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు**

**- జాతరను విజయవంతం చేయండి దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 8:మార్చి 12నుంచి 14వరకు వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాల సందర్భంగా ప్రతి ఏడాది హోలీ పండగ ముందు కు మూడు రోజుల నుండి జాతర కార్యక్రమం ప్రారంభమవుతుందని దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు.శనివారం రామలింగేశ్వర స్వామి టెంపుల్ ప్రాంగణంలో జాతరకు సంబంధించి వాల్ పోస్టర్లు, ప్రచార రథాలు ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం నుండి ఆమనగల్లు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా నాలుగు రోజుల పాటు జరిగే జాతర కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి దాదాపు 20 వేల మందికి పైగా నల్లగొండ,సూర్యాపేట జిల్లాల నుండి భక్తులు పాల్గొంటారని తెలిపారు. జాతర సందర్భంగా రాష్ట్రస్థాయి



పురుషుల కబడ్డీ పోటీలు,ఎడ్ల పందాలుఎడ్ల పందాలు, ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి మహిళా కోలాటం,డప్పు ప్రదర్శన, క్యారమ్,చెస్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మార్చి 12 న స్వామివారి గణపతి పూజ రుద్రభిషేకం,13 న స్వామి అమ్మవార్లను పెళ్లి కుమార్ని పెళ్లి కూతుర్ని చేయుట.స్వామి వార్ల కళ్యాణం, అగ్నిగుండాలు,భద్రకాళి అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు.ఊరేగింపు కార్యక్రమం,జబర్దస్త్ బృందం టీమ్ ఆది,శాంతి స్వరూప్ సింగర్లచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టిసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, మేక మాణిక్యం,వల్లంపట్ల అబ్రహం,ఉప సర్పంచ్ కుల సైదులు, వార్డ్ నెంబర్లు మాజీ మెరుగు జానీ,పటేల్ వెంకన్న,పెరుమాళ్ళ రమేష్,బంటు సైదులు, ముండ్ల కళ్యాణ్. నార్ల అజయ్, వలంపట్ల ప్రవీణ్,ముండ్ల గంగయ్య, గోపాల్,కోల మల్లయ్య, నర్సయ్య,



కోటయ్య,ఎల్.సైదులు,వీరేందర్,మిర్యాల వెంకటేశ్వర్లు,అమృతయ్య దేవాలయ కమిటీ సభ్యులు పేరుమాళ్ల జోజి,బిక్షం, సతీష్,యుగంధర్, గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.

# పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా డాక్టర్ నారగోని శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక



చిగురుమామిడి,మార్చ్ 08(తెలంగాణ పత్రిక): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామ పురుషుల పొదుపు సంఘము వార్షిక మహాసభ అధ్యక్షులు మంతుర్తి రవి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో సంఘము బడ్జెట్ గురించి సభ్యులందరికి వినిపించి నూతన కమిటీని ఎన్నుకోన్నారు.అధ్యక్షులుగా డాక్టర్ నారగోని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బింగి రాజేంద్ర ప్రసాద్,పర్యవేక్షకుడిగా బింగి వెంకటేష్, గౌరవ సలహాదరుడిగా బింగి లక్ష్మినారాయణ,డైరెక్టర్ల్ గా వడియాల సుధాకర్ రెడ్డి, చీకుట్ల సదయ్య, కనగాండ్ల రాయకొమురు, వడియాల రవీందర్ రెడ్డి, జాగిరి కుమారస్వామి,



వడియాల సంతోష్ రెడ్డి, శనిగరం రాజయ్య, బూర్ల కుమారస్వామి గార్లను సభ్యులందరి సమక్షంలో ఎన్నుకోన్నారు.తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న సభ్యులందరికీ శ్రీనివాస్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తన చాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.ఎన్నికైన శ్రీనివాస్ గౌడ్ ను అభినందిస్తూ పలువురు శుభకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గణకురాలు మావురపు స్వప్న, సంఘము సభ్యులందరు పాల్గొన్నారు.

# సామినేని నాగమణి ఖర్మ కార్యక్రమం కు హాజరైన ఎమ్మెల్సీ - ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్

(తెలంగాణ పత్రిక ప్రతిని ఖమ్మం జిల్లా మార్చి 8): మరియు లిమాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యలి ముదిగొండ మండలం మాజీ ఎంపిపి గారి సతీమణి శ్రీమతి సామినేని నాగమణి ఇటీవల అనారోగ్యంతో మరణించినారు. వారి ఖర్మ కార్యక్రమం కు హాజరై వారి చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ %ు% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి సామినేని హరిప్రసాద్ ను మరియు వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మా రెడ్డి, నాయకులు మొండితొక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, పోట్ల ప్రసాద్, బంక మల్లయ్య, ముత్యాల వెంకటప్పారావు, గడ్డం వెంకట్, పచ్చా సీతారామయ్య, మీగడ



శ్రీనివాస్, ఇటికల శ్రీనివాస్, నాగార్జున, శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి చేయూత

## - శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్

మంగపేట,మార్చి,08(తెలంగాణ పత్రిక)మంగపేట మండలం చెరుపెల్లి (కొత్తపేట) గ్రామానికి చెందిన గుండారపు శివకుమార్ అనే యువకుడు ఇటీవల రోడ్డు పై కారు కు డికొని ప్రమాదానికి గురై మృతి చెందడం జరిగింది శివకుమార్ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం వల్ల ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతుందని తెలుసుకున్న శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఏడునూతుల ఈశ్వర్ చంద్ శర్మ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం నిత్య అవసర సరుకులు కొంత ఆర్థిక సహాయం ట్రస్ట్ సభ్యులు సాంబయ్య గౌరీ శంకర్ ద్వారా అందా చేశారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం...





వేములవాడ(తెలంగాణ పత్రిక, మార్చి, 08) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో గల సోషల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కళాశాలలో ( ఎన్ వై కె ఎస్ నెహ్రూ యువ కేంద్ర మరియు ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ) ఆధ్వర్యంలో వ్యాసరచన మరియు ఎస్సై రైటింగ్ అదేవిధంగా కళాశాల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య, మాట్లాడుతూ మహిళలందరూ ధైర్యసహసాలతో ముందడుగు వేయాలని విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో మహిళలు పట్టుదలతో రాణించాలని అదే విధంగా నేటి ఈ సమాజంలో మహిళల శక్తి దృఢంగా తయారవుతుందని ఐక్యతగా ఉంటూ మహిళల సమస్యల పైన అవగాహన పెంచుకొని వాటి సమస్యల పరిష్కారం కోసం మహిళలందరూ కూడా కలిసికట్టుగా పోరాడి సమస్యలు పరిష్కరించుకోవాలని తెలియజేశారు. విద్యార్థులందరూ మంచి విద్యను అభ్యసించి తన భవిష్యత్తును నిర్ణయించుకోవాల్సిన శక్తి తమ చేతిలోనే ఉంది అని సమయాన్ని వృధా చేసి మన విద్యా జీవితాన్ని వృధా చేయొద్దని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర మాజీ వాలంటరీ స్వామి కుమార్, వైస్ ప్రిన్సిపల్ సుమలత, ఉపాధ్యాయురాలు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ జిపి లో మహిళలను సన్మానించిన నాయకులు

కామారెడ్డి, మార్చి 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామపంచాయతీ లో మహిళా గ్రామసభ నిర్వహించడం జరిగింది మహిళలను ఉద్దేశించి పంచాయతీ సెక్రెటరీ యాదగిరి గారు ప్రసంగించారు మరియు కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు గండ్ర మధుసూదన్ పాల్గొన్నారు మరియు మాజీ సర్పంచ్ నల్లపు అంజలి మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు మరియు మాజీ వార్డు సభ్యులు ఐరన్ రాజేందర్ మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ షమ్మీ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




# మహిళా దినోత్సవంలో పాల్గొన్న జిల్లా జడ్జ్ నాగరాణి

కామారెడ్డి, మార్చ్ 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి టి. నాగరాణి లిటిల్ స్కాలర్స్ హై స్కూల్స్ మరియు లిటిల్ స్కాలర్స్ రేడియో ను సందర్శించారు.తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే తొలి విద్యాసంబంధిత రేడియో స్టేషన్‌ను ప్రారంభించినందుకు లిటిల్ స్కాలర్స్ యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థుల సృజనాత్మకతకు, ఆత్మవిశ్వాసానికి ఈ రేడియో ఒక మంచి వేదికగా మారిందని ఆమె ప్రశంసించారు.ఉమెన్స్ డే సందర్భంగా కొద్ది నిమిషాలు మా రేడియో జాకీతో ముచ్చటించి, తన అభిప్రాయాలను పంచుకున్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, వాక్చాతుర్యం, సమాజసేవా



భావాలను పెంపొందించే విధంగా ఇలాంటి వినూత్న కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# ఖమ్మం జమ్మిబండ నారాయణలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలు...

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 8): ఖమ్మం జమ్మిబండ నారాయణలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలలో అన్ని విభాగాల నుండి మహిళా తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఉత్సాహం , ఆనందం మరియు సమాజాన్ని రూపొందించడంలో తల్లుల అమూల్యమైన పాత్ర పట్ల ప్రశంసల స్ఫూర్తి కనిపించింది . ఈ కార్యక్రమంలో ముఖ్యాంశం ఏమిటంటే , వారి స్వంత పిల్లలు తల్లులను సత్కరించడం , ఈ సందర్భాన్ని మరింత ప్రత్యేకంగా మరియు భావోద్వేగంగా మార్చారు . హృదయపూర్వక నివాళికి తోడు , పిల్లలు తమ తల్లుల పాదాలను కడిగి , లోతైన గౌరవం మరియు కృతజ్ఞతకు గుర్తుగా వారి ఆశీర్వాదాలను కోరారు . ఈ హృదయపూర్వక సంజ్ఞ తల్లిదండ్రుల పట్ల ప్రేమ మరియు భక్తి యొక్క లోతుగా పాతుకుపోయిన విలువలను సూచిస్తుంది . ఈ కార్యక్రమంలో వివిధ ఆకర్షణీయమైన ఆటలు ఆడి బహుమతులు గెలుచుకున్నారు . మహిళలు తమ కుటుంబాలకు మరియు సమాజానికి గణనీయమైన కృషి చేస్తూనే ఉండేలా ఈ కార్యక్రమం తలపించింది . ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపింది .




మహిళలను సాధికారపరచడం పట్ల మరియు వారి అచంచల అంకితభావం మరియు త్యాగాలను గుర్తించడం పట్ల నూతన నిబద్ధతతో ఈ వేడుక ఘనంగా ముగిసింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం నారాయణ విద్యా సంస్థల ఏటీఎం రాంకీ పాల్గొని మహిళల ప్రాముఖ్యత వివరించారు . ఆర్ ఐ క్రాంతి , కో ఆర్డినేటర్లు ప్రవీణ్ వినోద నీలిమ ప్రిన్సిపల్ రేఖ , ఏ ఓ నరసింహారావు ,ఉపాధ్యాయులు తల్లితండ్రులు పాల్గొన్నారు

# లోక్ అదాలత్లో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారం

## - లోక్ అదాలత్లతో కేసుల సత్వర పరిష్కారానికి రాజీయే రాజమార్గం
## - జిల్లా జడ్జి బి ప్రతిమ.

హుజురాబాద్ మార్చి 08 (తెలంగాణ పత్రిక)కోర్టులలో పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేందుకు రాజీయే రాజమార్గమని దీని ద్వారా వారిపై కేసులు సత్వరంగా పరిష్కరించేందు కు లోక్ అదాలత్లతో మాత్రమే సాధ్యమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి ప్రతిమ తెలిపారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ ఆదేశల మెరకు శనివారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్ భవన్ లో లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమానికి హాజరై జడ్జి బి ప్రతిమ మాట్లాడుతు లోక్ అదాలత్లపై ప్రజల్లో అవగాహన పెరిగి అపోహలు తగ్గుతున్నాయని ప్రతి లోక్ అదాలత్లో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఈ లోక్ అదాలత్ విజయానికి సహకరించిన అందరికి జిల్లా జడ్జి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అడిషనల్ డీసీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్లో పోలీసు అధికారులు ఎక్కువ సంఖ్యల కేసుల పరిష్కారా నికి కృషి చేశారని, పోలీసు అధికారులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. కరీంనగర్ రెవెన్యూ డివిజన్ ఆఫీసర్




మహేశ్వర్ మాట్లడుతూ లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ పడడం వల్ల కక్షి దారులకు సమయం, డబ్బుల అదా అవుతాయని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్ మాట్లాడుతూ లోక్ అదాలత్లు సత్ఫలితాలను ఇస్తున్నాయని, వీటికి న్యాయవాదుల పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి వెంకటేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్లు, వాటి పని తీరు గూర్చి వివరిం చారు. అనంతరం జిల్లా జడ్జి మోటారు ప్రమాద పరిహారం కేసు పరిష్కరించి లోక్అదాల్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తులు సాధన, కుమార్, వివేక్, నీరజ, లక్ష్మీకుమారి, శ్రీలేఖ, మెజిస్ట్రేట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, బ్యాంక్ అధి కారులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

# మందమర్రి పోలీస్ స్టేషన్‌లో మహిళ దినోత్సవం వేడుకలు

మందమర్రి మార్చి 08 (తెలంగాణ పత్రిక):అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పట్టణ పోలీస్ స్టేషన్లో ఘనంగా నిర్వహించారు. మహిళ దినోత్సవాన్ని పురస్క రించుకొని శనివారం పోలీస్ స్టేషన్లో నిర్వహించిన కార్య క్రమంలో మహిళా కానిస్టేబుళ్లను హెూంగార్డు సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రగతి వైపు దూసుకుపోతున్నారని అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళల సేవలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్లు సౌజన్య, అశ్విత, హెూంగార్డ్ ఉమా, సిబ్బంది జయమ్మ లను ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# కామాపేక్ష లేకుండా బాలిక పెదాలు తాకడం నేరం కాదు: ఢిల్లీ హైకోర్టు

కామాపేక్ష లేని పెదాల స్పర్శను నేరంగా పరిగణించలేమని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. ఓ కేసు విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. చిన్నతనంలో తల్లి వదిలేయడంతో ఓ బాలిక శిశు సంరక్షణ కేంద్రంలో పెరిగింది. 12 ఏళ్ల వయసులో తన కుటుంబ సభ్యులను కలుసుకునేందుకు వెళ్లింది. అక్కడామెతో సమీప బంధువు ఒకరు ఇబ్బందికరంగా ప్రవర్తించినట్టు పోక్సో కేసు నమోదైంది. ఈ కేసును సవాల్ చేస్తూ నిందితుడు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. విచారించిన న్యాయస్థానం పై వ్యాఖ్యలు చేసింది. పోక్సో చట్ట నిబంధనల ప్రకారం కామాపేక్ష లేని పెదాల స్పర్శను నేరంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. శరీరాన్ని తాకడాన్ని, బాలిక సమీపంలో నిద్రించడాన్ని లైంగికదాడిగా పేర్కొంటూ ఈ చట్టం కింద విచారణ జరపలేమని జస్టిస్ స్వరణ కాంత శర్మ పేర్కొన్నారు.బాలిక గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించకపోవడం, నిందితుడికి దురుద్దేశాలు ఉన్నట్టు మేజిస్ట్రేట్, పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో బాధితురాలు వెల్లడించకపోవడం వంటి కారణాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం పోక్సో చట్టం కింద నమోదైన ఈ కేసును కొట్టివేసింది.

## కాలనీ అభివృద్ధిలో మోడీ విష్ట హెూమ్స్ కుటుంబాల ఐక్యత అభినందనీయం



**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 8.( తెలంగాణ పత్రిక)కాలనీ అంతా ఒక మాట ఒక బాటగా కలిసి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న మోడీ విస్టా హెూమ్స్ కుటుంబాల ఐక్యతను చూస్తే ముచ్చటేస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మోడీ విస్టా ఓమ్స్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుక, సీసీటీవీ కెమెరాల ప్రారంభం స్వచ్ఛ కార్యక్రమం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.విస్టా ఓమ్స్ అధ్యక్షులు రాళ్ల బండి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విష్ట హెూమ్స్ లో మంచినీటి బిల్లు సమస్యపై జలమండలి ఎండి అశోక్ రెడ్డి తో తక్షణమే చర్యలు చేపట్టాలని కోరడం జరిగిందని గుర్తు చేశారు. విష్ట కాలనీ గేట్ నుంచి మెయిన్ రోడ్డు సమస్య విషయమై చర్యలు తీసుకుంటానన్నారు ముఖ్యంగా విస్టా హెూమ్స్ కుటుంబాలకు ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, చర్లపల్లి డివిజన్ కన్టెస్టెడ్ కార్పొరేటర్ నేమూరి మహేష్ గౌడ్, పాండాల శివకుమార్ గౌడ్, గంప కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వీరబ్రహ్మం, కళ్యాణ్ బోన్ల, జై కృష్ణ, వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో ఆకట్టుకున్న భరతనాట్యం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 8 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం చారుకేశి ఫైన్ ఆర్ట్స్ గురువులు శిష్య బృందం వారు భరతనాట్యం కోలాటం, మరియు కర్ణాటక గాత్ర కచేరి నిర్వహించారు. భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, మల్లరి, కోలాటం, శ్రీ రాఘవం, తులసీదాస్ భజన, తిల్లాన అంశాలను నిత్యశ్రీ, లోహిత, ధనుష్క,అక్షర, నవరత్న, ఆముక్తరెడ్డి, రుహిక, అద్వైత మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు. కర్ణాటక గాత్ర కచేరీలో రామకోదండ రామ, గణేశా, చక్కని తల్లికి, నగుమోము, పలుకే బంగారమయేహ్నా, ముద్దుగారే యశోద, కృతులను వంశిక, వర్ణిక, మోక్ష శ్రీ, వైష్ణవి, సంవిక, సుహానా,లక్షిత, గురువులు శ్రీమతి స్వర్ణ మంగళంపల్లి కచేరి అందరిని ఆకట్టుకున్నవి.

## మెగా హెల్త్ క్యాంపు నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే




మేడ్చల్ జిల్లా ప్రతినిది / ఉప్పల్మార్చ్ 8( తెలంగాణ పత్రిక)చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఫేస్ 3 ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆర్ ఆర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంపు నీ ఏర్పాటు చేసిన ఫేస్ 3 ఇండస్ట్రియల్ వాళ్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి, చైర్మెన్ రూషి రెడ్డి, గోపాల్, గోవింద్ రెడ్డి, ప్రెసిడెంట్ మియ్యాపురం రమేశ్, సునీల్, వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ బబ్బర్ ఆలీ సతీష్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాప్ రెడ్డి నీతి మాలిన రాజకీయాలు మానుకో

- ఆర్అండ్ఆర్ కాలనీని ఆసియాలోనే అద్భుతంగా నిర్మించామని ఎన్నికల సమయంలో త్రీడీ వీడియోలు తీసి ప్రచారం చేసుకున్నారు
- మీ అద్భుతమైన టౌన్ షిప్ లో స్మశాన వాటిక, కబరస్తాన్ కట్టలేకపోయారు
- ఆర్అండ్ఆర్ కాలనీ పేరిట కోట్లు దండుకున్న బిఆర్ఎస్ నేతలు
- పాపపు సొమ్ములో నీవు కూడా భాగస్వామివేనని మర్చిపోకు
- సర్వం కోల్పోయిన త్యాగదనులతో రాజకీయాలు సిగ్గుచేటు
- తన అనుచరులకు డబ్బు, ప్లాట్లు దోచిపెట్టిన మాజీ మంత్రి హరీష్, ప్రతాప్ రెడ్డి
- నీకు దమ్ముంటే కేసీఆర్ ను బయటకు రమ్మను, ఫాంహౌజ్ ముందు ధర్నా చెయ్యి
- రవాణ, ఇతర సహాయం పేరిట మంజూరైన నిధులు ఏమయ్యాయి
- మీడియా సమావేశంలో నిర్వాసితులు, కాంగ్రెస్ నేతల ఆగ్రహం



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 08, (తెలంగాణ పత్రిక):బిఆర్ఎస్ నేత ప్రతాప్ రెడ్డికి గజ్వేల్ ప్రజలు మూడు సార్లు బుద్ధి చెప్పినా సిగ్గు తెచ్చుకోకుండా నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహారెడ్డి విమర్శించారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సర్వం కోల్పోయిన ఆర్అండ్ఆర్ కాలనీ బాధితులలో కలిసి వారు మాట్లాడారు. మల్లన్న సాగర్ నిర్మాణం పేరిట ఏడు గ్రామాల ప్రజలను కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, వారి తాబేదార్ ప్రతాప్ రెడ్డి నిలువునా మోసం చేసి అనుచరులకు నిబంధనలకు విరుద్ధంగా వందల కొలది ప్లాట్లు, రూ కోట్ల నగదు దోచిపెట్టినట్లు విమర్శించారు. కేసీఆర్ క్యాంపు కార్యాలయంలో స్వయంగా మాజీ మంత్రి హరీష్ రావు ప్రతి ఇంటికి రవాణ, ఇతర ఖర్చుల కింద రూ. 50 వేలు ఇచ్చినట్లు ప్రకటించగా, మరి ఆ నిధులు ఏమయ్యాయని, ఎవరికి దోచిపెట్టారని నిలదీశారు. ముఖ్యంగా నిర్వాసిత గ్రామాలలో బాధితులకు తీవ్ర అన్యాయం చేసిన బిఆర్ఎస్ నేతలు అక్రమంగా స్థలాలు కబ్జా చేసినట్లు ఆరోపించారు. కనీసం గుడి, బడి, స్మశాన వాటిక, కబ్రస్తాన్ లకు సైతం స్థలాలు మిగలకుండా కాజేసిన నీ అనుచరులను ముందు నిలదీయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ అండతోనే అవినీతి, అక్రమాలకు పాల్పడగా, నిలదీసిన పలువురిని హత్య చేసేందుకు సైతం కుట్రలు పన్నిన విషయాన్ని వారు గుర్తు చేశారు. అంతేకాకుండా గజ్వేల్ ఇందిరా పార్క్ నుండి కోట మైసమ్మ వరకు రోడ్డు విస్తరణలోని బాధితులను ఆదుకుంటామని హామీ ఇవ్వగా, అధికారం కోల్పోయాక కల్లబొల్లి మాటలతో బాధిత కుటుంబాలను రెచ్చగొట్టడం సిగ్గుచేటని నిలదీశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఇండ్ల పంపిణీ పేరిట రాజకీయం చేసిన ప్రతాప్ రెడ్డి మరి వారికి ఇండ్లు ఎందుకు అప్పగించలేదని ప్రశ్నించారు. లాటరీ పద్ధతిన లబ్ధిదారులను గుర్తించిన అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ప్రతాపరెడ్డి కొంతమంది కౌన్సిలర్ల అండతో ఆ లిస్టును తొక్కి పెట్టి మున్సిపల్ లో రాజకీయం చేసింది ఇంకా గజ్వేల్ ప్రజలు మర్చిపోలేదని అన్నారు. పదేళ్లపాటు కేసీఆర్ హరీష్ రావులతో అంటగాగిన ప్రతాపరెడ్డి ప్రస్తుతం ఆ నెపాన్ని కాంగ్రెస్ పై నెట్టడం ఆయన నీతిమాలిన రాజకీయాలకు అద్దం పడుతుందని విమర్శించారు. అయితే స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ కాకుండా ప్రతాప్ రెడ్డి మాట్లాడడం తగదని, దమ్ముంటే కేసీఆర్ ను బయటకు లాగాలని, సెక్రటేరియట్ కాకుండా కేసీఆర్ ఫాంహౌజ్ ముందు ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసిత గ్రామాల ప్రజలు, మున్సిపల్ పరిధిలోని పేదలు ప్రతాప్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని వివరించారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, యాదయ్య, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్ నాయకులు కుట్ల లక్ష్మారెడ్డి, నక్క రాములుగౌడ్, అంజి యాదవ్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి లక్షమన్, జహీర్, జహగిర్, డప్పు గణేష్, అహ్మదీపూర్ బాలగౌడ్, దయల యాదగిరి, శ్రవణ్, అరుణ్ ఆర్అండ్ఆర్ కాలనీ నాయకులు ఉపేందర్, ప్రమోద్, పిట్ల శ్రీను, రాములు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# గరిమిళ్లపల్లి - ఓడేడు మధ్య తాత్కాలిక రోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ..
- పోలీస్, పీఆర్ అధికారుల సహకారంతో రోడ్డు పునరుద్ధరణ పనులు.. కొనసాగుతున్న రాకపోకలు..
- ఎమ్మెల్యే జీఎస్సార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్న రెండు జిల్లాల ప్రజలు..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,8(తెలంగాణ పత్రిక)జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి శివారు కలికోటపల్లి - పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ మధ్య ఉన్న మానేరు వాగులో ఉన్న తాత్కాలిక మట్టి రోడ్డును కొందరు వ్యక్తులు జెసిబి తో గుంతలు తీసి, రాకపోకలకు అంతరాయం ఏర్పాటు చేశారు. కాగా, అటు పెద్దపల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు వారి ప్రయాణాలకు ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి వచ్చింది.ఇట్టి విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పోలీసు, పీఆర్ అధికారులతో మాట్లాడి వారి సహకారంతో తాత్కాలిక మట్టి రోడ్డు పునరుద్ధరణ పనులను శనివారం పూర్తి చేయించారు. దీంతో, రెండు జిల్లాల మధ్య మానేరు వాగులో ప్రస్తుతం రాకపోకలు కొనసాగుతున్నాయి. దీంతో, రెండు జిల్లాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ మల్లేష్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు ఉన్నారు.

# ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 8 ( తెలంగాణ పత్రిక ) శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంజుల, స్వప్న, స్వర్ణలత, రవళి గార్ల నిర్వహణలో భగాయత్ హెచ్ఎండిఏఅవుట్ 8 ఎకరాల పార్క్ స్థలంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి,బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,రామంతపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరరావు,బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కల్పన పాల్గొన్నారు. బైర్ల దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలను ఆటల, పాటల, సాంస్కృతిక, కార్యక్రమాల్లో అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది. ఈ ఆటల పాటల కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదగా తగు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ వేడుకలలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో వీక్షకులను ఎంతో ఆకట్టుకోవడం జరిగింది. అదేవిధంగా ఉప్పల్ పోలీస్, వైద్య, మున్సిపల్, శాఖలలో విధులు నిర్వహించే వారిలో ఉత్తమ మొదటి ఇద్దరు మహిళ కానిస్టేబుల్స్, ఉత్తమ మొదటి ఇద్దరు నర్సులు, ఉత్తమ మొదటి ఇద్దరు పారిశుద్ధ కార్మికురాలకు వారి ప్రతిభకు తగు గౌరవాన్ని ఇస్తూ వారిని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి శాలువతో సన్మానించి తగు బహుమతులు అందజేయడం జరిగింది.



అదేవిధంగా ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వక్కంటి శ్రీనివాసరావు, సంగమేశ్వర్ రెడ్డి, సుభాన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శివప్రసాదరావు, అంజిరెడ్డి, వెంకటయ్య, రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చిరంజీవి, చంద్రశేఖర రావు, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, నరేంద్ర చౌదరి, గణేష్, విష్ణువర్ధన్ రెడ్డి, వినయ్ సాగర్, కోటేశ్వరరావు, అత్యధిక సంఖ్యలో మహిళలు, భగాయత్ వాసులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా శివ పంచాక్షరి జప మహోత్సవం...

**- శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం జమ్మికుంట.**

హుజురాబాద్ మార్చి 08 (తెలంగాణ పత్రిక)జమ్మికుంటలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం (బొమ్మల గుడి) లో లోక కళ్యాణార్థం తలపెట్టిన "శివ పంచాక్షరి జప మహోత్సవం" ఘనంగా జరిగింది. భక్తుల అంకితభావంతో ఐదు కోట్ల శివ పంచాక్షరి జపం పూర్తిచేయబడింది.ఈ ప్రత్యేకమైన సందర్భాన్ని పురస్కరించుకుని ఆరుద్ర నక్షత్రం సందర్భంగా పంచామృతాలతో రుద్రాభిషేకం



ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. భక్తుల నినాదాలతో ఆలయం మారుమోగింది.ఈ కార్యక్రమం అన్నపూర్ణ సేవా సమితి మరియు భవాని భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. వేలాది మంది భక్తులు పాల్గొని శివుని కృపకు పాత్రులయ్యారు.అంతేగాక, భక్తజన సమూహం మధ్య అన్నపూర్ణ సేవా సమితి వారు అన్న ప్రసాద వితరణ నిర్వహించి, ఈ మహోత్సవాన్ని మరింత శోభాయమానం చేశారు."ఓం నమః శివాయ" నినాదాలతో ఆలయ ప్రాంగణం శివమయంగా మారింది.



# మహిళా అభ్యున్నతి కోసం బాలవికాస చేస్తున్న కృషి అభినందనీయం...

**- జమ్మికుంట న్యూ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం**

హుజురాబాద్ మార్చి 08 (తెలంగాణ పత్రిక)అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బలవికాస సంస్థలోని మహిళా మహారాణులచే న్యూ కాటన్ మార్కెట్లో మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం జమ్మికుంట పట్టణం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూజారి రేణుక శివ కుమార్ గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ మహిళలందరూ అన్ని రంగాలలో ముందు ఉండాలి మగవాళ్ళ కంటే మహిళలు ఏ రంగంలో కూడా తక్కువ లేరు ..మహిళలేని రంగమే లేదు అని అన్నారు.. జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాట్లాడుతూ ప్రభుత్వ మహిళాభివృద్ధి కోసం అనేక పథకాలు తీసుకొస్తుంది. వాటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలని ఆకాంక్షించారు అందరి తరపున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా బాలవికాస జమ్మికుంట సెంట్రల్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు



పూజింప మరియు గౌరవింపబడతారు అక్కడ దేవతలు నివసిస్తారు అని అన్నారు... సమాజంలో ఆడ మగ తేడా లేకుండా మగవాళ్ళతో సమానంగా ఆడవాళ్లను గౌరవించాలి మగవారు ఎక్కువ కాదు ఆడవాళ్లు తక్కువ కాదు అన్ని రంగాలలో ఆడవాళ్లు ఎదగాలని అన్నారు... ఈ కార్యక్రమంలో బాల వికాస కోఆర్డినేటర్ సుమలత స్వాతి ఆసియా మరియు అమూల్య మహిళలు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మహిళలందరూ వివిధ రకాల ఆటల పోటీలలో పాల్గొని కార్యక్రమాన్ని కోలాహలంగా జరుపుకున్నారు.

# చేపల వేటకు వెళ్లి ఇద్దరు కన్నుమూత...



**- కుమ్మరి కుంట చెరువు వద్ద పరిశీలించిన ఎస్సై.**




(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 8: చేపల వేటకు వెళ్లి ఇద్దరు కన్నుమూసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం పెద్ద తండాలో చోటుచేసుకుంది.ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద తండా కు చెందిన భూక్య రాములు (45)బాధావతు శేఖర్(21) చేపల వేట కోసం శుక్రవారం మధ్యాహ్నం మేచరాజుపల్లి శివారు కుమ్మరి కుంట చెరువులోకి వెళ్లారు.రాత్రి 9 గం.ల వరకు సైతం రాకపోవడంతో కుటుంబ సభ్యులు, తండావాసులు కుమ్మరి కుంట వద్దకు వెళ్లారు, అక్కడ వీరి బట్టలు చెప్పులు ఉండడంతో కుంటలో కి దిగి గాలించగా వీరు చనిపోయి ఉన్నారు.ఈ మేరకు మృతుడు శేఖర్ తండ్రి బద్రు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జమ్మికుంటలో ఘనంగా అవోపా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం...

**- అవోపా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా...**
**- అధ్యక్షులు ఆకినపెల్లి శ్రీనివాస్...**

హుజురాబాద్ మార్చి 08 (తెలంగాణ పత్రిక)ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(అవోపా )జమ్మికుంట మండల శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జమ్మికుంటలోని ఆవోపా భవనంలో అధ్యక్షులు ఆకినపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధులు కరీంనగర్ జిల్లా అవోపా ప్రధాన కార్యదర్శి అయితు ఈశ్వర్ ప్రసాద్ జమ్మికుంట మండల అవోపా ప్రధాన కార్యదర్శి కొండ్లె నగేష్ ఆర్థిక కార్యదర్శి మంచాల రాంబాబు అదనపు ప్రధాన కార్యదర్శి రావికంటి పవన్ కుమార్, ఉపాధ్యక్షులు గందె ప్రవీణ్, కుమార్ బచ్చు శివకుమార్, ఇతర కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.మండల ఆవోప ఉపాధ్యక్షులుగా ఎల్గూరి కృష్ణమూర్తి ఆకినపల్లి కాశీ విశ్వనాథం,గందె ప్రవీణ్ కుమార్, బచ్చు శివకుమార్,బీరవెల్లి వేణుమాధవ్ నూతనంగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సంయుక్త కార్యదర్శిగా తాడిశెట్టి సురేష్ వ్యాంసాని రమేష్, చందా శివకుమార్,యాద శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పుల్లూరి చంద్రశేఖర్ యాద చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా గోలి సాంబశివుడు మాదురి




జగదీశ్వర్ తదితరులు ప్రమాణ స్వీకారం చేసినారు ఇట్టి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కరీంనగర్ జోన్ ట్రెజరర్ బచ్చు రమేష్,కరీంనగర్ జిల్లా ఆవోప బాధ్యులు అయిత సుధాకర్, రాష్ట్ర మాజీ బాధ్యులు రావి కంటి సురేందర్,ఆవోపా తక్షణ పూర్వ అధ్యక్షులు కె ఆర్ వి నరసయ్య, సీనియర్ సభ్యులు దేవా రామనాథం,ఆవోపా జిల్లా బాధ్యులు బాదం రమేష్ బాబు, బాదం సురేష్ బాబు, దేవునూరి సాంబయ్య ,మండల మహిళా విభాగం ప్రతినిధి రావికంటి పద్మ, లెంకలపెల్లి శరత్ కుమార్,లీగల్ అడ్వైజర్ రావికంటి మధుబాబు,మీడియా కన్వీనర్ భూపతి సంతోష్, నూక సురేష్ బాబు ఆవోపా సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాహుల్ గాంధీ ధారావి పర్యటనపై శివసేన నేత విమర్శలు

**- ఓ యూట్యూబర్ లాగా వచ్చాడు, వీడియో తీసుకున్నాడు, వెళ్లిపోయాడంటూ ఫైర్**
**- ముంబై కాంగ్రెస్ దివాలా తీసే పరిస్థితిలో ఉన్నా స్థానిక నేతలను రాహుల్ కలవలేదని ఆరోపణ**
**- రూ.5 లక్షల కరెంట్ బిల్ బకాయిపడిందని వెల్లడి**

కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముంబై పర్యటనపై శివసేన నాయకుడు సంజయ్ నిరుపమ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకుడిలా కాకుండా ఓ యూట్యూబర్ లాగా వచ్చి వీడియోలు తీసుకుని వెళ్లిపోయాడని మండిపడ్డారు. ముంబై కాంగ్రెస్ పార్టీ దివాలా తీసే పరిస్థితిలో ఉన్నప్పటికీ స్థానిక నేతలను కలవకుండానే రాహుల్ తిరిగి వెళ్లిపోయారని విమర్శించారు. శివసేన నేత సంజయ్ నిరుపమ్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో సంజయ్ నిరుపమ్ కాంగ్రెస్ పార్టీ ముంబై చీఫ్ గా పనిచేశారు. తాను కాంగ్రెస్ లో ఉన్నపుడు పార్టీకి ఇలాంటి పరిస్థితిని రానివ్వలేదని ఆయన పేర్కొన్నారు. ముంబైలోని ధారావిలో రాహుల్ గాంధీ ఈ నెల 6న పర్యటించారు. అక్కడి తోలు పరిశ్రమ కార్మికులను కలుసుకున్నారు. స్థానిక పరిశ్రమలను సందర్శించి, కార్మికుల నైపుణ్యాన్ని మెచ్చుకున్నారు. అయితే, ఈ పర్యటనలో రాహుల్ గాంధీ కాంగ్రెస్ స్థానిక నేతలను కలుసుకోలేదు. దీనిని ఎత్తిచూపుతూ సంజయ్ నిరుపమ్ రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. ముంబై కాంగ్రెస్ ఓట్లలోనే కాదు ఆర్థికంగానూ దివాలా అంచున ఉందని ఆరోపించారు. విద్యుత్ శాఖకు ఆ పార్టీ కార్యాలయం రూ.5 లక్షలు బకాయిపడిందని చెప్పారు. పార్టీ కార్యాలయం అద్దె కూడా చెల్లించలేని స్థితికి చేరిందని, కొన్ని నెలల అద్దె బకాయిపడిందని తెలిపారు. పార్టీ రాష్ట్ర శాఖ ఇలాంటి పరిస్థితిలో ఉంటే మాజీ అధినేత, పార్టీ అగ్రనేత ముంబై వచ్చినా స్థానిక నేతలను కలుసుకోకుండానే వెళ్లిపోవడమేంటని సంజయ్ నిరుపమ్ నిలదీశారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



నేరేడుచర్ల (తెలంగాణ పత్రిక) మార్చి :-8 హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయిహుజూర్నగర్ నియోజకవర్గ నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో సరికొప్పుల నాగేశ్వరరావు సమక్షంలో స్థానిక ఆశ వర్కర్లకు సన్మానం చేసి మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగినది వీర మహిళలు కుస్థానికంగా వివిధ రంగాల్లో ముందుకు వెళ్తున్న మహిళకుఘనంగా సన్మానించడం జరిగినదిఈ సందర్భంగా సరికొప్పుల నాగేశ్వర మాట్లాడుతూ మన జీవితంలో మహిళ ఎంతో ప్రాముఖ్యత ఉంది ఎంతోమంది దేవతలను పూజించే మన దేశంలో మహిళలను దేవతల కొలవాలని జనసేన పార్టీలో మహిళలకు ప్రత్యేకంగా వీర మహిళ విభాగాన్ని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు ప్రవేశపెట్టారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సరికొప్పుల విజయలక్ష్మి . సరికొప్పులలో నాగేశ్వరరావు గారు. కొమ్మరాజు శ్రీను. తిగుళ్ల సాయిచరణ్. అంజి. లీల. యమున. నాగమణి. వర లక్మి. రవళి. రమణ. దేవీ. శైలజ ఆశ వర్కర్లు . తులసి. సీత. సునీత. రజిత. మంజుల. పావని. రాజ్యం. యశోద. విజయనిర్మల. గురువమ్మ మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు ?.

# ఆనంద ఉత్సాహాల మధ్య ఆటపాటలతో శ్రీనిధి పొలంపియాడ్ స్కూల్లో మహిళ దినోత్సవ వేడుకలు

జగిత్యాల మార్చి 08 తెలంగాణ పత్రిక జగిత్యాల పట్టణంలోని శ్రీనిధి ఒలంపియాడ్ స్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల మహిళా ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ముసి పట్ల మేఘమాల రాజేందర్ కేక్ కట్ చేసి మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఒక మహిళా చదువుకుంటే ఒక కుటుంబం చదువుకున్నట్లే ఆనాడు పెద్దలు అన్నారు వాస్తవానికి విద్యారంగంలో అధిక శాతం మహిళా ఉపాధ్యాయులు ఉండటం మహిళా జాతికే గర్వకారణం కాబట్టి అమ్మలాంటి ఓపిక తో ప్రతి విద్యార్థికి ప్రేమ ఆప్యాయత తో విద్యా బోధన చేసి ఉత్తమ విద్యార్థులు తయారు చేయడానికి కృషి చేయాలి.సమాజంలో అన్ని రంగాల్లో కూడా మహిళలు భాగస్వామ్యం కావడానికి ప్రస్తుతరణంలో చాలా అవకాశాలు ఉన్నాయి మంచి మార్గాన్ని




ఎంచుకొని మంచి ఆలోచనతో మహిళలు అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్, ప్రధానోపాధ్యాయురాలు ముసిపట్ల మేఘమాల రాజేందర్, విద్యార్థినీ విద్యార్థులు పోషకులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

హుజురాబాద్ మార్చి 08 (తెలంగాణ పత్రిక) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆల్ ఇండియా రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట బ్రాంచ్ నందు బ్రాంచ్ చైర్మన్ డి. రాజేశ్వర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మహిళలకు మహిళా సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి అభివృద్ధిని ఆకాంక్షిస్తూ రాబోయే కాలంలో స్త్రీలందరూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని జ్ఞానవంతులు కావాలని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా కే రాధమ్మ టి లక్ష్మి జీడి కొమరమ్మ పోచమ్మ రాధమ్మ లను పూలమాలలతో సత్కరించారు. ఈ సమావేశానికి పెరగా చంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ లు విద్యాసాగర్, ఖాదర్ ఖాన్, సీనియర్ నాయకులు టి వెంకటస్వామి, మొయినుద్దీన్, బి సమ్మయ్య కాజా మొయినుద్దీన్, పరశురాములు



ఎస్ రాజయ్య, ఎస్ పోశయ్య సోమయ్య మహిళా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నుంచి ప్రతిరోజు తిరుపతికి రైలు నడపండి

**- భక్తుల రద్దీని దృష్టి పెట్టుకొని రైలును నడపాలని విజ్ఞప్తి**
**- శ్రీవారి దర్శనానికి ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో - భక్తులు వెళుతున్నారన్న మంత్రి**
**- పదేళ్లుగా రైలు కోసం విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడి**

తిరుమలకు వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ నుంచి ప్రతిరోజు తిరుపతికి రైలు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రికి లేఖ రాశారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వెళతారని పొన్నం ప్రభాకర్ అన్నారు.ప్రస్తుతం కరీంనగర్ నుంచి తిరుపతికి వారానికి రెండుసార్లు, గురువారం, ఆదివారం మాత్రమే రైలు వెళుతోందని ఆయన అన్నారు. ఆ ఎక్స్ ప్రెస్ రైలు తిరుపతి నుంచి కరీంనగర్‌కు బుధ, శనివారాల్లో బయలుదేరుతుందని అన్నారు. యూపీఏ



హయాంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతికి వెళ్లడానికి వీలుగా ఈ రైలును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు.ఉత్తర తెలంగాణ ప్రాంతాల నుంచి శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తుల సంఖ్య పెరుగుతోందని, ఈ నేపథ్యంలో ఈ రైలు ప్రతిరోజు నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు. గత పదేళ్లుగా ఈ రైలు కోసం విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆ లేఖలో గుర్తు చేశారు. ప్రయాణికులకు అందుబాటులో ఉండేలా రైలును నడిపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి వెళ్లినందుకు మహేశ్వర్ రెడ్డి బాధపడుతున్నారు

శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి బాధపడుతున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీ గెలిచిన రెండు ఎమ్మెల్సీ స్థానాలు బీఆర్ఎస్ పెట్టిన భిక్ష అని గుర్తుంచుకోవాలని ఎద్దేవా చేశారు.కేంద్రం ఇచ్చే నిధులపై ఎంపీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తే కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాలేదని మండిపడ్డారు. నిధులు తేవడం చేతకాదని ఒప్పుకోవాలని బీజేపీ నేతలను ఉద్దేశించి అన్నారు.ఏలేటి మహేశ్వర్ రెడ్డికి బీజేపీ కార్యాలయంలో కనీసం కుర్చీ కూడా లేదని, అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తామని మహేశ్వర్ రెడ్డి భావిస్తున్నట్లుగా ఉందని అన్నారు. కానీ ఆయనకు అంత సీన్ లేదని అన్నారు.పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేసీఆర్ అంటున్నారని, ఆయన మాటలను ఖండిస్తున్నట్లు చెప్పారుకాంగ్రెస్ పార్టీ నుంచి అనవసరంగా బీజేపీలోకి వచ్చానని ఆ పార్టీ . ప్రజాపాలనలో తమ ప్రభుత్వం విఫలం కాలేదని అన్నారు. కానీ ప్రజలకు చేసింది చెప్పడంలో విఫలమయ్యామని అన్నారు.

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 08 వరంగల్ ,ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి కారణం గా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిన విషయం విధితమే. కావునా ఈ నెల 10వ తేది న ప్రజావాణి కార్యక్రమం యధా విధిగా నిర్వహించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి ,వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు రావొచ్చని తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్...



మార్చి 8 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల జిల్లా కేంద్రం ధరూర్ క్యాంప్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యం లో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా 5 కోట్లతో ఇందిరా మహిళ శక్తి జిల్లా సమాఖ్య భవనం నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,ఎస్పీ అశోక్,అదనపు కలెక్టర్ బి ఎస్ లత, డి ఆర్ డి ఒ పి డి రఘువరన్ అధికారులు ప్రజాప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో బిజెపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళలు దినోత్సవం





వేములవాడ, మార్చి, 8, తెలంగాణ పత్రిక. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేములవాడ శిశు మందిర్ లో గత 30 ఏళ్లుగా సేవాభావంతో ఆయాగా పనిచేస్తున్న లక్ష్మీ అమ్మను చీరతో శాలువాతో ఘనంగా సత్కరించి ఇదే స్కూల్లో మాతాజీలకు అందరికీ సన్మానం చేసి అలాగే గుడి వద్ద స్ట్రీట్ వేండర్లు గా వారి కుటుంబాలను పోషిస్తున్న మహిళామూర్తులందరికీ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో మహిళామూర్తులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ మహిళలు అన్నిట్లో రాణించుకుంటూ మహిళ మాతృమూర్తిగా బిడ్డగా భార్యగా అక్కగా , చెల్లిగా అన్ని బాధ్యతలు నెరవేరుస్తు సమాజంలో తన వంతు పూర్తి బాధ్యతగా వండుకుంటూ ఉంటున్న మహిళలకు భారత దేశంలో గొప్ప గౌరవం మన బిడ్డ , మన ఆడబిడ్డ అందరికీ చిన్న వయసు అయిన పాదాభివందనంతో మనం గౌరవించడం జరుగుతుంది అని అన్నారు ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో పిల్లల్ని తీర్చిదిద్దుతూ సేవ భావమే లక్ష్యంగా పనిచేస్తున్న శిశు మందిర్ స్కూల్ అంటే మాకు ఎంతో గౌరవం మా పిల్లలు కూడా ఇదే స్కూల్లో చదవడం జరిగింది. ఈ స్కూలుకు వస్తే మన ఇంటికి వచ్చిన ఆనందం ఉంటుంది అలాగే కుటుంబాన్ని పోషించు కునేందుకు మహిళలు గుడి వద్ద స్ట్రీట్ వేండర్లుగా వారు పడుతున్న కష్టం వెలకట్టలేనిది అందుకే వారిని ఈరోజు గౌరవంగా సన్మానించడం జరిగింది. భారతదేశ గొప్పతనం మహిళల పేరుతో గంగానది యమునా నది మన దేశమే భరతమాతగా పిలిచే గొప్ప సంస్కృతి మహిళల పట్ల గౌరవం మన భారత దేశ ఔన్నత్యానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి, బర్కం లక్ష్మి, నవీన్ యాదవ్ ,శీలం రాజు, రేగుల శ్రీకాంత్ , అన్నం నరసయ్య, మొగులోజి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత...



గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయిన కునగళ్ళ ఉమారాణి కుటుంబానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ 5,000/-రూ. లను ఆర్థిక సా యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఓడపల్లి వెంకటేష్, మాజీ సర్పంచ్ జక్కుల బిక్షమయ్య, మాజీ ఉపసర్పంచ్ కు నగళ్ల గణేష్, కునగళ్ల ఉప్పలయ్య, వెంకన్న, ఎలిమినేటి నాగరాజు, వంగూరి అనిల్, పురుగుల మచ్చ గిరి, కారు పోతుల సాయి కుమార్, పురుగుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(మార్చ్8)జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరాసంగం మండల్ కొల్లూర్ గ్రామంలో ఆలయ ధర్మకర్త శ్రీమతి భ్రమరాంబ రాములు గౌడ్ ఆధ్వర్యంలో రెండు రోజులు కనుల పండుగ సాగిన అమ్మవారి కళ్యాణ మహొత్సవం ఆలయ కమిటీ చైర్మన్ డా కోట ధన్ రాజ్ గౌడ్ సామాజికవేత్త మాట్లాడుతూ . ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ ఎస్సై నరేష్ మునిపల్లి మాజీ జెడ్పిటిసి పైతరి సాయికుమార్ రైతుబంధు మండల అధ్యక్షులు పరశురామ్ గౌడ్ ఝరాసంగం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం సింగర్ సంధ్య పాటిల్ మాజీ ఆలయ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బస్వారాజ్ పాటిల్ సతీష్ గౌడ్ రమేష్ గౌడ్ డప్పురు సంగమేష్ నందు శ్రీకాంత్ పటేల్ వేణుగోపాల్ రెడ్డి దిగంబర్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి కరాటేలో సత్తా చాటిన గూడ శ్రీ చైతన్య.

**-ప్రతిభ కనపరచి మొదటి విభాగంలో ప్రథమ బహుమతి కైవసం**

**-శ్రీ చైతన్యను అభినందించిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు**



పాలకుర్తి,మార్చి 08(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలంలోని లక్ష్మీ నారాయణ పురం గ్రామానికి చెందిన గూడ జయలక్ష్మి - రవీందర్ గౌడ్ దంపతుల కూతురు శ్రీ చైతన్య మహబూబాబాద్ జిల్లాలోని గుమ్మడూర్ ఎం. జె. పి బాలికల పాఠశాలలో 8 వ తరగతి చదువుతుంది. ఖమ్మం జిల్లాలో జరిగిన జాతీయ స్థాయి ఛాంపియన్ షిప్ కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చి బంగారు పతకం మొదటి విభాగంలో ప్రథమ బహుమతి సాధించింది.తండ్రి రవీందర్, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్న శ్రీ చైతన్యను లక్ష్మీ నారాయణ పురం గ్రామ పంచాయతీ కార్యదర్శి జిలుకర రేణు, కారోబర్ గుండెవెని కుమార స్వామి,మాజీ వైస్ ఎంపిపి గూడ దామోదర్ గౌడ్, మాజీ సర్పంచులు పోగు రుషేంద్రం, మజ్జిగ కవిత శ్రీశైలం, బండిపెల్లి మణేమ్మ, గిలకత్తుల సుధాకర్, మల్యాల సరిత పర్శ రాములు ఉప సర్పంచ్ బోడిగే ప్రదీప్ గౌడ్, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బండిపెల్లి యాదగిరి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుండెవెని శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మజ్జిగ కొంరయ్య, వార్డు సభ్యులు పోగు నాగమ్మ - ఆంజనేయులు, పడిషే అశోక్, గూడ యాదగిరి, పోగు డాక్టర్ చిరంజీవి, పల్లె పర్శ రాములు, చిలువేరు మహేందర్ నాయకులు గ్రామస్తులు తదితరులు అభినందనలు తెలిపారు.

# క్యాబినెట్ లో ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లు ఆమోదించడం పట్ల హర్షం

**-ఎం జె ఫ్ జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు మాదిగ**



మఠంపల్లి , మార్చి 8(తెలంగాణ పత్రిక )ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మాదిగ జర్నలిస్టలఫోరమ్ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు మాదిగ, జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి లో వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా మాదిగల 30 ఏళ్ల నాటి చిరకాల కోరిక అయినా ఏ బి సి వర్గీకరణను రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ సూచనల మేరకు అమలు చేసినందుకు మాదిగల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి మాదిగలు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. అదేవిధంగా మాల ఉప కులానికి చెందిన నేతగాని వెంకటేష్ మంత్రి దామోదర రాజనర్సింహ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని వెంకటేష్ తక్షణమే మంత్రికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి,వర్గీకరణ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో మహిళల దినోత్సవం ఘనంగా నిర్వహించిన...





**-ఎన్ఎఫ్ఐ డబ్బులు మహిళా సమైక్య. అధ్యక్షురాలు కరిష రత్నకుమారి.**

కొత్తగూడెం ఆర్ సి మార్చి 8 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలో శేషగిరి నగర్ గ్రామంలో మహిళా దినోత్సవాన్ని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళ సమాఖ్య రత్నకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ,రత్న కుమారి. అట్లాడుతూ మహిళా స్వతంత్రత మరియు స్వయం ప్రతిపత్తని గుర్తించి గౌరవించాలని, సమాజాన్ని సురక్షితంగా ఉంచాలని, ముఖ్యంగా మహిళలపై పక్షపాతం మరియు వివక్షతను నిర్మూలించాలని, జరుపుకుంటాము, మహిళల జీవన పరిస్థితుల మెరుగు కోసం ఆరోగ్య హక్కులు, మహిళలకు రక్షణ, పని గంటల తగ్గింపు కొరకు నిర్వహించిన మహిళా పోరాటాల సాధించిన ఘనతకు నిర్వహించిన, మహిళా దినోత్సవాలు ఉత్సవాలుగా మారుతున్నాయని మహిళల హక్కులు హరించుతున్నాయని లింగ సమానత్వం మహిళలపై దాడులు పెరుగుతున్నాయని చెప్పడం జరిగింది, మహిళ దినోత్సవ సందర్భంగా గ్రామ డాక్టర్ (ఎంఎల్ హెచ్పి) లతా జ్ఞానేశ్వరి, ఏఎన్ఎం మౌనిక, ఆశ వర్కర్ దేవికి వీరందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువాల తో సత్కారనకరించడం జరిగినది, ఈ కార్యక్రమంలో శాంతి,గుంటి సునీత, బుజ్జమ్మ,, జయ, బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు రాజకీయాల్లో అత్యున్నత స్థాయికి ఎదగాలి

**-మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా ఆటో డ్రైవర్, మహిళా గాయని కి ఘనంగా సన్మానం**




ఒక మహిళను దేశ ప్రధానిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. - జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 8:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి మహిళా కాంగ్రెస్ శ్రేణులకు అందించి ఆనందాన్ని పంచుకోవడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సత్య ప్రసన్నా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మొట్టమొదటిగా మహిళల సంక్షేమమే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరిన నెల రోజుల్లో ప్రవేశపెట్టిన ఉచిత బస్సుతో చాలామంది మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందుతున్నారు, దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 1200 రూపాయలు ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ను 500 రూపాయలకే అందజేసి మధ్యతరగతి మహిళల కుటుంబాలలో ఆనందాన్ని నింపినారు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తుతో చిన్న చిన్న పరిశ్రమలు నడుపుకునే మహిళలు లాభాలు గడిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారు, ప్రధానంగా నేడు మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో 150 బస్సులను మహిళల ద్వారా నడిపించాలని నిర్ణయం హర్షించదగ్గ విషయం దీ వేదికలలో మహిళలకు సముచిత స్థానం లభించడం లేదు, మహిళలు ఎవరి స్థానాన్ని వారు కాపాడుకోవడానికి శ్రమించాలి మహిళా చట్టాలను పటిష్టంగా అమలుపరిచే బాధ్యతలను చేపట్టే స్థాయికి మహిళలు చేరుకున్నప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు.కార్యక్రమానంతరం భారత నారీశక్తి అంతర్జాతీయ అవార్డు గ్రహీత సింగర్ కృష్ణవేణి ని, మహిళా ఆటో డ్రైవర్ ఉమ దేవి ని శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.

# వివేకానంద కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 8 స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్సిసి వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టిందంటే భయపడి రోజులు పోయాయి ఇప్పుడు ఆడపిల్లను మహాలక్ష్మి గా కొలుస్తున్నారు. అమ్మాయి పుడితే లక్ష్మీ వచ్చిందంటున్నారు. ఆమె ఒక తల్లి కూతురు,సోదరి, భార్య వీటన్నిటికీ మించి పోరాట యోధురాలు. ఆమె పుట్టుక ఆనందం, ఆమె ఓపికకు వందనం,ఆమె లేనిదే జననం లేదు.ఆమె లేనిదే జీవితం లేదు ఈ ప్రపంచానికి మనుగడ లేదు. అన్నింటి ఆమె అదే ఇప్పుడు ఆమె లక్ష్యం. చదువులలో అగ్రస్థానంలో నిలుస్తూ అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయురాలకు వివిధ రకాల పోటీలను నిర్వహించి



బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారు లు ధనపురి సాగర్, బి. మహేష్ ఏ సి ఓ బి. సంపత్ కుమార్ ఏవో బి. శ్రవణ్ కుమార్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఎన్సిసి క్యాండిడేట్స్ విద్యార్థులు

# మహిళ సిబ్బందిని సన్మానించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్

సిద్దిపేట, మార్చి 08 (తెలంగాణ పత్రిక): మహిళా దినోత్సవం సందర్భంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళ సిబ్బందికి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ మాతృమూర్తులు అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మహిళల యొక్క గొప్పతనం గురించి మహిళలు యొక్క జీవనశైలి వారి యొక్క ఔన్నత్యము వారు చేస్తున్న సేవలు వారి ఆత్మ ధైర్యం సమాజంలో వారికున్న గొప్పతనం గురించి వివరించారు. డిపార్ట్మెంట్లో ప్రజలకు సేవ చేస్తూ అదే విధంగా కుటుంబాన్ని సమానంగా నడిపిస్తూ ఎంతో గౌరవాన్ని పొందుతున్నారని పేర్కొన్నారు. సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న లక్ష్మి, ప్రేమలత, మౌనిక, మహిళా సిబ్బందిని శాలువతో ఘనంగా సన్మానించి చిరు కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది పాల్గొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీ సమాజం సంబరాలు జరుపుకోవాలి

**-యావత్ బీసీలు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలి**

**-ఈనెల లోనే శాసనసభలో బీసీ బిల్లు ఆమోదం**

**-బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు**



మల్లాపూర్ మార్చ్ 08 2025 (తెలంగాణ పత్రిక)స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, విద్య ఉద్యోగాలలో కూడా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు హర్షం వ్యక్తంచేస్తూ కృతజ్ఞతలు తెలిపారు పత్రికా ప్రకటన ద్వారా హన్మాండ్లు మాట్లాడుతూ గ్రామ గ్రామాన బీసీలు సంబరాలు జరుపుకోవడానికి సిద్ధంగా ఉండాలని బీసీ సంఘలు యావత్ బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని తెలిపారు. భారతదేశంలో కుల గణన జరిపి బీసీల కు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కాంగ్రెస్ పార్టీతోనే ఏదైనా సాధ్యమవుతుందని తెలిపారు రిజర్వేషన్ల అమలుకు, న్యాయపరమైన చిక్కులు రాకుండా, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి సహకరించేలా దేశ జనాభా గణ నలో బీసీ కులాల గణన, చేపట్టడంతో పాటు, చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. కేంద్ర మంత్రులు, కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రధాని మోడీని ఒప్పించాలని కోరారు. నిత్యం బీసీ జపం చేసే ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా బిసి రిజర్వేషన్ల పెంపుకు సహకరించాలని లేనియెడల వచ్చే ఎన్నికలలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన తెలిపారు

# ఇల్లాలే ఇంటికి వైద్యురాలు

**-మహిళలకు డాక్టరేట్ అవార్డు అందజేసిన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి పురం రజిని కృపాకర్.**

( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చి 08)ఇల్లాలే ఇంటికి వైద్యురాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతిపురం రజిని కృపాకర్ అన్నారు. శనివారం నాడు మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు మహిళా దినోత్సవ కేక ను కట్ చేసుకుని మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మహిళలు మగవారికి దీటుగా అన్ని రంగాలలో పనిచేస్తున్నారని. మహిళలు భయపడకుండా ధైర్యంగా జీవించాలన్నారు. మహిళలు మీరు సహనానికి మారుపేరుగా. ప్రేమను పంచడంలోనూ. తప్పు చేసినవారిని వంచించడంలోనూ. పరిస్థితులను ఎదిరించడంలో. సరిదిద్దడంలోనూ. విజయం ద్వారా. అందరిప్రశ్నలకు దీటుగా సమాధానం చెప్పడంలోనూ మీకు మీరే సాటి అని. మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పాల్గొన్న మహిళలందరికీ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు



పురం రజిని కృపాకర్ డాక్టరేట్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంగంమహిళలు. సుజాత. లక్ష్మి. విజయ. నర్సమ్మ. లావణ్య. శ్రీదేవి. రుక్మిణి మంజు, వసంత శాంత మధుమతి రాజేశ్వరి వీణ నిర్మలు. హైమావతి తదితరులు పాల్గొన్నార ఫోటో రైట్ అప్. మహిళా దినోత్సవం సందర్భంగా కట్ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షురాలు పురం రజని కృపాకర్2. పాల్గొన్న మహిళలకు డాక్టరేట్ అవార్డు అందజేస్తున్న రజిని కృపాకర్..

# మల్లాపూర్ లో జరిగిన నిరసన ప్రోగ్రామ్

మల్లాపూర్ మార్చ్ 08 2025 (తెలంగాణ పత్రిక)సారంగాపూర్ మండలం నగునుర్ లో నిన్న అంబెడ్కర్ విగ్రహం కి వేసిన చెప్పుల దండ సంఘటన కి, ఇవ్వాళ మల్లాపూర్ లో భారీ నిరసన చేయడం జరిగింది ఇందులో మాజి జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,%ళూజూ% డైరెక్టర్ పుంద్ర లక్ష్మా రెడ్డి,%ూవీజ% డైరెక్టర్ నూతిపల్లి రాజం,మాజి ఎంపీటీసీ మరిపెల్లి మల్లయ్య, %ూవీజ% మాజి వైస్ చైర్మన్ ముద్దం శరత్ గౌడ్, %దీ=ూ% పట్టణ అధ్యక్షులు లింగ స్వామి గౌడ్,మాజి రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, సిరిపురం రవీందర్ సార్, ముద్దం సత్యనారాయణ గౌడ్, కోటగిరి ఆనంద్ గౌడ్, అంబేద్కర్ సంఘ పట్టణ అధ్యక్షులు పులేరీ రాము, మరియు సంఘ సభ్యులు, %ఖచీూ% జిల్ల అధ్యక్షులు బబ్బురి రాజేందర్ మరియు అన్ని పార్టీ లకు చెందిన ముఖ్యులు ఇట్టి నిరసన లో బాగామయ్యి నిన్న జరిగిన సంఘటన ను తీవ్రంగా ఖండించి, దోసులకు శిక్ష పడాలని డిమాండ్ చేసారు..సారంగాపూర్ మండలం నగునుర్ లో నిన్న అంబెడ్కర్ విగ్రహం కి వేసిన చెప్పుల దండ సంఘటన కి, ఇవ్వాళ మల్లాపూర్ లో భారీ నిరసన చేయడం జరిగింది ఇందులో మాజి జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,%ళూజూ% డైరెక్టర్ పుంద్ర లక్ష్మా రెడ్డి,%ూవీజ% డైరెక్టర్ నూతిపల్లి రాజం,మాజి ఎంపీటీసీ మరిపెల్లి మల్లయ్య, %ూవీజ% మాజి వైస్ చైర్మన్ ముద్దం శరత్ గౌడ్, %దీ=ూ% పట్టణ అధ్యక్షులు లింగ స్వామి గౌడ్,మాజి రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, సిరిపురం రవీందర్ సార్, ముద్దం సత్యనారాయణ గౌడ్, కోటగిరి ఆనంద్ గౌడ్, అంబేద్కర్ సంఘ పట్టణ అధ్యక్షులు పులేరీ రాము, మరియు సంఘ సభ్యులు, %ఖచీూ% జిల్ల అధ్యక్షులు బబ్బురి రాజేందర్ మరియు అన్ని పార్టీ లకు చెందిన ముఖ్యులు ఇట్టి నిరసన లో బాగామయ్యి నిన్న జరిగిన సంఘటన ను తీవ్రంగా ఖండించి, దోసులకు శిక్ష పడాలని డిమాండ్ చేసారు..

# ఎస్ ఐ అనూష కు ఘన సన్మాణం...

చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 08.మహిళా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ అనూష , సిబ్బందికి సన్మానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దసాని రంగన్న, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, నల్లాల అఖిల్, గుండేటి విజయ్, గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మా అనాధ వృద్ధాశ్రమంలో మహిళా దినోత్సవ వేడుకలు

**-అనాధ వృద్ధులను అక్కున చేర్చుకున్న నర్సాగౌడ్ కి సన్మానం**

ఎల్లారెడ్డిపేట అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలోగంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 8 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డిపేటకు చెందిన అంగన్వాడీ టీచర్లు నర్మదా కవిత సులోచన సునీతలు మా వృద్ధాశ్రమంలో మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు వృద్ధాశ్రమంలో వృద్ధులకు సబ్బులు బిస్కెట్లు పండ్లు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఎల్లారెడ్డిపేట అంగన్వాడీ టీచర్లు మా అనాధ ఆశ్రమంలో మహిళా దినోత్సవం ను జరుపుకుంటూ వృద్ధులకు మేము మీతో ఎప్పటికీ ఉంటామని భరోసాను కల్పిస్తున్న అంగన్వాడీలకు నిర్వాహకులు




నర్సయ్య గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం అనాధ వృద్ధులను అక్కున చేర్చుకొని అన్ని తానే సేవలు చేస్తున్న నర్సయ్య గౌడ్ ను అంగన్వాడీ టీచర్లు శాలువాతో ఘనంగా సన్మానించారు

# సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడి పొందవచ్చు..

**-కంచం అనీల్**

**- మహిళా రైతులు జీవనోపాధి పై దృష్టి సారించాలి**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( మార్చి 8 )అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీరాములపల్లి రైతు సంఘం దగ్గర డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ బీసీఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మహిళా రైతులకు కూలీలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసిఐ క్షేత్ర సిబ్బంది మహిళా రైతులకు కూరగాయల విత్తనాలు గురించి వివరించడం జరిగిందని కంచం అనీల్ తెలిపారు. ఈ సందర్భంగా మహిళా రైతు కూలీలకు పి పి కిట్టు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. బీసీఐ ప్రాజెక్టు పియు రిస్కోపింగ్ క్షేత్ర సిబ్బంది కంచం అనిల్ మాట్లాడుతూ పత్తి పంటలో మహిళలకు మరియు కూలీల జీవనోపాదుల గురించి వివరిస్తూ మహిళలలకు అన్ని రంగాల్లో భాగస్వామ్యం మరియు గుర్తింపు కల్పించాలనిమహిళలకు కావలసిన ఆహారంలో తీసుకోవాల్సిన పోషక విలువల గురించి ఆయన మాట్లాడారు. అలాగే మహిళా రైతులు వ్యవసాయ పనులతో పాటు ఇతర జీవనోపాదుల పై దృష్టి సాధించాలని మరియు కూలీలు అదనపు ఆదాయం కొరకు వారికి కావలసిన జీవనోపాదల గురించి



ఆయన వివరించారు. బాల కార్మికుల నిర్మూలన,బలవంతపు కూలి ఉండకూడదని మరియు కూలీలందరూ స్వేచ్ఛగా పని చేసుకుకోవాలని వారి హక్కులపై అవగాహన కల్పించామని ఆయన అన్నారు. రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను మాత్రమే వాడాలని ఆయన సూచించారు. రసాయన పురుగు మందులు వాడకం వల్ల కలిగే నష్టాలు వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ సమావేశంలో బీసీఐ ప్రాజెక్టు సిబ్బంది రావుల రాకేష్,సతీష్ మరియు మహిళా రైతులు పాల్గొన్నారు.

# నందిగామ నరేందర్ కుటుంబానికి పది వేలు ఆర్థిక సహాయం

**-మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ,మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి.**

సూర్యాపేట జిల్లా బ్యూరో మార్చి 08 (తెలంగాణ పత్రిక ):సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం కేంద్రంలో బక్కువంతల గూడెం స్టేజి దగ్గర 4వ తేది రాత్రి జరిగిన యాక్సిడెంట్లో మృతి చెందిన గోపాలపురం వాసి నందిగామ నరేందర్ కుటుంబాన్ని పరామర్శించి,10,000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన హుజూర్ నగర మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చీకురి అంజయ్య. ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య. మాజీ సర్పంచ్ సిద్దేల బిక్షం. శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ మాజీ



చైర్మన్ చీకురి రామయ్య. కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు మాజీ నెంబర్ మాసంపల్లి సైదులు. కాల్వ వేంకటేశ్వరావు (కరెంట్) కాంగ్రెస్ పార్టీ నాయకులు సులువా చంద్రశేఖర్, తేజావత్ రవి నాయక్, తేజావత్ సైదులు నాయక్, దగ్గుబాటి బాబురావు, కస్తాల సైదులు, చీకురి సతిష్ మాదాసు శశి, రేమిడాల నర్సింహారావు. నందిగామ సుందరయ్య. నందిగామ వేంకటి తదితరులు పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా గుండెపోటు తో మరణించిన చిల్లా వెంకన్న మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన...

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎడవల్లి క్రిష్ణ**

కొత్తగూడెం ఆర్ సి మార్చి 8 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని, మొండి కట్ట గ్రామమునందు అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన చిల్ల వెంకన్న, మరణం చాలా బాధాకరం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని. ఆ భగవంతున్ని వేడుకొనుచున్నాను.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర నాయకులు ఎడవల్లి క్రిష్ణ, వీరితోపాటు డిష్ నాయుడు, కట్టా సోమయ్య,బీఎస్



చారి, చెన్నం లక్ష్మీనారాయణ,నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# గోపాల్ దీన్నే రిజర్వాయర్, కల్వరాల గ్రామ భీమా కెనాల్ ను పరిశీలించిన...





**-మంత్రి జూపల్లి కృష్ణారావు**

వీపనగడ్ల మండలం మర్చి 08 తెలంగాణ పత్రిక: వీపనగడ్ల మండలం వేసవిలో గ్రామాల ప్రజలకు త్రాగునీటి కోసం ఇబ్బందులు రాకుండా ఉండటానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. కల్వరాల గ్రామ పరిధిలో కెఎల్ఐ కాలువను భీమాకు అనుసంధానం చేసి కెఎల్ఐ నుంచి నీళ్లను గోపాల్ దీన్నే రిజర్వాయర్'కు తరలించాలి అని అధికారులను ఆదేశించారు. అదే విధంగా శ్రీరంగాపూర్ రిజర్వాయర్ నుంచి భీమా ద్వారా నీళ్లను మంత్రి జూపల్లి విడుదల చేయించారు. కె ఎల్ ఐ భీమా కెనాల్ నుంచి సాగునీటి గోపాల్ దీన్నే రిజర్వాయర్ కు తరలించి వేసవిలో త్రాగునీటి సమస్యలు రాకుండా గ్రామాల ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి జూపల్లి వేసవిలో త్రాగునీటి సమస్య రాకూడదు అని ముందు జాగ్రత్తతో కాలువల వెంట తిరుగుతూ ఆయా గ్రామాల రైతులను కలిసి రైతులు వేసవిలో ఎదురుకుంటున్న సమస్యలను, తెలుసుకున్నారు.

# శంభునిపల్లి గ్రామ సభలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- స్త్రీ తలుచుకుంటే ప్రపంచంలో సాధించలేనిది అంటూ ఏది లేదు - తౌటం ఝాన్సీరాణి**





కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చి 8)అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరధిలోని శంభునిపల్లి గ్రామంలో ఎంపీడీవో గుండె బాబు ఆధ్వర్యంలో మహిళా గ్రామసభ ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని ఈ సమాజంలో ఉన్న అడ్డంకులను అధిగమించి మరింత ముందుకెళ్లాలని స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించినారు. రాబోయే చట్టసభలకు జరిగే ఎన్నికలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలవుతున్నందుకు మహిళా సమాజం చాలా సంతోషపడాలని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసినా ఝాన్సీ రాణి, మహిళా సమాఖ్య నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లం రాజు రెడ్డి గ్రామ పంచాయితీ కార్యదర్శి సాహిత్ రెడ్డి ప్రోగ్రాం కన్సల్టెంట్ రాజేంద్ర మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ పాత్రలో మహిళలకు ప్రాధాన్యత ఎక్కువఉంటుంది




సమాజ పాత్రలో మహిళల ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందని, మహిళల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీటవేయాలని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆర్. లక్ష్మి అన్నారు(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చ్ 08) శనివారం సదాశివపేటలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారని మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత ఉద్యోగాల్లో ఇంకా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు సమానాత్వం కోసం మహిళలు పోరా డి మార్చి 8న మహిళలు తమ హక్కులనుసాధించుకున్నామన్నారు. మహిళలపై జరుగుతున్న ఆగాహిత్యాలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని నిందితులకు కఠిన శిక్షలు అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. మహిళలు లేనిదే సమాజం లేదని, ఆధునిక యుగంలో మహిళలు మరిన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుడు తాజోద్దీన్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప, సాధాక్ అలీ, మహిళ సమాఖ్య నాయకులు రజినీ, అశ్వినీ, లత , రాజమ్మ, లక్ష్మి, మాధవి తదితరులు ఉన్నారు


# మతిస్థిమితం కోల్పోయిన వృద్ధురాలు అదృశ్యం



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 8కథలాపూర్ మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ గంగు అనే వృద్ధురాలు మతిస్థిమితం కోల్పోయి అదృశ్యమైనదని కథలాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తక్కలపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ గంగు %ుఁ/శీ% రాజం ( 78) సంవత్సరాలు అని మహిళ భర్త గత 20 సంవత్సరాల క్రితం చనిపోగా వారికి పిల్లలు లేకపోవడంతో ఇంట్లో ఒక్కతే నివసిస్తూ ఉండేది ఆమెకు గత కొన్ని నెలల నుండి అతిస్థిమితం సరిగా లేకపోవడంతో గ్రామంలోని రోడ్ల మీద తిరుగుతూ ఉండేది నిన్న సాయంత్రం ఐదు గంటల సమయం నుండి ఆమె కనిపించడం లేదు ఆమె గురించి ఎక్కడ వెతికిన ఆచూకీ దొరకలేదని ఆమె అక్క కొడుకు గుగ్గిళ్ళ రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నట్లు కథలాపూర్ ఎస్సై జి నవీన్ కుమార్ ప్రకటనలో తెలిపారు

# ప్రజల ప్రాణాలకు హాని కలిగించేలా కన్నూర్ లో వీధి కుక్కలు

**- భయభ్రాంతులకు గురవుతున్న కన్నూర్ గ్రామ ప్రజలు**



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( మార్చి 8) హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని కన్నూర్ గ్రామం లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని రోడ్ల పైకి వచ్చి జనాలను కరుస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారు. స్కూల్ కి వెళ్లే విద్యార్థులు సైతం స్కూల్ కి వెళ్ళాలన్నా భయపడుతూ ఎవరో ఒకరు తోడు ఉంటేనే వెళ్లే పరిస్థితి ఉందని, అధికారులు కుక్కల బెడద నుండి కాపాడాలని కన్నూర్ గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. ఇప్పటికే కన్నూర్ గ్రామం లోని కుక్కల వల్ల చాలా మందికి గాయాలయ్యాయని రాత్రి అయితే ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని బయటికి రావాల్సి వస్తుందని పిల్లలు బయటికి వెళ్లే పరిస్థితి కూడా లేదని ఆవేదన చెందుతున్నారు. బైక్ ల పై వెళ్లే వారికి కుక్కలు అడ్డు గా రావడం తో యాక్సిడెంట్ లు కూడా జరిగాయని ప్రజల ప్రాణాలకు ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే మండల అధికారులు తక్షణమే స్పందించి కన్నూర్ లో పిచ్చి కుక్కల బెడద లేకుండా చేసి గ్రామ ప్రజలను కాపాడాలని కన్నూర్ గ్రామ ప్రజలు మండల అధికారులను కోరుతున్నారు.

# మహిళలు ఆర్ధికంగా ఎదిగే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది..

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,8(తెలంగాణ పత్రిక):ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామం నుండి మహిళలందరికీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు ఎమ్మెల్యేకు బొట్టు పెట్టి, శాలువాలు కప్పి, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ రోజు మహిళలందరికీ శుభ దినమని, మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈరోజు పదిమందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని అన్నారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించామని తెలిపారు. మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# పాల్వంచ సొసైటీ మాజీ డైరెక్టర్ చిల్లా వెంకన్న ఆకస్మిక మృతి పట్ల సంతాపం తెలిపిన.

**-రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.**



కొత్తగూడెం ఆర్ సి మార్చి 8 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని, మొండికట్ట (సత్యనారాయణపురం) గ్రామంలోని ఆయన భౌతికకాయానికి,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు,పూలమాల వేసి, నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో,పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ రౌతు రామారావు, ప్రముఖ న్యాయవాది అంబేద్కర్, ప్రభాకర్, సూరయ్య, మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గండ్ర జ్యోతి



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,8 (తెలంగాణ పత్రిక): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యాలయం,హైదారాబాద్ నందు ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో తెలంగాణ జాగృతి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తో కలిసి పాల్గొన్న వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ %ఁ% భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మరియు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,మాజీ ఎంపీ మాలోతు కవిత,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్పర్సన్ రజిని సాయి చంద్ మరియు మాజీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు,జడ్పీ ఛైర్పర్సన్ లు బిఆర్ఎస్ పార్టీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ.మహిళలు కింది స్థాయి నుండి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారు.మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రంఇప్పటికీ అమలు చేయడం లేదు.రేపు చట్ట సభలలో 33% రిజర్వేషన్ కల్పించాలి,ఇది మహిళలకు మంచి అవకాశం.ఈ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరూ దీన స్థితిలో ఉన్నారు.ఫ్రీ బస్సు ఎవరి కోసం , ఎందుకోసం పెట్టారు అని గ్రామీణ ప్రాంత మహిళలు గగ్గోలు పెడుతున్నారు.సమాన గౌరవ సమాన నిర్ణయాధికారం ఉన్నప్పుడే సంపూర్ణ మహిళా సాధికారత సాధించినట్టు అని అన్నారు

# మగవాడి విజయానికి మగువ ప్రోత్సాహం

**-కరస్పాండెంట్ శ్రీనివాస్**

**-శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో మహిళా దినోత్సవం..**



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 8: మండలంలోని చిన్న ముప్పారం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక సమావేశం నిర్వహించి మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాలేరు శ్రీనివాస్ మాట్లాడుతూ..మహిళలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలన్నారు.మగవాడి విజయం వెనుక తల్లి, చెల్లి,అక్క,కూతురు..ఇలా ఎవరో ఒక స్త్రీమూర్తి ఉండే ఉంటారని మహిళా శక్తిని కొనియాడారు.కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రంజిత్,మహేందర్, శ్రీనివాస్,సత్యనారాయణ,నరేష్,అక్బర్,యాకాంబ్రం,హరిప్రసాద్,సుమలత, జ్యోతి, సరిత, స్వప్న, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 8)జహీరాబాద్ పట్టణం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి డా ఏ చంద్రశేఖర్ ఆదేశాలతో క్యాంపు కార్యాలయంలో మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ప్రభుత్వ పథకాలతో వారిని ఆర్థికంగా ఎదిగేలా చేయడం లక్ష్యమని తెలిపారు మహిళల సమాన హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు హాజరైన మహిళలను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు

# బీసీ సాధికారతే లక్ష్యం



**-జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్య.**

సిరిసిల్ల టౌన్ మార్చ్ 8(తెలంగాణ పత్రిక)బీసీ సాధికారిత సంఘం సమావేశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు బీసీల అభ్యున్నతే ధ్యేయంగా బీసీ సాధికారిక సంఘం పనిచేస్తుందని, బీసీ సాధికారతతోనే వెనుకబడిన వర్గాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. సంఘం విస్తరణలో భాగంగా సిరిసిల్ల పట్టణంలో సిరిసిల్ల పట్టణ కమిటీ, యువత కమిటీ, మరియు మహిళా కమిటీల నియామకం చేపడుతున్నామని తెలిపారు అందులో భాగంగా మార్చి 10 సోమవారం రోజున స్థానిక శాంతినగర్ లో కార్యాలయ ప్రారంభోత్సవం మరియు కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్య తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీ కొండ దేవయ్య . ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీ పొలాస నరేందర్ హాజరుకానున్నారని తెలిపారు. కావున బిసి జిల్లా మరియు మండల నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా నాయకులు తీగల శేఖర్ గౌడ్, గోశిక శ్రీనివాస్, గుజ్జే శివరాం, అన్నారపు వేణుగోపాల్ పాల్గొన్నారు

# ఎల్.ఆర్.ఎస్. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-అనధికార లే ఔట్ల క్రమబద్ధికరణకు అవకాశం**
**-ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25% రాయితీ**
**-కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ 18002331495 ఏర్పాటు**

సిరిసిల్ల, మార్చి 08(తెలంగాణ పత్రిక)అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ కోసం సద్వినియోగం చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపినారు.ఎల్.ఆర్.ఎస్ - 2020 క్రింద రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 25 లక్షల దరఖాస్తులు వచ్చాయి. గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ అయింది. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుంది. ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుంది. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరిస్తారు.జిల్లాలో 42వేలకు పైగా దరఖాస్తులు.. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలి. ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలి. జిల్లాలో 42,942 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. అందులో 34229 దరఖాస్తులు ప్రాసెస్ చేయబడినవి. ఇంకా మిగిలిన దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్లో ఉన్నాయి.పరిశీలన ప్రారంభం2020 సంవత్సరంలో రూ 1000/- కట్టి ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్న వారి అర్జీల పరిశీలన ప్రారంభమైంది. తమ ప్లాటు రెగ్యులరైజ్ చేసుకునే వారికి ప్లాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటి వాల్యుయేషన్ ప్రకారం ఎల్ఆర్ఎస్లో దరఖాస్తు ఫీజు వేస్తారు. దీంతో ఎల్ఆర్ఎస్లో దరఖాస్తు చేసుకున్న వారికి లాభం జరుగుతుంది. 2020 సంవత్సరంలో అప్లికేషన్ చేసుకున్నవారు తమ తమ పురపాలక, సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించి తమ ప్లాటును రెగ్యులైజ్ చేసుకోగలరు. ఇబ్బందులు, అనుమానాలు నివృత్తి చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్.. అనధికార లే



ఔట్ల క్రమబద్ధీకరణలో ఏమైనా ఇబ్బందులు, అనుమానాలు నివృత్తి చేసేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో 18002331495 టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులో ఉంటుంది. ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల వరకు సేవలు అందిస్తారనీ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# దొంగ సొత్తును కొంటే చర్యలు తప్పవు...

**- అమ్మడానికి వచ్చిన వారి వివరాలు షాపు యజమాని తీసుకోవాలి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 08 (తెలంగాణ పత్రిక): ఎవరైనా దొంగ సొత్తును (సామాన్లు) పాత ఇనుప సామాను దుకాణాలకు అమ్మేందుకు తీసుకొని వస్తే కొనవద్దని సిద్దిపేట సిసిఎస్ ఏసిపి యాదగిరి సూచించారు. శనివారం సిద్దిపేట పట్టణంలో ఉన్న స్క్రాప్ షాప్ (పాత ఇనుప సామాన్) యజమానులతో సిసిఎస్ పోలీస్ స్టేషన్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎస్ ఏసిపి యాదగిరి మాట్లాడుతూ ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ట్రాన్స్ ఫారంలు పగలగొట్టి కాపర్ వైర్ తీసుకొని వెళ్లి దొంగలు దొంగతనంగా అమ్ముతున్నారని సమాచారం ఉన్నదని అలాంటి దొంగ సొత్తును కొనవద్దని సూచించారు. మరియు సెంట్రింగ్ డబ్బాలు కూడా జిల్లాలో అక్కడక్కడ దొంగతనాలు జరుగుతున్నాయని వాటిని కూడా కొనవద్దని తెలిపారు. ఇవే కాకుండా మరే ఇతర దొంగ వస్తువులను ఎవరు తెచ్చిన కొనుగోలు చేయవద్దని ఎవరైనా వచ్చి కాపర్ వైర్ సెంట్రింగ్ డబ్బాలు మరే ఇతర వస్తువులు కొనమని బలవంతం చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100 కు కాల్ చేసి తెలుపాలని సూచించారు. సమాచారమిచ్చిన షాపు యజమానుల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఇతరులకు పనికివచ్చే ఏ వస్తువును కూడా కొనవద్దని సూచించారు. అమ్మడానికి వచ్చిన వారి యొక్క వివరాలు తెలుసుకొనే బాధ్యత షాపు యజమానులపై ఉందని తెలిపారు. షాపు యజమానులు డబ్బులకు ఆశపడి సెంట్రింగ్ డబ్బాలు, కాపర్ వైర్, అల్యూమినియం వైర్, ఇతర పనికి వచ్చే వస్తువులను కొనుగోలు చేసినచో షాపు యజమానులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీసుల



సలహాలు సూచనలు పాటించి వ్యాపారం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ సీఐ అంజయ్య, సిసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ లో ఘనంగా మహిళా దినోత్సవం



మాలిపటేల్ అరవింద శ్రీ (తెలంగాణ పత్రిక ప్రతినిది సదాశివపేట మార్చ్ 08)సదాశివపేట పట్టణం నందు శాంతినికేతన్ విద్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి మాలిపటేల్ అరవిందశ్రీ ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కుల పరిరక్షణకు మహిళాల సంక్షేమానికి మహిళల రక్షణకు అనేక విధాల పథకాలు చేయబడుతూ ప్రోత్సాహాన్ని కలిగిస్తున్నాయి అదేవిధంగా మనము కూడా రాష్ట్ర కేంద్ర అభివృద్ధికి పాలుపంచుకోవాలని అన్నారు ఒక మహిళా చదువుకుంటే ఒక కుటుంబం చదువుకున్నట్లే ఆనాడు పెద్దలు అన్నారు వాస్తవానికి విద్యారంగంలో అధిక శాతం మహిళా ఉపాధ్యాయులు ఉండటం మహిళా జాతికే గర్వకారణం కాబట్టి అమ్మలాంటి ఓపిక తో ప్రతి విద్యార్థిని ప్రేమ ఆప్యాయత పెంచి విద్యా బోధన చేసి ఉత్తమ విద్యార్థులు తయారు చేయడానికి కృషి చేయాలి సమాజంలో అన్ని రంగాల్లో కూడా మహిళలు భాగస్వామ్యం కావడానికి ప్రస్తుతరణంలో చాలా అవకాశాలు ఉన్నాయి మంచి మార్గాన్ని ఎంచుకొని మంచి ఆలోచనతో మహిళలు అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అసత్య ఆరోపణలను ఖండిస్తున్నాం...

**-అభివృద్ధి కోసం శ్రమిస్తున్న నాయకత్వానికి మద్దతుగా నిలుద్దాం.**
**-పాలకుర్తి అభివృద్ధి కోసం మనమంతా ఐక్యంగా ముందుకు సాగుదాం**
**-పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు**

పాలకుర్తి,మార్చి 08(తెలంగాణ పత్రిక):పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పై గుర్తు తెలియని వ్యక్తులు టీపీసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కి కంప్లైంట్ చేయడం పట్ల పాలకుర్తి నియోజకవర్గ నాయకులు గట్టిగా స్పందిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు..ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, నియోజకవర్గ సీనియర్ నాయకులు తమ అభిప్రాయాలను మీడియా సమావేశంలో వ్యక్తం చేశారు..పాలకుర్తి బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ..... కోవర్టు రాజకీయాలను మానుకోవాలి పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తమ స్వంత ఖర్చుతో సేవలందిస్తున్న నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం బాధాకరం. ఇది పూర్తిగా రాజకీయ కుట్ర అని, ప్రజలను మభ్యపెట్టేందుకు చేసే కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కి, ఇంచార్జ్ కి మేమంతా అండగా ఉంటాం. పాలకుర్తి అభివృద్ధి పథంలో మేము ఐక్యంగా ముందుకెళతాం..తొర్రురు బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్ మాట్లాడుతూ..... ఝాన్సీ యశస్విని రెడ్డి ప్రజాసేవ కోసమే అహర్నిశలు శ్రమిస్తుంటే మా నాయకులపై తప్పుడు ఆరోపణలు చేయడం అగౌరవం. సిగ్గుచేటు నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవడానికి దుష్ప్రచారానికి పాల్పడటం రాజకీయం కాక మరేమిటి? ప్రజలు దీని వెనుక ఉన్న కుట్రలను అర్థం చేసుకుని, నిజమైన నాయకత్వాన్ని గౌరవించాలి.. పాలకుర్తి మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి మాట్లాడుతూ.. పార్టీని బలోపేతం చేయడానికి శ్రమిస్తున్న ఎమ్మెల్యేని, ఇంచార్జ్ ని లక్ష్యంగా చేసుకుని అసత్య ఆరోపణలు చేయడం హేయమైన చర్య. పాలకుర్తి అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ కుట్రను ఖండించాలి. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి లో ఎమ్మెల్యే . పార్టీ బలోపేతంలో ఇంచార్జ్ శ్రమిస్తుంటే ఓర్వలేక అబద్ధపు ప్రచారాలను చేస్తున్నారని హెచ్చరించారు..కొడకండ్ల మండల అధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడుతూ..ఇది ఒక పద్ధతి ప్రకారం కావాలని జరుగుతున్న దుష్ప్రచారం. నియోజకవర్గ అభివృద్ధి ఆగిపోవాలని చూస్తున్న కొంతమంది, తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారు. కానీ నిజం ఎప్పటికీ నిగ్గుతేలుతుందంటూ మేము ఎమ్మెల్యేకి అండగా ఉంటామని తెలిపారు. ఎమ్మెల్యే , ఇంచార్జి కలిసి కట్టుగా నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతుంటే ఓర్వలేని కొంత మంది దుష్ప్రచారం చేస్తూ ఆనందం పొందుతున్నారని తెలిపారు..పెద్దవంగర మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ... మా నాయకురాళ్లు తన స్వంత ఖర్చులతో అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే, వారిని నిందించడం తగదు. పాలకుర్తి అభివృద్ధి కోసం నిస్వార్థంగా పని చేస్తున్న ఎమ్మెల్యేకి మద్దతుగా ప్రజలు నిలబడుతున్నారు. కోవర్టు రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పు దోవ పాటిస్తున్నారు. మీ వ్యక్తిగత స్వార్థాలకు మా నాయకులను బదనం చెయ్యకండి. రాష్ట్రంలో మా ఎమ్మెల్యే తనదైన శైలిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే ఆ అభివృద్ధిని పక్కదారిని పటించాలని కొంత మంది ఇలాంటి దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని హెచ్చరించారు..సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రు నాయక్ మాట్లాడుతూ.. తప్పుడు ఆరోపణల వెనుక ఉన్న సత్యాన్ని ప్రజలకు తెలియజేయాలి. రాజకీయంగా ఎదగలేని కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తూ నాయకత్వాన్ని కించపరచాలని చూస్తున్నారు. కానీ పాలకుర్తి ప్రజలు నిజమైన నాయకత్వానికి అండగా నిలుస్తారు. ఈరోజు కూడా మా పెద్దవంగర మండలంలో స్వంత ఖర్చులతో కెనాల్ కాలువలు పూడికతీత పనులు చెపిస్తున్నారు అలాంటి నాయకులకు అండగా మేము అందరం ఉంటాం..సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవ రావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారానికి ద్వారాలు తెరిచి నడుస్తుంటే, ఇటువంటి కుట్రలు చేయడం న్యాయమా? పార్టీ బలోపేతానికి, ప్రజా అభివృద్ధికి మా నాయకురాళ్లతో కలిసి మేము నిలబడతాం.తొర్రురు బ్లాక్ మహిళా అధ్యక్షురాలు పింగళి ఉషా మాట్లాడుతూ....పాలకుర్తి నియోజకవర్గ మహిళల అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్న ఎమ్మెల్యే మీద ఇంచార్జ్ మీద ఆరోపణలు చేయడం అన్యాయం. మహిళా నాయకత్వాన్ని అణచివేయాలని చేసే ఈ కుట్రలను ఖండించాలి. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఒక తోబుట్టువుల మమ్మల్ని కాపాడుకుంటున్న మా నాయకురాళ్లను విమర్శిస్తే ఉరుకోబమని హెచ్చరిస్తున్నాం..

# పెద్దూర్ ఎం పీ హెచ్ ఎస్ లో ఘనంగా ఉమెన్స్ డే



సిరిసిల్ల టౌన్ మార్చి 8 (తెలంగాణ పత్రిక)సిరిసిల్ల మున్సిపల్ పరిధి లోని పెద్దూరు ఎంపీ హెచ్ఎస్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను, మధ్యాహ్న భోజన కార్మికులను, అంగన్వాడి టీచర్, కార్యకర్తలను, ఆయమ్మలను ఘనంగా సత్కరించారు. పాఠశాల హెచ్ఎం చక్రవర్తుల రమాదేవి ఏఐపిసి చైర్ పర్సన్ తిప్పవరం సుధ లు మాట్లాడుతూ నేటి రన్ సమాజంలో మహిళలందరూ అన్ని రంగాల్లో తమ ప్రతిభ పాటవాలతో ముందుకెళ్తున్నారన్నారు. దైవానికి ప్రతిరూపం మహిళా అని వారి గొప్పతనాన్ని తెలుసుకొని గౌరవించాలన్నారు. మొదటి గురువు తల్లిగా భావిస్తారని పేర్కొన్నారు. ఇందులో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్, భాగ్యనగర్ మాధవి, లకావత్ ఉమా, భైరి వాణిశ్రీ, కడార్ల కల్పన, నాగుల వీణ, నందాల శంకర్, రాజమల్లు, రవికుమార్, రమాదేవి, కీర్తి, దీక్ష, లక్ష్మి, ఆశా కార్యకర్త లావణ్య, అంగన్ వాడి టీచర్ రేణుక, భూమవ్వ, మధ్యాహ్న భోజన కార్మికులు పుష్ప, సుగుణ, మమత విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వార్త రాస్తే చంపేస్తా అంటున్న ఫీల్డ్ అసిస్టెంట్



వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక మార్చ్ 08వట్టిపల్లి మండలం లోని మరవెల్లి గ్రామం లో ఫీల్డ్ అసిస్టెంట్ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడు. పనివేళలో పనిచేయకుండా చెట్టు కింద ఎందుకు పడుకున్నావు అని తెలంగాణ పత్రిక రిపోర్టర్ అడగ్గా నా ఇష్టం ఉంటే పని చేపిస్తా లేదంటే లేదు ఏమన్నా పీక్కుంటావా నువ్వు ఏమన్నా నీ ఇంట్లోంచి జీతం ఇస్తున్నావా అంటూ ఇష్టం వచ్చినట్టు దుర్భాషలాడుతాడు ఫీల్డ్ అసిస్టెంట్ వర్క్ చేయడానికి నిరాకరిస్తే పనిచేయాల్సిన కార్మికులు ఇంకెలా పనిచేస్తారు నువ్వు వార్త రాస్తే నిన్ను చంపేస్తా అంటూ పత్రిక రిపోర్టర్ ని బెదిరిస్తున్నాడు ఎవరి అండదండలు చూసుకొని అంత ధైర్యం వచ్చింది ఇట్టి ఫీల్డ్ అసిస్టెంట్ పై అధికారులు వెంటనే చర్య తీసుకోవాలని నేను ఈ ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం పైనే ఆధారపడిలేను నన్ను ఎవరేం చేయలేరు అన్నట్టుగా ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవహరిస్తున్నాడు

# మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సన్మానం




పాలకుర్తి,మార్చి08(తెలంగాణ పత్రిక):మహిళా దినోత్సవం సందర్భంగా పాలకుర్తి పోలీస్ స్టేషన్లో మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంటా రవీందర్ ఆధ్వర్యంలో పాలకుర్తి ఎస్సై మేకల లింగారెడ్డి పాలకుర్తి పోలీస్ స్టేషన్లో పనిచేసే మహిళా కానిస్టేబుల్ అశ్విని , ఎస్సై లింగారెడ్డి సతీమణి నిర్మలా దేవిని పాలకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ శోభారాణి ని మహిళా దినోత్సవం సందర్భంగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు గంటా రవీందర్ మాట్లాడుతూ సమాజంలో మహిళలని గౌరవించినప్పుడే అట్టి సమాజం ఉజ్వలంగా ఉంటుందని చెప్పినారు. ఎస్ఐ లింగారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఒక తల్లిగా చెల్లిగా బిడ్డగా సమాజ ఉన్నతికి పాటుపడుతున్నారని అట్టి మహిళా లోకాన్ని సగౌరవంగా గౌరవించుకోవాలని ఈ సందర్భంగా హితవు పలికినారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

పాలకుర్తి మార్చి 08(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం తీగారం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్ (ఆర్ఎంపీ), రమణ తల్లి పోగు గోపమ్మ అంతిమ యాత్రలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్,లి కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మేడారపు సుధాకర్, మొలుగూరి యాకయ్య, కర్ణాకర్, సింగారపు దీపక్, బీసీ సెల్ అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, బత్తిని సురేష్, కిషన్ నాయక్ మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది

# మహిళా శక్తి అనంతమైనది

- మాజీ ఎంపిటిసి సూర మాధవరెడ్డి.

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చ్ 08) మహిళా దినత్సవ%శీ% సందర్భంగా సదాశివపేట మండలంలోని నిజాంపూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి సూర మాధవరెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు, ఆశ వర్కర్లకు, అంగన్వాడి ఆయలకు, ఏఎన్ఎం లకు, డ్వాక్రా గ్రూపు మహిళలకు, సీఏ లకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సూరా మాధవరెడ్డి మాట్లాడుతూసృష్టికి మూలం మహిళ ఆమె శక్తియుక్తులు అపారం. ఆమె ఓ ప్రేరణ. ఓ లాలన. ఆమె లేకుంటే ఈ సృష్టి లేదు. దానికి గమ్యం, గమనం లేదు. మనిషికి జీవం, జీవితమే లేదు. ఆమే లేకుంటే అంతా శూన్యం. అందుకే ఆమెకు శతకోటి వందనాలు. అడుగుపెట్టిన ప్రతి రంగంలోనూ చరిత్ర సృష్టిస్తున్నారన్నారు. అవకాశాలు రాకపోయినా, అవమానాలు ఎదురైనా, ఎవరో వచ్చి సాయం చేస్తారని ఎదురుచూడడం లేదు.



ఆకాశం, అవకాశాల్లో సగంగా అంటూ ముందం జలో దూసుకుపోతున్న స్త్రీమూర్తులెందరో. వంట గదికే ఆమెను అంకితం చేయొద్దని. వారిలోని ప్రతిభను వెలికి తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి రమేష్, సురా సుభాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ మఠం కరుణాకర్, తలారి ప్రకాష్, ధనుంజయ్, తలారి దేవశ్యం, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా స్వర్ణగిరీశున్ని వసంతోత్సవ సేవ..






- అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణం.

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 08యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో శనివారం రోజు తెల్లవారుజామున సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు స్వామి వారి నిత్యకాంకర్యాలను ఘనంగా నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు తెలిపారు. నేడు శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్ఛారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చక స్వాములు కర్పూర మంగళ హారతులను సమర్పించారు. నేటి ఉదయం 10:30 నిమిషాలకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు ఐదు వేల మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 నిమిషాలకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# మహిళా సాధికారికతోనే సమాజ అబివృది

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 08 పోలీసుశాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభిందనీయం. వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించిన జిల్లా ఎస్పీ అన్ని రంగాల్లోనూ అతివలదే పోటీ, వారికి ఎవరు రారు సాటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపిఎస్ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా ఎస్పీ మహిళ పోలీసుఅధికారులకు మరియు సిబ్బందికి ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి మహిళా పోలీసు అధికారులు,సిబ్బందితో కలిసి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మహిళలు పలురంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పి గారు తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మహిళలు ఏదో ఒక్క రంగంలో అని కాకుండా, విద్య, వైద్య ,పారిశ్రామిక, అంతరిక్ష ఇలా అన్ని రంగాల్లో రాణించడం హర్షనీయమని అన్నారు. మహిళలు బయటకు రానికాలంలో రుద్రమదేవి లాంటి వారు రాజ్యాలను పాలించారని, సరోజని దేవి లాంటి వారు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని, మహిళలకు రాజకీయాలు అంటే తెలియని కాలంలో ఇందిరాగాంధీ దేశాన్ని పాలించారని అన్ని రంగాల్లోనూ మహిళలదే పోటీ అని, వారికి ఎవరు సాటి రారని కీర్తించారు. మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువ, ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని అన్నారు.



పురుషులతో పోటీపడుతూ ఉద్యోగ అవకాశాల్లో, విధుల్లో వారితో సమానంగా మహిళలు పని చేయడం గొప్ప విషయం అని తెలిపారు. పురుషుల కన్నా మహిళకే పట్టుదల ఎక్కువ అని, కృషితో ఉద్యోగాలలో మరియు ఇతర రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతంగా ఆలోచించిన మహిళ తన కుటుంబాన్ని ఉన్నత స్థాయికి చేర్చే సత్తా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పోలీస్ శాఖలోశాంతి భద్రతల విషయంలో ఎస్సై నుండి హోమ్ గార్డ్ అధికారి వరకు మహిళ అధికారులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మహిళా సాధికారత తోటే అభివృద్ధి సాధ్యం అని, ప్రతి ఒక్క మహిళ కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి ఇన్చార్జ్ అదనపు ఎస్పి ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, షీ టీమ్ ఎస్సై, అంజద్, శిక్షణ ఎస్సైలు, హిమబిందు, దివ్యశ్రీ,, భరోసా సెంటర్ కోఆర్డినేటర్, శిరీష, మరియు సిబ్బంది, మహిళ పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు స్వేచ్ఛగా న్యాయబద్ధంగా జరుగుతాయా?

ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర కమిషనర్ల (నియామకం, ఉద్యోగ నియమావళి, పదవీ కాలం) బిల్లు-2023ని రాజ్యాంగంలోని అధికరణం 324(5)ను అనుసరించి పార్లమెంటు ఆమోదించింది. 2023 మార్చి నెలలో సుప్రీంకోర్టు ఎన్నికల ప్రధాన కమిషనర్, ఇతర కమిషనర్ల నిమామకాలను ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో కూడిన అత్యున్నత స్థాయి కమిటీ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై పార్లమెంటు తగిన చట్టం రూపొందించే వరకు ఈ 'మధ్యంతర ఏర్పాటు' కొనసాగుతుందని ఆదేశాల్లో స్పష్టం చేసింది. గతంలో ఎన్నికల ప్రధాన కమిషనర్, ఇతర కమిషనర్లను ప్రధాని సిఫార్సు మేరకు రాష్ట్రపతి నియమించే వారు. ఈ నియామక విధానం సంతృప్తికరంగా లేదని సుప్రీం కోర్టు భావించింది. ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా నిర్వహించాల్సిన రాజ్యాంగ కర్తవ్యాన్ని నిష్పక్షపాతంగా నెరవేర్చడం మీద ఈ విధానం ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉన్నదని సుప్రీంకోర్టు తలపోసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకువచ్చినప్పటికీ నియామకాల కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బదులు%౯%ఈ త్రిసభ్య కమిటీకి అధ్యక్షత వహించే ప్రధాని సిఫార్సు చేసిన మరో క్యాబినెట్ మంత్రి సభ్యుడిగా ఉండేలా కమిటీ పొందికను మార్చారు.

# మహిళా దినోత్సవ ని ఘనంగా నిర్వహించిన.





-జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ,పసుపులేటి వీరబాబు, మరియు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, కొప్పుల రమేష్.

కొత్తగూడెం ఆర్ సి మార్చి 8 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని, బీసీ ఆఫీస్ నందు మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పసుపులేటి వీరబాబు మరియు లక్ష్మీదేవి పల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొప్పుల రమేష్ ఆధ్వర్యంలో మహిళలకు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సమాజంలో సేవలు అందిస్తున్న అలాగే స్వచ్ఛంద కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషిస్తున్న. మల్లెల ఉషారాణి కి. మునిలా కి కొచ్చర్ల కమలా రాణి,కి మరియు మిగతా మహిళలకు సన్మానం చేయడం జరిగింది. రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ని స్ఫూర్తిగా తీసుకొని ఇవాళ మహిళలను గౌరవించడం జరిగిందని అన్నారు. రేణుక చౌదరి కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు గృహహింస మరియు వరకట్నం వేధింపులు చట్టం అనేక చట్టాలను మహిళలకు చేయడంలో రేణుక చౌదరి పాత్రమరువలేనిది అని అన్నారు. రానున్న కాలంలో మహిళలు రేణుక చౌదరి ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమల్ల శంకర్. కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెక్రెటరీ మెట్టల సైదుబాబు. ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల రమేష్. మరియు యువజన కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# చట్టసభలో ప్రతిపక్షం ప్రతిపక్ష నాయకుడు నిబంధనలు

ఎ.పి అసెంబ్లీలో జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష నేత హోదా ఇచ్చే అంశం మీద ఆసక్తికర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ విషయం మీద చరిత్ర లోకి వెళితే ఆసక్తికర సంగతులు తెలుస్తాయి. జగన్‌కి ప్రతిపక్ష హోదా ఇవ్వాలా వద్దా అనేది రాజకీయ నిర్ణయం. ఈ విషయంలో పార్లమెంటరీ సంప్రదాయాలు ఏం చెబుతున్నాయో పరిశీలించుదాం. పార్లమెంటులో రాజకీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే కొన్ని నిబంధనలు పాటించాలి. రాజకీయ పార్టీగా గుర్తింపు పొందితే, ఆ పార్టీ పార్లమెంటు ప్రాంగణంలో కొన్ని వసతులు పొందడానికి వీలుంటుంది. ఇటువంటి గుర్తింపు సభాపతి నుంచి వస్తుంది. ఎన్నికల సంఘం దగ్గర రాజకీయ పార్టీగా నమోదు చేసుకొని ఎన్నికల్లో పోటీ చేస్తాయి రాజకీయ పార్టీలు. అటువంటి పార్టీలకు చట్టసభలో ఒక సీట్ వున్నా అవి పార్లమెంటులో రాజకీయ పార్టీలుగానే కొనసాగుతాయిగానీ సభాధ్యక్షుడి గుర్తింపు వుండదు. సభాధ్యక్షుడి గుర్తింపు పొందితేనే సభా ప్రాంగణంలో కార్యాలయానికి గది కేటాయింపు వంటి వసతుల కల్పనకు అవకాశం ఉంటుంది. స్పీకర్ ఆధ్వర్యంలో పనిచేసే బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశాలకు పిలుపు వస్తుంది. వసతుల కల్పనకు నిబంధనలు వేరుగా ఉంటాయి. దీనికి సంబంధించి పార్లమెంటులో మూడు నిబంధనలు పొందుపరిచారు. మొదటిది: ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ఎన్నికల్లో పోటీ చేసి ఉండాలి. రెండవది: పార్లమెంటు లోపల, వెలుపల ఒక వ్యవస్థ కలిగి ఉండాలి. మూడవది: సభలో రాజకీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే కోరమ్‌కి కావలసిన సంఖ్యకి సమానమైన సంఖ్య కలిగి ఉండాలి. కోరమ్ అంటే సభ జరగటానికి కావలసిన కనీస సభ్యుల సంఖ్య. సభలో వుండే సభ్యుల మొత్తం సంఖ్యలో కనీసం పదో వంతు సభ్యులు హాజరు అయితేనే సభ జరుగుతుంది. ఆ కనీస సంఖ్యనే కోరమ్ అంటారు. కోరమ్ లేదని ఏ సభ్యుడైనా సభాధ్యక్షుడి దృష్టికి తీసుకువస్తే సభా కార్యకలాపాలను అంతటితో ఆపి సభను వాయిదా వెయ్యాలి. అది కోరమ్‌కు వున్న ప్రాముఖ్యత. ఇవి లోక్‌సభలో అమలులో వున్న నిబంధనలు. 'డైరెక్షన్స్ ఆఫ్ ది స్పీకర్' అనే ప్రచురణలోని 120, 121 అధికారణాలలో వీటిని చూడవచ్చు. అయితే ప్రతిపక్ష నేతకు సంబంధించి 1977లో చేసిన చట్టంలో అటువంటి నిబంధన ఏదీ లేదు. కనీస సంఖ్య అనే నిబంధన ఏదీ లేదు. ఇది2014లో బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి ఆ మాత్రం గౌరవం ఇవ్వటానికి ఇష్టం లేక తెరపైకి తెచ్చిన వాదన. ఆ నిర్ణయం ఫలితంగా పది సంవత్సరాలు లోక్‌సభలో ప్రతిపక్ష నేత అన్న వ్యవస్థ లేకుండా గడిచింది. 2014లోనూ, 2019 లోనూ కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పటికీ దానికి పదో వంతు సంఖ్యా బలం లేదు. పదో వంతు సంఖ్యా బలం లేనప్పుడు ప్రతిపక్ష గ్రూప్‌గా గుర్తిస్తారుగాని ప్రతిపక్ష పార్టీగా గుర్తించక పోవటం గతంలో కూడా జరిగింది. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన ఎన్నికల్లో లోక్‌సభలో అతి పెద్ద ప్రతిపక్షంగా ఏ జాతీయ పార్టీ నిలువలేదు. ప్రాతీయ పార్టీ అయిన తెలుగు దేశానికి ప్రతిపక్ష గ్రూప్ అన్న గుర్తింపు దక్కింది. అయితే చట్టంలో ప్రతిపక్ష నేతగా గుర్తింపు పొందాలంటే పదో వంతు సభ్యులుండాలన్న నిబంధన ఏదీ లేదు. 1977కి ముందు గుర్తింపు పొందిన ప్రతిపక్షం అనే వ్యవస్థ మన పార్లమెంటులో లేదు. గుర్తింపు పొందిన ప్రతిపక్ష నాయకుడు అనే హోదా కూడా లేదు. అధికార పార్టీని వ్యతిరేకించేవారు అందరూ ప్రతిపక్ష నాయకులే. 1977లో మొదటిసారి ప్రతిపక్ష నాయకుడు అనే వ్యవస్థ ఏర్పడింది చట్టం ద్వారా. అయితే 1977లో అప్పటి జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టం ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపునకు కనీస సభ్యుల సంఖ్యను సూచించలేదు. అధికార పార్టీని వ్యతిరేకించే పార్టీలలో ఎక్కువమంది సభ్యులుండే పార్టీనేతను ప్రతిపక్ష నేతగా సభాధ్యక్షులు గుర్తిస్తారు అని పేర్కొన్నది. సభలో అధికార పక్షాన్ని వ్యతిరేకించే ప్రతిపక్ష పార్టీలు సమాన సంఖ్యా బలం కలిగి వుంటే ఏ పార్టీ నేతను ప్రతిపక్ష నాయకుడుగా గుర్తించాలనేది ఆ యా పార్టీల స్థితిగతుల ఆధారంగా సభాధ్యక్షుడు నిర్ణయిస్తారు. ఆ విధంగా సభాధ్యక్షుడి గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతకు కొన్ని సదుపాయాలు కల్పిస్తారు సభ లోపల వెలుపలా కూడా. జీత భత్యాలు, వాహనం, సహాయ సిబ్బంది, అధికారిక నివాసం మొదలైనవి. ప్రతిపక్ష నేతకు కాబినెట్ మంత్రి హోదా కల్పించటం ఒక సంప్రదాయంగా వస్తున్నది మన వ్యవస్థలో.

# పెట్టుబడిదారీ విధానం నుండి పుట్టే అమానవీయత

అతి ఉత్తమమైన పెట్టుబడిదారీ వ్యవస్థ కన్నా, అతి చెత్తదైన సోషలిస్టు వ్యవస్థ కూడా మెరుగ్గా ఉంటుంది' అని ప్రముఖ మార్క్సిస్టు తత్వవేత్త జార్జి లూకాక్స్ ఒక సందర్భంలో అన్నాడు. 1969లో ఒకసారి, మళ్ళీ 1971లో రెండవసారి అతడు ఈ వ్యాఖ్య చేశాడు. అప్పటికి సోవియట్ యూనియన్‌లో, తూర్పు యూరప్ దేశాల్లో అమలులో ఉన్న సోషలిజం గురించి అతనికి సన్నిహితంగా తెలుసు. పశ్చిమ దేశాలలోని వామపక్ష బృందాలు ఈ వ్యాఖ్యపై ఒకింత ప్రతికూలంగానే స్పందించాయి. కాని ఇటీవల అమెరికా నుండి భారత దేశానికి వెళ్ళగొట్టిన పౌరులను, ముఖ్యంగా మహిళలను, చిన్న పిల్లలను, కాళ్ళకు, చేతులకు బేడీలతో, సైనిక విమానాల నుండి దిగుతుండగా చూసినవారికి ఆనాడు లూకాక్స్ అన్నది తప్పకుండా గుర్తుకు వస్తుంది. కనీసం రెండు విషయాల్లో ఆనాటి సోవియట్ యూనియన్ గాని, తూర్పు యూరప్ దేశాలు కాని ఈ నాటి ఏ పెట్టు బడిదారీ దేశం కన్నా చాలా మెరుగైన స్థాయిలో ఉన్నాయి. మొదటిది: అగ్రగామిగా ఉన్న పెట్టుబడిదారీ దేశం అమెరికా తన దేశం నుండి ప్రజలను వెళ్ళగొట్టడం వెనుక కనిపించే జాతి విద్వేషం సోషలిస్టు దేశాలలో అధికారికంగా మచ్చుకైనా కనిపించేది కాదు. దానర్థం సోవియట్ యూనియన్‌లో అప్పుడు ప్రజల మధ్య ఏ జాతి విభేదాలూ లేవని కాదు. వారి మధ్య అక్కడక్కడా పొడచూపిన జాతి విద్వేష భావాలు అక్కడ సోషలిజం కుప్పకూలిన సందర్భంలో బాహాటంగా వెల్లడయ్యాయి. సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లోని అభ్యుదయ వాదులు ఈ మధ్య కాలంలో జాతి విద్వేషాలు లేని వాతావరణం కోసం చేసిన ప్రయత్నాలు మనకు తెలుసు. అమెరికన్ సమాజానికి జాతి విద్వేషం లేదని, ఇప్పుడు వ్యక్తమైన జాతివ్యతిరేక ధోరణి ట్రంప్ వల్ల, అంటే ఇప్పుడు అధికారంలో ఉన్న నయా ఫాసిస్టు మూక వలన వచ్చిందే తప్ప మరొకటి కాదని చాలా మంది భావించవచ్చు కూడా. ట్రంప్ చేసేదంతా పెట్టుబడిదారీ విధానమేనని అనవలసిన పని లేదు. కాని, పెట్టుబడిదారీ విధానంతో నిమిత్తం లేని ఒక ధోరణిగా ట్రంప్ వైఖరిని చూడడం తప్పు. ఆధునిక కాలంలో జాతి దురహంకారం అనేది సామ్రాజ్యవాదం నుండే ఉత్పన్నమైంది. ఇక సామ్రాజ్యవాదం అనేది లేని పెట్టుబడిదారీ వ్యవస్థను ఇప్పుడు ఊహించడం కూడా అసాధ్యం. పెట్టుబడిదారీ విధానంలోని అభ్యుదయ వాదులు కూడా సామ్రాజ్యవాదాన్ని కాలం చెల్లిన ఒక దోపిడీ విధానంగా, తిరస్కరించాల్సిన విధానంగా పరిగణించరు. అది అభివృద్ధికి దూరంగా ఉండిపోయిన వ్యవస్థలకు ఆధునికతలను, ప్రగతిని తీసుకువచ్చే ఒక విధానం అని వారు భావిస్తారు.

# కన్నతల్లి ఆఖరి చూపునకూ అనుమతించని కాషాయ కర్కశత్వం

తన కన్నతల్లి వృద్ధాప్యంలో ఉన్నపుడు, చివరి రోజు వరకు ఆమెను చూసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ అనేక సార్లు వెళ్లారు. ఆమెకు సేవ చేశారని కూడా వార్తలు చదివాం. చిత్రాలను చూశాం. కానీ అలాంటి మరో తల్లిని చూసేందుకు ఆమె కుమార్తెకు వీసా నిరాకరించిన అదే పెద్దమనిషి తీరును ఎలా చూడాలి? ఈ ఏడాది జనవరి తొమ్మిదిన ఆన్‌లైన్ ద్వారా క్షమ, ఆమె భర్త వీసా దరఖాస్తులను సమర్పించగా దాదాపు నెల రోజుల పాటు దరఖాస్తును తొక్కి పట్టి ఏ కారణం చెప్పకుండా మానసిక ఆందోళనకు గురిచేశారు. చివరికి భర్త కాల్విన్ ప్రీస్ట్‌కు వీసా మంజూరు చేసి, క్షమకు తిరస్కరించారు. బెంగళూరులో ఉంటున్న తల్లి వసుంధరా రామానుజమ్‌ను పరామర్శించే నిమిత్తం ఇండియన్- అమెరికన్ మహిళ క్షమా సావంత్ (51) గతేడాది మే నెల నుంచి మూడు సార్లు దరఖాస్తు చేశారు. అమెరికాలోని మన దౌత్య కార్యాలయాలు అత్యవసర వీసా నిరాకరించాయి. తీవ్ర నేరారోపణలతో జైళ్లలో ఉన్న నిందితులకు, శిక్షలు పడిన వారికి కూడా ఇలాంటి కారణాలతో పరిమిత బెయిలు మంజూరు చేసిన ఉదంతాలు మనకు తెలిసిందే. క్షమ సావంత్ నేరస్థురాలు కాదు, మన దేశ ఉగ్రవాద లేదా మరొక నిషేధిత జాబితాలో ఆమె పేరు లేదు. ఎలాంటి కేసులు లేవు. కానీ కారణాలు చూపకుండానే మీరు తిరస్కరణ జాబితాలో ఉన్నారంటూ అమెరికా వాషింగ్టన్ రాష్ట్రంలోని సియాటిల్ నగరంలో భారత కాన్సులేట్ దౌత్య కార్యాలయం 2025 ఫిబ్రవరి మొదటి వారంలో వీసా నిరాకరించింది. కారణం ఏమిటో చెప్పాలంటూ గట్టిగా అడిగినందుకు, చెప్పాల్సిన పని లేదని, కార్యాలయంలో అక్రమంగా ప్రవేశించారంటూ పోలీసులను పిలిపించింది. భర్త కాల్విన్ ప్రీస్ట్‌కు వీసా మంజూరు చేసి తనకు నిరాకరించటానికి నరేంద్ర మోడీ విధానాలను వ్యతిరేకించే రాజకీయ కారణాలు తప్ప మరొకటి కాదని ఆమె ఎక్స్‌లో పేర్కొన్నారు.